శ్రీ.

ఆంధ్రకౌతాగస్త్య బాలభారత

ఇది.

బళ్లారిజిల్లా, బళ్లారి డిస్ట్రిక్టు మునసఫ్‌కోర్టు వకీలు

కోలాచలం శ్రీనివాసరావుచే

రచియింపబడినది.

మొదటి కూర్పు.

బళ్లారి.

వాణీవిలాసముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.

శ్రీ.

ఆంధ్రీకృతాగస్త్య బాలభారతము.

ఇది.

బళ్లారిజిల్లా, బళ్లారి డిస్ట్రిక్టు మునసఫ్ కోర్టువకీలు

కోలాచలం శ్రీనివాసరావుచే

రచియింపబడినది.

మొదటి కూర్పు.

బళ్లారి.

వాణీవిలాసముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.

1908.

వెల రు. 0—12—0.] [తపాల ఖర్చు 0—1—0

(౦)

ఇప్పటి కెనిమిదేండ్ల క్రిందట నాపెద్ద మామగారయిన బ్రహ్మశ్రీ గోళ్ళపల్లె శంకరశాస్త్రిలవారు నాతో మాటలాడుచుండునపుడు ప్రస్తావవశమున నొక శ్లోకము చెప్పినారు. ఆశ్లోకమెచ్చటిదని ప్రశ్నింప నగస్త్యభారతములోనిదనియు, తమపిన్నతనంబున బాలురెల్లరు దానిని బాఠముగఁ జదువుచుండిరనియు చెప్పినారు. అందుపైన నేను చెన్నపట్టణమునకు వ్రాసి పన్నెండుసర్గల గ్రంథము వ్రాయించి తెప్పించితిని. వచ్చిన గ్రంథములోఁ దప్పులుంటయగాక కొన్ని శ్లోకములు లేకయుఁగొన్నిశ్లోకములలో నొక్కొటి రెండు చరణములు లేకయునుండినవి. వానిని నాంధ్రీకరించుట కష్టమనియెంచి శ్లోకాభిప్రాయంబు వచ్చినఁజాలుననియెంచి యాఱుసర్గ లాంధ్రీకరించితిని. చక్కని ప్రతి దొరకునంతవఱకు మిగత భాగమాంధ్రీకరించుటకు నిష్టము లేక మానితిని. శుద్ధప్రతికై మైసూరులో నుండు నామిత్రులకు వ్రాసినాడను. మూలమునందు శ్లోకములు లేని తఱి నేనుగొన్ని పద్యములుకూర్చి సందర్భము మాఱనటులయొనర్చినాను. కొన్ని శ్లోకములు చంపూభారతమునుండియు గొన్ని శ్లోకములు మఱియొక బాలభారతమునుండియు నాంధ్రీకరించినాడను. అవియెవ్వియన

ప్రథమాశ్వాసములోని పద్యములు ౨, ౫, ౮, ౧౮, ౨౨ అనురసింహ బాలభారతమునుండియు

ప్రథమాశ్వాసములోని పద్యములు ౧౨౩, ౧౨౪, ౧౨౫, ౧౨౬, ౧౩౭ పద్యములున్ను

ద్వితీయాశ్వాసములోని ౪, ౧౫౬ పద్యములున్ను.

తృతీయాశ్వాసములోని ౧౨౭, ౧౪౬, ౧౬౦ లున్ను చంపూభారతము నుండియు నాంధ్రీకరింపఁబడినవి.

(2) నావద్దనుండు పుస్తకములో "అగస్త్య కృతబాలభారత" మనియున్నది. ఈయగస్త్యులెవరయినది వీరితండ్రి యెవరయినది తెలియకయున్నది. ఈవివరములు చక్కఁగ శోధించి ముందువ్రాయ యత్నించినాను.

(3) పూర్వకాలపు సంస్కృత మహాకవుల శ్లోకముల నాంధ్రీకరించు వారక్షరక్షరమున్ను ప్రతివాక్యమున్ను నాంధ్రీకరించుటకంటెను శ్లోకాభిప్రాయంబు చక్కఁగఁదెలియు లాగొనరించినఁ జాలునని నాయభిప్రాయంబు. ఈవిషయంబున ఫ్రాన్సుదేశపు మహాకవి "బోయిలో" అనునతని తాత్పర్యవాక్యజాలములను బాలింగు బ్రోకను యింగ్లీషుపండితుఁడీ క్రిందవివరించినరీతి వ్రాసినాడు.

"To translate survilely into modern language an ancient author, phrase by phrase, and word by word, is preposterous: nothing can be more unlike the original than such a copy".

(4) నాపద్యములందు సంస్కృత శ్లోకాభిప్రాయంబుచక్కఁగ వెలివడకయుండినచో నట్టివానిని బండితులగువారు నాపైఁగరుణఁబూని తెలిపినయెడల వానిని మరల నొకతూరి గమనించి చూచి సంస్కరించెదను.

(5) నావంశానుక్రమణిక వ్యాఖ్యానకర్తలని జగత్ప్రసిద్ధిఁగాంచిన కోలాచల మల్లినాథసూరిగారినుండి యాంధ్రమునఁ బద్యరూపముగాను ఆంగ్లేయభాషను గద్యరూపముగాను వ్రాయఁబడినది.

24 జూన్. 1908. ☞ కోలాచలం శ్రీనివాసరావు.

HISTORY OF KOLACHALAM FAMILY

FROM

Mallinatha Suri the Great Commentator.

Mr. K. P. Trivedi, Professor of Oriental Languages, Elphinston and Deccan Colleges, asked me in 1901 for certain information regarding the great commentator, Kolachala Mallinatha Suri. I wrote to him in reply that Mallinatha Suri was my ancestor and the other particulars regarding him were not known and that I would collect and furnish him with them. I thought then that the traditional family information I then had, was of little avail till substantiated by some authentic record. A long and patient research has put me in possession of information beyond all manner of doubt in all respects but one which, however, is supplied by me as I gathered it from reliable sources.

2. All my efforts to fix the exact limits of each man's life between my great ancestor and me, proved futile. However, this long research has enabled me to calculate the probable time of their existence.

3. Professor Trivedi, in his preface to Ekavali, places Mallinatha Suri towards the end of the fourteenth century. The reasons given by him for fixing that period will equally hold good even when we place him in the middle of the fifteenth century or still later. However, I place before the reader certain information which would rather enable him to fix the period somewhere in the fifteenth century. The great king "*Pratapa Rudra*" who reigned over Orissa, Telingana and other Provinces, died

about A.D. 1320. *Vidyadhara*, a great Sanscrit scholar, wrote "Prataparudria" in praise of him. It is not known, and it cannot be gathered from the book, whether that Sanscrit scholar wrote it during his life-time or after. He is also the author of Ekavali, a book on poetics. Mallinatha Suri is a commentator of the latter book (Ekavali) while his second son Kumaraswamy Somayaji is the commentator of the former (Prataparudria). Somayaji, in his commentary, informs us that himself and Peddi Bhatta are the two sons of Mallinatha Suri, and that he read under his elder brother Peddi Bhatta. Later on, he also says that there was *formerly* a great scholar by name Vidyadhara who collected all gems in literature. This would lead one to infer that Vidyadhara lived long before Somayajulu. Kumaraswamy Somayajulu had a son by name Malliswamy Somayajulu. This sonship of Malliswamy Somayajulu to the commentator Kumaraswamy though at present traditional, was, I am reliably informed, borne out by a record—a gift deed—which is now lost. A close relation of us who died last year aged 92 informed me that the village of Oolur in the Bellary Taluk was granted as Agraharam to Malliswamy Somayajulu and his own ancestors by the famous Krishna Deva Raya by a deed of gift—which deed had been in his possession, when some fifty years ago the Collector of Bellary who collected all such deeds, took it from him and did not return it. This information substantiates what I have heard already and I have no reason to doubt it, as it proceeded from an aged gentleman who renounced his wordly concerns and was a Sunniasi. His sons and grandsons are still alive in Oolur.

Taking the above for a fact and taking also into consideration that the famous king Krishna Deva Raya died about the year 1530, we may safely infer that Kumara-

swamy Somayajulu lived during the latter half of the fifteenth century, and his father Mallinatha Suri the great commentator in the first half of that century. Further, we have got the following record to show that Kolachela Sarvadeva Somayajulu son of the above Malliswamy Somayajulu was living and was taken as one of the four Yajamanas of Oolur in 1564.

The following is a free English translation of the record alluded to above: This is dated S. S. 1486 *corresponding to A. D.* 1564.

THE AGREEMENT RELATING TO THE PRAYASCHIT IN THE AGRAHARAM.

"The unanimous agreement written by the educated portion of the Oolur Agraharam on the 5th day of the bright fortnight in the month of Sravana in the year Krodha, 1486 of the era of Salivahana, relating to the ceremonials (rituals), customs and Prayaschit :—In all matters like the rituals, customs, Prayaschit and income, the course should be decided by a select body composed of (1) Sarvadeva Somayajulu, son of Kolachela Malliswamy Somayajulu (2) Thimmavadhanulu son of Yagneswara Somayajulu (3) Thimmayya son of Yagnanarayana and (4) Sarvadeva Somayajulu son of Yayavaram Maheswarabhattu, Kurnam of Oolur. If any of these four is absent, no decision is valid without the knowledge of the absentee. This decision is binding on all. The community should not make any decision in matters relating to the rituals, customs, Prayaschit and others, without these four men.

Assented by (1) Kolachela Somayajulu (2) Oolur Kurnam Yayavaram Sarvadeva Somayajulu (3) Thimmayya son of Yagneswara Somayajulu (4) Thimmayya son of Yagnanarayana Deekshathulu.

The above four have consented to form the select

committee. A violation of this agreement will be punished by exclusion from *Swasthi* and *Punyahavachanam*.

This is written by Oolur Kurnam Sarvadeva Somayajulu son of Maheswarabhattu, and attested by 25 Brahmins."

4. The above Sarvadeva Somayajulu had a son by name Malli Seshadri Deekshit. In the latter's life, the village of Oolur was snatched away from its possessors during the anarchy that prevailed after the battle of Talikota in 1564, but the great scholar Deekshita recovered it from Hundi Hanumappa Naik, Poligar of Anantapur. C. P. Browne, in his annals of Handeh Anantapur, mentions that a tract west of Bellary was granted to the above Poligar in 1569 and that he died in 1582. Therefore, our ancestor Deekshit must have recovered the village of Oolur, between 1569 and 1582.

5. Deekshit's son was Malli Suria Narayana. During his life-time there were disputes between him and other learned men about the Yajamaniam (head-membership) of the village and the matter was referred to the then reigning king of Anegundi and his decision that some others also along with Malli Suria Narayana were the Yajamanas of the village, is still in the possession of the heirs of the old Sunniasi referred to in para 3. He and his son Bhaskar Bhat left the village in disgust and settled in Jantakal, a village on the other side of the Tungabhadra in the Nizam's dominions, where also the family owned lands. His grandson Vencatarama Deekshit was a great scholar and acquired landed property in Gajendragada, a native state in the Dharwar District and settled there till his death in the 98th year of his age. He left three sons Subba Sastri, my grand father, and Bhaskara Sastri. Of these Subba Sastry was an eminent and far-famed pundit. He was

invited to the *Yagam* performed by the celebrated Chidambar Deekshit of Naragunda in the Dharwar District in the Bombay Presidency. He described in verse the Yagna at which he was present and received a great reward. Chidambar Deekshit introduced Subba Sastry to the great "*Chendu Lal*" his pupil and the *Vazier* of the Nizam, who did not take long to recognise his great scholarship and gave him the Jaghir of "*Chukankal*" near Koppal on the western side of the Tungabhadra. This Jaghir is still in the possession of my famly. He wrote many books in Sanscrit and I am doing all I can, to collect them with the double object of publishing that eminent scholar's works and of gathering such family references as are likely to be found therein. He renounced the world entering on the fourth Asrama and lived the life of a religious recluse in Gajendragada for about twenty years. His Samadhi (tomb) in that place is till to-day frequented by many.

6. As the family properties were lying scattered in the Presidencies of Bombay and Madras and in the Nizam's Dominions, Subba Sastry left his younger brothers in different places to manage them. Thus Gangadhara Sastry, my grand father, settled in Kamalapur near the famous Hampi to look after the landed property there and in the villages of Oolur, Pandipad, Kadarampoor, Anegundi, Siddammanahalli and Rampuram and other places. After him my father, Setupati Sastri, lived in Kamalapur continuing his father's work. He was the minister of Sree Thrumala Deva Rayalu, Rajha of Anegundi and died in Kamalapur in 1863. On his death my brother-in-law Mr. Tinnevalli Komaraswamy Iyah of Bellary brought my elder brother K. Vencata Rao, and me subsequently, to Bellary for English education and it is to his affectionate care that we brothers owe our Education and present position.

7. Professor Trivedi on page 29 of his preface to

Ekavali, writes it as a tradition that Kolachela was a village owned by a mighty Zamindar in the fourteenth or the fifteenth century. This may probably be true and I attach to it another traditional incident in my knowledge. The ancestors of Mallinatha Suri had, it appears, lived in Pandipad a small village near Oolur. They were known as *Pandipadu* people. Pandipadu in Telugu is called Hundihalu in Canarese. As these names mean a place for hogs Mallinatha Suri converted the term into Sanscrit "*Kolachela*" and he and his descendants have been since known as Kolachela people. My family has got an Inam land in Pandipad. How the name was further altered into Kolacherla is not known to me. I find in one or two books only, the family name appearing as Kolacherla.

8. In conclusion I express my gratitude to Professor Trivedi for setting me in motion to find out who I am and whence I came.

K. SREENIVASA RAO.

శ్రీ

కోలాచలవంశానుక్రమము.

మ॥ ఋషివర్గప్రథితాగ్రగణ్యుఁడు ధరిత్రీరక్షణార్థంబునై
దుషిచే రాముని వేఁడి భూతలము సంతోషంబుగాఁ గొంచుఁగి
ల్బిషముల్ ద్రోసినవాఁడు దేవతతికిన్ ప్రీడైనవాఁడంగజ
ద్విషసమ్మాన్యుఁడు కశ్యపర్షి యగుఁగాదే! వారిగోత్రంబునన్॥

॥శా॥ శ్రీమన్నైగమ వర్గమార్గ విహరచ్ఛిద్వ్యగ్రధీనాథుఁడై
శ్రీమంతుండయి, సర్వగణ్యసుగుణ శ్రీనాథుఁడై, వావద
త్స్వామీతి ప్రతిపంథి బంధదవగంధామంధనాథుండునై
భామద్ఖ్యాతిని మల్లినాథుఁడవనిన్ భాసిల్లె సన్నాథుఁడై.

మ॥ ఘనసౌవర్ణతనూవిరాజిత, యలంకారాఢ్య, సన్మాధురీ
ణనవాలాప, గుణాభిరామ, బుధగణ్యప్రౌఢసద్వృత్తి, మా
న్య, నవీనోపమ గాళిదాసకృతికన్యన్, స్వీయసంజీవినిన్
మునుదుష్టీకన దుర్విషాప్తి తొలఁగన్ బోఁద్రోసి రక్షింపఁడే!

సీ॥ సుధఁదెచ్చె రఘువంశసూక్త్యబ్ధి నెవ్వాఁడు,
నిర్మథత్సంజీవినీ బలమున
నారికేళాంభ సద్భారవి భేదించి పండితాళికెవండు ఫలమునొసఁగె
చిత్రనైషధిని బవిత్రగా నొనరించి
నలసుయోజితఁగాను సలిపెనెవఁడు
మాఘమేఘములందు మహిమోన్నతుఁడెవండు
సదమలామృత ధారసరణిఁ జూపె॥

॥గీ॥ అట్టిబుధమౌళి కోలాచలాఖ్యవంశ
పూర్ణజలనిధి చంద్రుఁడై పొలుపుఁగాంచి

యారె! శ్రీమల్లినాథుఁడౌ యనఘుఁడనఁగ
వెలసె శ్రీమల్లినాథార్య వినయ ధనుఁడు.

గీ॥ హంది హోళ్ళని కర్ణాటకాళి పిలువ
వంది పాడని యాంధ్రులు పల్కరింప
నట్టిపురనామ మశ్లీల మనుచుదాని
మార్చెఁ గోలాచలంబని మహితుఁడతఁడు॥

శా॥ తత్సూనుండు త్రయీమయీనిఖిల విద్యావ్యాకృతీడ్వ్యర్థసం
పత్సాసంధిత దిగ్జయుండు విలసద్వ్యాఖ్యాన విఖ్యాతిగుం
డుత్సాహాధిత గ్రామహస్తినివహుం డుత్యత్ప్రభాభూషితుం
డుత్సర్గాఘుఁడు పెద్దిభట్టనఁగఁ దానొప్పారె భాభానుఁడై॥

ఉ॥ ఆతనికాత్మసోదరుఁడు హారికవిత్వ సుతత్వభాస్వరుం
డాతతతైజసోల్లస దహర్పతి వాగ్పతిగీష్పతిప్రతి
ప్రాతుఁడు భాష్యవేదియుఁ గుమారక నామకసోమయాజిగో
నేత, ప్రతాపరుద్రియ వినిశ్చలటీకను జేసె నౌనన్॥

ఉ॥ ఆమహనీయుపుత్రుఁడు మహాధ్వరసద్వ్రత తర్పితాఖిల
వ్యోమచరుండు, నిత్యపరిపోషిత దీనజనార్థిసార్థుఁడున్
సౌమనసాత్త శ్రౌతపథసారుఁడు మల్లికసోమయాజియున్
ధీమహితుండు, రాజిలె సుధీశుఁడు కోలచలాబ్ధిసోముఁడై

శా॥ ఆవిర్వన్మణి దివ్యవృత్త శ్రుతి హేమాగ్నిప్రభావార్చనా
శ్రీవర్గంబుగణించి మెచ్చియొసఁగెన్ శ్రీకృష్ణరాయండు తా
భూవర్ణ్యంబు హుళూరునాఁ బరఁగుసంపూజ్యంబు నాపల్లెనా
[illegible]వాసంబుగ సోమయాజికొనెఁబూర్ణానంద చిత్తంబునన్

మ॥ సుతుఁడై యాతనికిన్ జనించెఁగద సంశుద్ధాత్ముఁడాంధ్యాశ్రయుం
డతులాత్మీయమహావిస్సుహోమ హుతభుగ్వ్యాప్తప్రభూమాత్కారా
వితతశ్యామిత దిఙ్ముఖుండు కరుణావిష్కారసిక్తో
ద్ధితకోపాత్ముఁడు సర్వదేవుఁడను యజ్వేశుండు సంశ్రేయుఁడై

గీ॥ అల్లనాయజ్వనందనుం డగుచు జనుల
యుల్లమందున మోదంబు పల్లవింప
మల్లి శేషాద్రి, యజ్వయై మహిని నెగడెఁ
బిల్లపాపలఁగని పెద్దఁ బెంచి మించె.

చ॥ ధరణిసురాన్వయాగ్రణి, యుదారకళావిభవాను మోదియున్
వరయజనాది షట్క్రియల భాసితుఁ డంచిత నీతికోవిదుం
డురుతరమంత్రవేదియయి యుర్విఁ జెలంగె నరస్సరేశుఁడో
యరయఁగ నీతఁడంచు బుధు లచ్చెరువందుచుఁ దన్ను మెచ్చఁగన్

చ॥ అరయఁగ రామభూపతి యవాంతర రాజ్యవియోగకాలమం
దరిగిన యగ్రహారమును నామహనీయ కళావిశారదుం
డరుదుగ నందె హండిమాను మప్పసునాయకుఁ బ్రేమతోడ, సు
స్థిరమతి యాయజూకుఁడయి చెందె నశేషవిశేష సన్నుతిన్॥

గీ॥ అతనిపుత్రుఁడు సకలశాస్త్రార్థవేది
సూర్యనారాయణార్యుండు శుభ్రకీర్తి
అగ్రహారంపు యాజమాన్యము వహించె
నతనికిని బుట్టె భాస్కరయజ్వ రహిని

గీ॥ వారికుదయించి రాగమసారవిదుఁడు
ధీరుఁడగు వేంకటాద్రియన్ దీక్షితుండు
లక్షణజ్ఞులు శివరామలక్ష్మణులును
వేదవిదులని వారుర్వి వెలసిరెలమి॥

సీ॥ వారిలో వేంకటసూరి సూనుండయి,
వెలసె సుబ్బాశాస్త్రి యలఘుమహిమ
రఘురామమంత్రపారాయణ మఱవని,
శుద్ధచేతస్కుఁడై సొంపుఁగాంచె
అలచిదంబరయజ్వ యజ్ఞంబువర్ణించి,

భూరిసంపూజ్యతఁబొందె నరణి,
శ్రోత్రియంబుగఁ గొనెఁ జూకనకలమను
గ్రామంబు చందులాల్ గారివలన.

గీ॥ పుత్రపౌత్రులఁగని పెంచి పొలుపుమీఱ
సన్యసించెను స్మృతిహిత సమ్మతముగ
పండితులు శిష్యులయి తన పాదములకు
వందనంబులనిడుచు నానంద మొంద.

క॥ ఆసుబ్బార్యుల తమ్ముఁడు
భాసురచారిత్రుఁడొప్ప భాషాధిపుఁడన్
వాసినిఁగాంచిన ధీరుఁడు
భాసితగంగాధరార్య భావనుఁడిలలోన్॥

గీ॥ పెండ్లియాడెనతఁడు పేర్మిసుబ్బమ్మను
సేతుయాత్రఁజేసి సేతుపతిని
సుతునిఁగానుగాంచె సూనృతవాదిని
సూక్తిజాలధనుని శుభ్రయశుని॥

సీ॥ ధరణిఁగోలాచల తరువు నెవ్వనినుండి
కుసుమఫలాఢ్యతఁ గొమరుమించె
తనరసానేగొంది ఘనసుఖస్థితిమించె
నెవని సన్మంత్రిత నింపుగాంచి
ఆరాజ్యమందున భూరిమాన్యాదుల
నమితంబు చేఁ గూర్చియలరె నెవఁడు
సేతుపత్యాఖ్య సంసిద్ధమానట్టుల ఖరదూషణక్షతఁబరగె నెవఁడు

గీ॥ అతఁడు సన్మిత్రజిత్వరామితయశుండు
లసదహార్యసుధైర్య సల్లాలితుండు
అతిథిసంచయ సంరక్షణైకసుకృతి
నుతరమాపతి యగు సేతుపతిఘనుండు॥

కం॥ పరిణయమాడెనతండా
ధరనుతయా యచ్చమాంబఁదద్దయువేడ్కన్
గిరిసుతఁబరిణయమొందిన
సురుచిరశంకరునిమాడ్కిశోభదలిర్పన్

గీ॥ కలిగిరాదంపతులకు సత్యలఘుయశులు
వినుతవేంకటరామార్య వేంకటార్య
శ్రీనివాసార్యులనువారు సూనులగుచుఁ
బరఁగలక్ష్మ్యంబ వెంకాంబ గిరియమాంబ
లనెడు ముప్పురుతనయలు వినయవతులు

ఉ॥ వేంకటరామశాస్త్రి భువివెల్గెను వారలలోనఁబెద్దయై
శంకరభక్తిరాజితుఁడు సాధుసమర్చనయందు నిష్ఠుఁడే
యంకములేనికీర్తియుతుఁడార్తివిభంజనుఁ డాత్మవేత్త ని
శ్శంకితపండితాగ్రణి ప్రశస్తగుణుండిల రాజమాన్యుఁడై॥

శా॥ ఆవర్ణ్యాత్ముఁడు పెండ్లియాడె గుణమాన్యన్ బూజ్యసాధ్వీమణిన్
సావిత్ర్యంబనుఁదా ద్వితీయసతిగా సౌజన్యచారిత్రుఁడై
భూవిఖ్యాత దయామయుండు బడసెన్ బూతాత్ములన్ బుత్రులన్
సావర్ణాఖ్యుల లక్ష్మణున్ భరతునిన్ శాంతాసుపుత్రీమణిన్

గీ॥ అతనిసోదరుఁడనఘుఁడాతతయశుండు
రమణసన్మౌళి వేంకటరాయఁడధిక
యశతరాజిలు బళ్ళారి యనుపురమున
న్యాయవాదిగ నెగడుచున్నాఁడు నేఁడు॥

సీ॥ ద్యోభూపభూషితో ద్యోజితభూచక్ర
మెవ్వాఁడుచరియించె నినుఁడనంగ
రాజకీయాధికారములోన గణ్యుఁడై,
యెవ్వాఁడురహిమించె నింద్రుఁడనఁగ

నవనాగరికసంఘ నవ్యసంస్కారతావల్లికిన్నూఁతయై వఱలు నెవఁడు
ప్రముదానుగుణ విద్యపద్యకు నెవ్వాఁడు దీపితసత్ప్రభాదీపసముఁడు
ఆర్యపథనీతివదలని యధికసుకృతి
దీనజనములపాలి సంతానతరువు
చండశాత్రవతతికిని గుండెదిగులు
అతఁడుసామాన్యుఁడే? ధరనబ్జుఁడు చూడ!

సీ॥ పరిణయమయ్యెను నరసమయనుసతీమణినిఁ బైడీవంశమాన్యచరిత
నాసాధ్వి సుతహీనయగు కారణంబున,
సుబ్బమఁబెండ్లాడి సుతునిఁగాంచె
రామచంద్రుని గుణరాజితు నాపుత్రు
నింగ్లండునకుఁబంపె నింపుమిగుల
బారిష్టరయినసూనుఁడారయఁబురిఁజేర,
విందొసంగెను మిత్రబృందమునకు॥

గీ॥ భూరిధనమును వెచ్చించి పూజ్యమైన
పౌరసౌధంబుఁగట్టించి పేరుగాంచు
పుస్తకములను బెట్టించెఁ బొందుగాను
నతనిఁబొగడంగ వశమెటు లగును మనకు॥

శా॥ తార్కిఖ్యాతుఁడు శ్రీనివాసుఁడన నాంధ్రాంగ్లేయకర్ణాటగీ
ర్వాణాఢ్యుండు, కవిత్వతాత్వికుఁడు, నానాగ్రంథసంశోధి, స
త్కీర్తిభ్రాజితుఁడిద్ధతేజుఁడు లసద్గేయుండు, ధీరాజితుం
డార్తత్రాణుఁడు శ్రీనివాసపదకంజారాముఁడై భాసిలుఁ॥

క॥ బుధమాళి యాకపీంద్రుఁడు
విధిహితముగఁబెండ్లియాడె వినయవినీతన్
విధుబింబానన నార్యను
మధురాంచితవాణి లక్ష్మమాంబను బ్రీతిన్

సీ॥ ఆదంపతులు గాంచి రతిమోదమునఁబుత్ర
పుత్రికామణులను బొందుగాను
శత్రుఘ్న, శ్రీరామ, జయరత్న, వీరప్ర
తాపుల౯, సుతులఁబ్రతాపవతుల
అనిశచిత్తానందనిని సునందనియును
సుతనుఁబసూనాభసుతను రహిని
సోదరుల్ సుతులును సోదరసుతులును
బహుబంధువులుగూడి భాగ్యవంతుఁ॥

గీ॥ డగుచు బహుగ్రంథ శోధకుఁడగుచుఁగృతుల
నెన్నియోచేసి చేయుచునున్నవాఁడు
న్యాయవాదిగ బళ్లారి నగరమునను
శ్రీనివాసుండు సదధీనమానసుండు॥

శా॥ గైర్వాణప్రభ లేక, వ్యంగ్యవిధి లేక౯, వృత్త్యలంకారముల్
నిర్వర్తింపక, శైలి లేక, రసము౯ నిర్మింప కేనేకవి౯
నైర్వాదంబను చంద్రు కొందఱుకవుల్ నైజావగంధంబున౯
దుర్వాదుల్ చెలికాండ్రు మెచ్చఁగను, నిర్దోషుండితండెన్నఁగా
సార్వోత్కృష్టకృతీశుఁడై గరువమీషన్మాత్రము౯ బూనునే॥

సీ॥ మహిసునందని, సుఖమంజరి, సీమంతి
ని, మదాలసల, భారతమును, విజయ
నగరచరిత్ర, యింపగు చాందుబీ, మహి,
షాసురరాజ్యము, వ్రాసిఁగాంచు
సత్యహరిశ్చంద్ర చరితంబు, నేకాద
శీమహిమంబును, జెలువునందు
నలశిలాదిత్యుని యతిశయచరితంబు,
రూఢిప్రతాపాగ్రుల విషయము॥

గీ॥ నాటకములుగ రచియించినాఁడు వేడ్క
నిలనుగలిగిన నాటకములను జదివి
వ్రాసెనాంగ్లేయభాషను వాసిగాను
నటనతత్వంబునకుఁ గారణముల నెలమి॥

గీ॥ లోకసామెతలెన్నియో వీకఁగూర్చి
వానికథలను తత్వమ్ము వ్రాసినాఁడు
సంస్కృతాగస్త్యభారత సంగ్రహమ్ము
కావ్యశైలినిరచియించె ఘనుఁడితండు॥

ఉ॥ ఈకవిలోకమాళి సరసేడ్య కవిత్వవిశారదుండయున్
ప్రాకటితాత్మవంశమును ప్రస్తుతితానయి సల్పరామిచే
చేకొనియాపనిన్ రహిని జేయుము నీవని నన్ను వేఁడఁగా
శ్రీకరమైనకోలచల శిష్టకులక్రమమెల్ల వ్రాసితిన్

బళ్ళారి.
12-1-1908.

☞ కామావధానుల సుబ్బాశాస్త్రి.

(౦)

ఆంధ్రీకృతాగస్త్యభారతము.

ఆ॥ వె॥ కమలవైరి యయ్యుఁ గమలాక్షులోచన
కమలవాసి గాను గణనకెక్కె
నత్రినేత్రజాతుఁడా కలాత్ముఁడు శశి
కలువఱేఁ డశేష కలుషహరుఁడు. ౧

ఉ॥ మారవిరోధిమౌళి నసమానధురీణతఁ బాదముంచె నే
శూరుఁడటంచు మన్మథుఁడు, సూనశరుండు ననంగుఁడయ్యు నా
నీరజవైరిసఖ్యతను నెమ్మది నమ్మి జయించె ముజ్జగం।
బారయ నట్టి సోముఁడమృతాంశుఁడు బుట్టెఁ గులాభికర్తయై. ౨

ఆ॥ వె॥ పర్వతాధినేతబలె సురసేవ్యుండు,
తమముఁదోలఁచు ధవళధామగంగ
గలఁడు, భవునిమౌళిఁగల గణనీయుండు,
మంచుగుటియు పాదమహిమవాఁడు, ౩

కం॥ అమరనదీతోయమునన్
యమునాతోయమున నైన నమరనివృద్ధిన్
గోమరొప్ప వార్ధి కాంచెను
హిమకిరణస్ఫురణ మాత్ర నెవ్వనిమహిమన్. ౪

కం॥ కామ్రవణ సంరోహిణి
భామిని రోహిణి సదీశు భార్యామణియై
ధీమంతుని బుధనుతునిన్
శ్రీమంతుని బుధునిఁగాంచె శ్రేయోవంతున్. ౫

క॥ ఎవ్వాని మోగమున శశి
తువ్వర గాఁచుడిచె న వ్విధుంతుము వేధన్

మవ్వాటంపు టందమున కిల
నెవ్వని చెలువంబు సామ్య మెన్నికఁ గాంచెన్. ౬

తే॥గీ॥ అట్టి బుధనుత బుధుఁడఖిలార్థవిదుఁడు
రత్నరాశిని ముత్తెము రంజిలుగతి
గ్రహగణంబున నెన్నికఁ గనుచు నెగడి
కర్దమాపత్యమిళఁ గాంచెఁ గాననమున. ౭

కం॥ భువిఁ గలుగునె యీరూపము
దివినైనను గానఁ, జెలువ తెఱవలా విషసం
భవ వైరి, కాన నలువకు
నవునాలవసృష్టి చెలియ యని మన మెరియన్. ౮

చ॥ సమదమరాళబాల మదసామజయానములన్ హసించు యా
నము, విమలాననమ్ము, మలినమ్ము లయ స్మృతిచంచలమ్ము పుర్
గుముదము డాప్తబింబ మని కోరదు సఖ్యము, కామరంగమీ
రమణిశరీరమంచు మది రాగిలి డారఁగ నేలె నాసఖిన్. ౯

కం॥ పురహూత సారుఁడగుచున్
బురూరవుండు పుట్టె సుతుఁడు బుధునకు, నతఁడీ
ధర నేలుచు దైత్యశ్రీ
తరుణిన్, హరితనుజఁ గూడి తనరె సుఖములన్. ౧౦

తే॥గీ॥ రిపుల యాయువుఁ గొను శౌర్యనిపుణుఁ డాయు
వను తనయుఁ డుద్భవించెనా యవనిపతికి;
నతని యధ్వరయూపాళి యవనిసతికి
హర్ష పులకాంకురాళి యో యనఁగ నొప్పె. ౧౧

చం॥ అతనికిఁ బుత్రుఁడై నహుషుఁ డంచిత పుణ్యము లాచరించుచున్
సతతసుఖాలవాలమగు స్వర్గమున న్నివసించి మించె; దు
ర్గతిని సురాధినేత చిరకాల మదృశ్యత డాఁగి యుండఁగా
ధృతి నమరేంద్ర పీఠము నధిష్ఠితుఁ డయ్యెను వైభవంబునన్ ౧౨.

కం॥ అభియాతి కులాంతకుఁడై
ప్రభవించె యయాతిః యతని బలపదరజముల్
నభమెల్లనెగడి ఘనయశ
శుభకౌతుకహేతువయ్యె సురలకునెల్లన్. ౧౩.

కం॥ స్మరరాజధాని యనఁదగు
తరుణీమణి దేవయాని దారమణిగ నా
ధరణీవరుఁడేలుచు, సుం
దరమణియని కూడె నసురతనయను మరలన్. ౧౪.

తే.గీ॥ పూరుఁడుదయించి యతనికిఁబూర్వజన్మ
సుకృతఫలమననొప్పుచు శుక్రకోప
శాపఫలమగుజరనుఁ దా జనకునావఁ
గొనియె రాసిరికిని మున్నె కొమరుమిగుల. ౧౫.

ఆ॥వె॥ అతనివంశవార్ధి నవతరించినరాజ
రత్నరాజిలోన రహివహించి
భరతుఁడనెడితేఁడుభాసిల్లె మణులలో
గౌస్తుభంబురీతి ఖ్యాతిఁగాంచి. ౧౬.

కం॥ ఎవ్వని నిశితశరాప్తిని
గ్రొవ్వినయసురాళి శాంతిఁగొనె, నెవ్వనిచే
మవ్వపుమండన మగుచును
నివ్వటిలెన్ మఘవుధనువు నీరదమునకున్. ౧౭.

కం॥ వెలసి త్రిమూర్తుల యఱమే
నులఁగొనజాల్వెలువ మమర నూతనసతి నాఁ
గల చెలి సునందనన్ భూ
తలనాథుఁడు పెండ్లియాడి తనరె సుఖములన్. ౧౮.

కం॥ మహితంబగు నాకులమున
మహనీయుఁడు పుట్టె హస్తి మానితబలుఁడై
యహితస్త్రీ ముఖగతప
త్రహరణమునఁ గరము కరము రహిగొనిమించన్ ౧౯.

కం॥ నవనిధుల వెలయు నలకను
నవభోగ శ్రీలమించు నాకపురినిఁదా
నవగణనఁజేయు వీటిని
భువి హస్తిన నామధేయమునఁ గట్టించెన్ ౨౦.

క॥ కులగిరులఁ బోలు ధీరతఁ
గల కురుఁడను ఱాజుఁ డేలె క్ష్మాతలమెల్లన్
ములలేనిసిరినిఁ బొందియు
వెలిగొండుగొకటయ్యెఁ జిత్రవిభవం బిదెయకా. ౨౧.

శా॥ శృంగారార్ణవమెల్లఁగూర్చి చెలిశారీరంబునన్ బ్రోచి లోఁ
గ్రుంగన్ జేయ నతిప్రయాసపడి యుక్కుం దక్కె కంజోద్భవుం
డంగాంగంబులునిండి నిల్చిన రసం బాయింతి కేశంబులన్
శృంగారించెనొ మంజరీ మిషయనన్ జెల్వొందు భామామణిన్
బంగార్వన్నె శుభాంగినిన్ గొనియె భూపాలుండు దేవేరిగన్ ౨౨.

తే॥గీ॥ అట్టిసంతతి శంతనుఁడను నృపాలుఁ
డవతరించుచుఁ గీర్తికి నాలవాల
మయ్యెఁ బ్రత్యర్థిసంహతి నర్థిలోక
ములను దన దానమహిమచేఁ గొలిపె శాంతి. ౨౩.

సీ॥ ఆ పురువంశజుం డరిపౌరుషవిదారి,
రథమునెక్కుచు మహారథునిమాడ్కి.
మృగయావినోదుఁడై విగతాసుయగు విభు
దాపగాదరిఁ జేరి యచటనుండఁ

గామినియైన మందగామినియైన గంగ
జాఱెడిపయ్యెదఁ జక్కఁ—వఱచి
కొనుచును, జిఱునవ్వుఁగనుచును, ననవిలు
కానిఁబోలెడి ధన్విఁగాంచి ప్రీతి॥

తే॥గీ॥ నిలిచెనచ్చట. వేఁటచే నలసినృపతి
విస్మయాధిక విస్తృత వికచలోచ
నాంజలినిఁగ్రోలె నాసతివిమలకాంతి
పూరనదిఁగాని తృప్తినిఁ బొందఁడయ్యె॥ ౨౪.

కం॥ అవనిపుఁ డపు డనురాగో
ద్భవబంధము చేతఁ గట్టఁబడె నయ్యారే॥
యవునుగద పూరుకుల సం
భవులకు నభిలాష మంచి వస్తువులందున్॥ ౨౫.

సీ॥ ఆఁపగలేక పంచాయుధుతాపంబు,
నాపగాసతిఁగని యనియె నృపతి,
అన్నులమిన్నరో! మున్ను నీవన్యునిఁ
జేపట్టకున్న నాచెలువగమ్ము
నాదు రాజ్యంబును, నాశరీరంబును,
నాజీవితంబును నాదు ప్రాణ
మంతయు నీకునే నర్పింతు నిజమిది,
నమ్ము నామాటలు నాతియనుచు॥

తే॥గీ॥ వినిచి వేఁడిన శంతనుగనుచు యువతి,
పాలరుచిఁబోలు దంతాంశుజాలమిషను,
నిర్ఝరాపగ యనువార్త నివ్వటిలఁగ,
ననియె నిటులని చిఱునగు వంకురిప॥ ౨౬.

తే॥గీ॥ నేను నీప్రాపుఁ జేరినదాన. నాదు
క్రూరకృత్యంబులను గాంచి కేరడింప
కున్నఁ గాదేని, చిరకాలమున్నఁ గాని
వదలు దవినీతు లక్ష్మి తా వదలునటుల॥ ౨౭.

క॥ మకరధ్వజు నాజ్ఞయు బలె
సకలోర్వీ నాథుఁడవుడు సమ్మతియని యా
యకలంకవతినిఁ బురికిని,
రకముగఁ దోడ్కొనుచు నరిగె రాసిరినిబలెన్॥ ౨౮.

తే॥గీ॥ రత్నరుచిజాల మృగమద రామణీయ
మందిరంబుల సుగముల నందిరవుడు,
రాజహంసము గంగయు రమణమీఱ,
నద్రిరాజదరీరాజియందుఁ బోలె॥ ౨౯.

ఉ॥ మానని మోహపాశమున, మానిని నైకె వశమొంది మారకే
ళీనిబిడాంధకారమున లీనతనొంది నిజావరోధముల్
గాని తలంపఁడాయెఁ జిరకాలము శంతనుఁ డట్లె తన్వియున్,
వాని మహాపలాలనల వారిధినిన్ స్మరియింపదాయెఁగా॥ ౩౦.

తే॥గీ॥ కనియెఁ గ్రమమున నవచంద్రకళలనంగఁ
బుత్రసప్తకములః వారు పుట్టినవుడ
వారిధిని నాతి త్రోయఁగ నూరకుండె
పతిపరిత్యాగ భయమున శంతనుండు॥ ౩౧.

తే॥గీ॥ వనిత యష్టమపుత్రునిఁ గనుచు వాని
వార్ధిఁ ద్రోయఁగ యత్నింపఁ బార్థివుండు,
ప్రేయసినిఁ జూచి ప్రతినయుఁ బ్రేమవీడి,
వలదు వలదని పుత్రవత్సలత నుడివె॥ ౩౨.

క॥ కరుణార్ద్రచేతనయి యీ
సురుచిర రూపాతిశయుని సుతునిమ్మా యీ
కురుకులము గౌరవమ్ముఁగను
నరుదారఁగ శుభమునీకు నగు నవలీలన్. 33.

ఉ॥ ఏలనృశంసవయ్యెదవొ యింతిరో! యీకులతంతువౌసుతున్,
బాలుని నేల చంపుటకుఁ బాల్పడి పాపముకట్టికొందువో?
చాలదొ బాలసప్తకముఁ జంపినదోషము? తృప్తికాదొ యీ
బాలకుమారుఁగాల గృహభాజనుఁ జేయకయున్న? నెచ్చెలీ! 34.

తే॥ గీ॥ అనుచుఁబలికెడి నృపుదైన్యమునుఁ గనుకయు;
గనుచు నగుచు నృశంసనేఁ గాను నృహారి!
జగము పావన మొనరించి శంభుమౌళి
నిలచియున్నట్టి గంగనే నిక్కువముగ. 35.

ఆ వె॥ వినుమ వసువొకండు విధివశ యగు తన
ధర్మపత్ని కోరఁదడయ కపుడు
యితర సప్తవసువు లిందునఁదోడుగా
మునివసిష్ఠు ధేనువును హరించె. 36.

చ॥ ముని తన దివ్యదృష్టిఁగని మూఢులుమర్త్యులుగా జనింతు రం
చని శపియించె బిమ్మటఁ బ్రసన్నత, నేడ్వురు పుట్టినంతటన్
జను నఘమంచుఁ బల్కి తనచానకు లొగ్గి యొవండు ధేనువున్
గానె నతఁడుండుతన్ సతినిఁగోరక తానిలనంచుఁ జెల్పఁగన్ 37.

కం॥ మునిపుంగవు శాపమునన్
వనరుచు దినదీపభంగి వసువులు దైన్యం
బునుగని చను చుడంఁగనేఁ
గని పల్కితి సాంత్వనముల ఘనమార్గమునన్.

సీ|| చాలు బాలకులార చాలు మీవ్యసనమ్ము,
విశ్వసృడ్వరు సభ విడిసియుండ
పార్శ్వ ఫేనమును ప్రవాహాంబురీతిని
వాయువు నాయుత్తరీయ మెత్తెఁ
జంద్రునికళలూని చలియించుచున్న నా
యంశుకాంతమును మహాభిషుండు
అనురాగబద్ధుఁడై వననిధి మాడ్కిని
గనుచుండె హృష్టుఁడై; కమలములటు
తే.గీ|| లితరులెల్లరు లజ్జచే నతశిరస్కు-
లగుచునుండిరి ధాత తానపుడు రాగ
బద్ధచేతస్కుఁడై గను పార్థుఁజూచి
యాగ్రహస్ఫురితాధరుఁడగుచుఁ బలికె. ౩౯.

కం|| కులగిరుల బలెను ధీరతఁ
గలిగియు నీవిట్టి దుష్టకార్యము నందున్
నిలిపితివి మనము గావున
వలదిఁక నీవిచటనుండ వలదిఁక నిలువన్. ౪౦.

చ|| ఇలనిఁక మర్త్య భావము వహింపుము నీవు, ముదంబున న్నినున్
గలయను వీతలజ్జయయి కాంచిన యీసతి మర్త్యయై భువిన్
గలయును నిన్ను. నీసతి విగర్హితకృత్యము లోపఁజాల కీ
వలిగితివేని నిన్నగలు నప్పుడె లజ్జయుఁబోలెఁ గామకున్ ౪౧.

క|| వనజాసన శాసనమును
నునిచి శిరంబునను ధరణి నొందెడి నాకున్
గనపడఁ జెంద దుల్యదుఃఖుల
ఘనపథమున మిమ్ము ధాత కరుణాత్ముఁడు గా. ౪౨.

తే.గీ॥ నళినిలోఁ బద్మకళికల బలెను మీరు
నవని నాగర్భసంజాతులైన యపుడ
నెట్టుదానను నీటిలోఁ, జిట్టచివరఁ
బుట్టు సుతుఁడుండు వటువుగాఁ బుడమిలోన. ౪౩

కం॥ ఈ వృత్తాంతంబును విని
యావసువులు చనిరి, క్రమత నాగర్భమునం
దావిర్భవించి మడసిరి
యీవిధమున నే నృశంస నెటులగుదు? నృపా! ౪౪

తే.గీ॥ ఆ మహాభిషుఁడీవె యీ యధికకాల
మనుభవించితి నినుఁగూడి ఘనసుఖమ్ము
శాపముక్తియు నీరీతి సమయభంగ
కారణమ్మున ఫలియించెఁగాదె? నృపతి! ౪౫

కం॥ ఈ కొమరుఁడా కుమారుని
వీఁకయుఁగలయట్టి వాఁడు వీరుఁడగును నే
సాఁకెదఁ గొన్నిదినంబులు
నీకడఁ జేర్చెదను పిదప నిక్కము భూపా! ౪౬

తే.గీ॥ అనుచు బాలునితో గంగ యరిగె నంత
నావియోగమునఁ జిక్కి భూవిభుండు
చిక్కిపోయెను జింతచేఁ జెప్పనేమి
జరిగె నష్టాదశాష్ట వర్షంబు లిటుల. ౪౭

సీ॥ మృగయా విహారుఁడై జగదీశుఁడా గంగ
దరిఁజేరి యటనున్న తనదుమ్రోల
సాక్షాత్కరించిన సాధ్విఁదలపోసి
బాలుని నంసలబాహుయుతునిఁ
గాంచి శరతాల్కలఖద్యోతదర్శన

వికసిత సారస వితతి యటుల
హర్షింతు నెపుడని యాత్మలోఁ జింతించు
చుండ నత్తటమున నుండువాని
నాత్మప్రతిచ్ఛంద మనురీతి నగపడు
వాని యావనుని చాపంబుఁబూని
తూపులగుమిని సేతువుగట్టు వానిని
గనెను విస్మయచిత్త కలితుఁడగుచుం.

తే.గీ॥ నంత నా బాలుఁడొక్కింత నచట నిలిచి
నీటఁజొచ్చెను భానుండు నీరదంబుఁ
జొచ్చు చందాన, విభుఁడు తాఁ జూచుచుండెఁ
దరమె తెల్పఁగఁ బుత్రవాత్సల్య మహిమ? ౪౮.

ఉ॥ అంత ముహూర్త మాత్రనె సురాపగ కామిని రూపయై విభున్
శంతనునిన్ వియోగకృశుఁ జక్కఁగఁజూచి కుమారుఁజేరుచున్
జెంతనునిల్చి, లక్ష్మి నిధిఁజేకొని సన్నిధినిల్చినట్లు, నీ
చింతను మానుమా నృపతి! చేకొనుమా సుతునంచుఁ దెల్పుచున్ ౪౯.

సీ॥ వసుధేశ! కనుము నీసుతుని దేవవ్రతు
నసమానసద్గుణు నధిక బలుని
సకలాగమ విధానసారమంతయు నేర్చె
మునివసిష్ఠు ప్రసాదమునను వీఁడు
పారశ్వాధిక మానివరునిచే దివ్యాస్త్ర
ములను గ్రహించెను ముదమెలర్ప
అవనీశ! వీని ననన్యలభ్యునిఁ బ్రేమ
గొనిపొమ్ము యనిపలికి- కొంతతడవు

ఆ.వె॥ పుత్రుఁగౌఁగలించి బుడబుడకన్నీరుఁ
గార్చి వదలలేని గారవమున

వెనుకదిక్కుఁ జూచికొనుచును వెడలెను
గాని మనము వానికడనె నిలిచె. ౫౦.

ఉ॥ ఆ యువతీ వియోగజనితాధిక చింతయు నంతవీడి యు
త్సాయత సంతసంబు హృదయంబుఁ బెనంగొన ఱేఁడు పట్టణం
బా యువునిఁ సుతుఁగొనుచు నప్పుడె చేరెను; కంజనేత్రుఁడా
కాయజునిఁ, బుధుఁ శశియుఁ, గైకొనివచ్చినరీతిఁ దోఁపఁగన్. ౫౧.

కం॥ తనయుని యువరాజ్యంబున
నునిచి మహానందజలధి నోలాడుచు, శం
తనుఁడు మృగయా వినోదత
జనియెన్ గాళింది సింధుసరసకు నెమ్మిన్. ౫౨.

సీ॥ అత్తీరవనభూమి నలసటనుండఁగ। నెచ్చటనుండియో వచ్చెదివ్య
పరిమళగంధము. పతిదానిమూలోఁని। దానియుత్పత్తి నిదానమరయ
నరిగె యోజనమూర మచ్చట నదిగట్టు నం దొకదాశకన్యకనుఁ గనుచు
మన్మథానోకహమంజరి బలెఁ గ్రాలు దాసకన్యనుఁ గూడఁదలఁచి విభుఁడు.

ఆ॥వె॥ ఎవనికూఁతు వేల యేటి గట్టున నున్న
దాన వన్నఁబలికె దాసకన్య
దాశభర్తమైన తన జనకునియాన
నావ నడుపునట్టి నాతి నేను. ౫౪.

మ॥ అని యాకన్నె వచింప రాజువిని హర్షాంభోధి నిర్మగ్నుఁడై
చని యాదాశవరేణ్యుఁ గాంచె నతఁడున్ సత్కారమున్ జేసి, వ
చ్చినకార్యంబును వేఁడ భూవరుఁడుదాఁ జెప్పన్ బిడెంబంది, ప్ర
కటసంగట్టాయిత్తుఁడైన సారథికి నాజ్ఞాపించె భ్రూసంజ్ఞచే. ౫౫.

ఉ॥ సారథి దాసరాజు వినఁ జారుతరంబుగఁ బల్కె నోగుణీ!
యేరికిఁ గాఁబరిష్కృతగ నేర్పడె నీసుత? యీకురూద్వహుం
డా రమణిన్ వరించి వినయంబున వేఁడెడు నిన్ను గావునన్
గూరిమిఁ బుత్రినిచ్చి యొనగూర్పుమ రాసిరికిన్ ద్వితీయఁగన్ ౫౬.

తే.గీ॥ అనిన వినుచును శంతనుఁగనుచు దాశ
పతి వచించెను రాజ! నీభావ మెటుల
యటుల యగుఁ గాక నాసుతయందుఁ బుట్టు
నట్టిపుత్రుండు పట్టార్హుఁడయ్యెనేని. ౫౭.

తే.గీ॥ అనిన దుష్కరవాక్యము వినఁగనోఁప
కవనిపతి యాపగాసుతు నభిహితంబుఁ
దలఁచి యూరక మరలుచు దాస సుతను
చిత్తమందునఁగొని పోయి చేరెఁబురిని. ౫౮.

సీ॥ దినదినమున హెచ్చి దీపించు మదనాగ్ని
గ్రాఁగి కృశుండయి కాంతిదక్కి
చింతించు తండ్రి యుదంతము నాపగా
సూనుండెఱింగెను సూతువలన
పితృకార్యమతి దాశపతిఁజేరి వచియించె
దాశపతీ! నాదు తండ్రి నిన్ను
యాచించె నెద్దానికై, రాజ్యలక్ష్మిని
నేసుతకై శుల్కమేర్పఱచితి
వట్టి నీపుత్రి నాతల్లి యయ్యెనేని
యామె సూనుండు తండ్రియనంతరమున
నేలురాజ్యంబు నిశ్చయ మిద్దివినుము
నేను వీతస్పృహుండనై నిలుచువాఁడ. ౫౯.

చం॥ అని దేవవ్రతుఁడాడ దాశపతి యాహా! యచ్చెరం బిట్టి పు
త్రునిఁగన్నట్టి మహావిభుండు స్తుతిపాత్రుండంచు హర్షించి; యో
యనఘాత్మా! పితృభక్తి నీవిపుడు రాజ్యత్యాగముం జేయు; నీ
తనయుల్ గోరరె రాజ్య మప్పుడు మదర్థంబెట్లు సార్థంబగున్? ౬౦.

సీ॥ ఆమాటలనువిని యాపగాసూనుండు
జనులార! వినుఁడు నాశపథ మిపుడు
ఊర్ధ్వరేతుండనై యుందుదు నేనని
నంతకాలంబు నీయవనిలోనఁ
బుత్రహీనుండైన పురుషునకుఁ బర
గతులు లేవని స్మృతి గలదు నిజము
తండ్రికి శుశ్రూషతను జల్పి యార్జింతుఁ
బరగతులను నేను బరమప్రీతి

తే॥గీ॥ ననుచుఁ బలికినపలుకులు వినుచు సభము
నందుఁజేరిన దేవాదు లాత్మచిత్త
మందు భయవిస్మయంబులు నొంది యనిరి
భీష్మమిదియని శబ్దగాంభీర్య మెసఁగ. ౬౧.

తే॥గీ॥ నాఁడుగలిగెను భీష్ముఁడన్నామ మవని
దాశపతియును హర్షాశ్రుధారలొలుక
సుతనుఁదోడ్కొని యాపగాసుతుని వెంట
వచ్చె శంతను సరసకు వాసిమీఱ. ౬౨.

ఉ॥ వచ్చినమస్కరించు సుతు బాహుయుగంబునఁ గౌఁగలించుచున్
ముచ్చట మూర్ధము న్నిమిరి మూర్కొనుచున్ దను వెల్లనంటుచున్
హెచ్చినప్రేమఁబల్కె; సుత: యెంతటిధన్యుఁడవైతివీవు? నీ
సచ్చరిత్రంబుఁబల్కుటకు సాధ్యమె యేరికినైన నీభువిన్ ? ౬౩.

కం॥ నినుబలె జనకుని హితమును
గనువారలుగలరె జగతిఁగలయఁ గనంగన్?
గొనుమా వరమిచ్చెద; నీ
కును మృత్యువు సోకకుండఁ గోరకయున్నన్ ౬౪.

ఉ॥ పిమ్మట దాసరాజుఁగని ప్రీతినిఁబల్కెను భూమిపాలుఁడీ
కొమ్మ మనోజ్ఞదేహరుచి ఘుమ్మనుతావియుఁదెల్పు దివ్యజ
న్మమ్మును గాన నీకెటులమానిని యుద్భవమయ్యెఁ? జెప్పుమా
సమ్మతిమేని నీకిదియు సభ్యులు సంతసమంద నంచనన్. ౬౫.

సీ॥ హర్షించి దాసరాజాసతి పుట్టుక
వినిపింపఁ దొడఁగెను వేడుకొలయ
వసువను చేదీశుఁ డసురాంతకుండయి
మాహేంద్రభర్తృ విమానమెక్కి
దివిఁజరించుచుఁ దన దేవేరి గిరికను
స్మితసుధాధర స్ఫూర్తిఁదలఁచి
కొన స్మరాతురత నాతనికి వీర్యస్ఖల
నంబయి కాళిందినదినిఁ బడియె
నచట శాపగ్రస్తయయి మత్స్యరూపంబు
నందియుండిన యొక్కయమరనారి

తే॥గీ॥ దానిఁద్రావుచు దౌహృదత్వమునుఁ దాల్చి
జాలరులకును జిక్కె నా జాలగాండ్రు
కానుకగ నా కొసంగిరి దాని నేను
వంటవారికిఁ బంపితి వండనపుడు. ౬౬.

తే॥ గీ॥ దానిఁగొనిపోయి యుదరముఁదఱుగుచుండ
శిశువులుండిరి యిరువురు జెప్పనేమి
దైవమాయలు. వసురాజు తడయ కపుడె
వచ్చి కొమరునిఁ గొనిపోయె వనితయిదియె. ౬౭.

చం॥ అని యువతీ చరిత్రమును నంతయుఁదెల్పఁగ శంతనుండు దా
విని యిది చిత్రమంచు మది విస్మయమందుచుఁ; నీశుఁడార్యనున్
గొనినవిధంబునన్ గుసుమకోమలినిన్ గొని భవ్యభోగముల్
గనుచును భూమినేలెఁ జిరకాలము నొందెను సౌఖ్యసంపదల్. ౬౮

తే॥ గీ॥ వాసవీదిక్కునను బుష్పవంతు లెటుల
నటుల దశదిశ లెల్ల నుదారమహిమ
చెలఁగఁజిత్రాంగదుండు విచిత్రవీర్యుఁ
డనెడు పుత్రులు బుట్టి రా యతివ కపుడు. ౬౯

తే॥ గీ॥ జరను గుందిన నృపతిని స్రష్టపూని
దివ్యలోకమునకా జేర్చె భవ్యముగను.
ప్రీతిఁజిత్రాంగదుని రాజ్యపీఠమునను
జేర్చి భీష్ముఁడు గీర్తినిఁ జెందెఁదాను. ౭౦

సీ॥ సర్వభూతలము నఖర్వంబుగా నేలు
పౌరుషాభరణుఁడా పార్థివుండు
తననామధేయముఁ దాల్చిన గంధర్వ
వరుఁగని యోపక వైరమూని
ఆపగాసూనుండు దాపునలేనట్టి
తఱి రణంబొనరించి దైవగతినిఁ
జెంద, యోజనగంధి చింతాగ్ని సురనదీ
సూనుండు చల్లార్చె వానిఁభ్రాత

ఆ॥ వె॥ నవనిపతిగఁజేయు నభిషేకజలమున,
బిదపఁగాశిరాజు బిడ్డలకును
పెండ్లియనఁగవినుచుఁ బ్రీతిని నటఁజనె
భీష్ముఁడనుజు పెండ్లిఁబెంపఁదలఁచి. ౭౧

తే॥ గీ॥ అశ్వగామికి నలసట నపనయించి
సుఖము లూనగూర్చు గంగ తా సుతునిఁగాంచి
కరతరంగములనుఁ జాపి దరికిఁజేర్చె
నచట భీష్ముఁడుగాంచె నృపాళినెల్ల. ౭౨

ఆ॥ వె॥ సింధురములు మేరు శృంగములను జెంది
నటుల మంచెలందు నవనిపతులు
గూడియుండఁ దానుఁ గూర్చుండె నొకపీఠ
మెక్కి సరభసముగ నుక్కుమీరి. ౭౩.

మ॥ జరచేఁజిక్కి నశించువాఁడయి ప్రతిజ్ఞాభంగమానంచు మీ
దరయంజాలకవచ్చెఁ బెండ్లికి దురాశావేశుఁడై భీష్ముఁడీ
తరుణుల్ మెచ్చి వరింతురే ముసలినిన్ దామంచు హాస్యోక్తులన్
గరతాళంబులు సల్పి రాధరణిపుల్ గాంతామణుల్ నవ్వఁగన్. ౭౪.

ఆ॥ వె॥ అనిలహతిని విద్యుదభ్రము లద్రుల
దాటినటుల నాపదానములను
వినుచు రాజసుతలు ననదండలనుబూని
యవనిపతులఁగడచి యరుగుచుండ. ౭౫.

కం॥ తనుఁగని జరాసమేతుం
డని చనుకన్యకలఁబట్టి యెక్కె రథమునం
దునిచి యెదిరించు సాళ్వుని
ఘనతూణీరములఁ గెల్చి కరిపురికిఁ జనెన్. ౭౬.

తే॥గీ॥ అంబయనుకన్య సాళ్వునియందుఁ బ్రీతిఁ
గొనినదని విని పంపె నాకొమ్మ నటకు
భ్రాతృవరునకుఁ జేసెను బరిణయమ్ము
నంబికాంబాలికల నిచ్చి యతిముదమున. ౭౭

తే॥ గీ॥ శత్రుహృతయంచు నంబను సరకుఁగొనక
సాళ్వుఁడంపెను భీష్ముని సరసకతఁడు
సమ్మతింపక సాళ్వునిసతివిగమ్ము
పొమ్మనిన నంబ చేరెఁ దపోవనమ్ము. ౭౮.

సీ॥ నిధిబలంబున రాజు వీడని రాజరో
గవ్యసనంబునఁ గందువాఁడె
గిరినిర్ఝరజలంబు గ్రీష్మకాలమునందు
చాఁడెడికేటని వాడువాఁడె
మదకరి యూవాసమహీజముఁ గెడపిన
మాడ్కి నారోగంబు మహిపుఁ జంపె
నవలంబనావాస మరయక కురుశశు
నాళి శోకార్తిని జాలినొందె

తే॥ గీ॥ నంత యోజనగంధి తా వంతఁగుంది
చేయునది లేక యకటా! చేసె దైవ
మింత యని మూర్ఛఁగొని లేచెఁ జెంతనున్న
సింధుభవు వాక్యములఁగొంత సేదదేఱె॥ ౭౯.

సీ॥ పార్థివునకుఁ జేయు పారలౌకికకర్మఁ జేయించెఁ బాలురచేత భీష్ముఁ
డంత యోజనగంధి యాపగాసుతుఁగని బాలక! నీ భ్రాతృవరుఁడు పంచ
తను బొందె విగతసంతానత నీచంద్ర వంశ మేదెను కాంతి; వనధిమథన
పూర్వకాలమున సుపర్వవనంబును బోలుచు నకటా! పోలదిటుల

తే॥గీ॥ యుంట విద్వాంసుఁడవు సమయోచితమగు
వాఙ్మయక్రియలను నీవు వాసిమీఱఁ
దెలిసినాఁడవు; పడయుమా దేవరార్థ
ధర్మమున నీవధువులందుఁ దనయధనము. ౮౦.

మ॥ అనినన్ భీష్ముఁడు వందనంబులిడి, యంబా! యెద్ది ధర్మార్థమం
చని నీచే నుడువంబడెన్ హితమదే నంచేనుఁ గన్గొంటినై
ననునేఁడీ సురసింధుసూనునుడి భంగంబైనచో వీడుగా
యసలుం దుష్టతఁ, గాన నాప్రతిన కేలా వ్యర్థసించవల్ భూపతీ! ౮౧.

మ॥ చలమున్నూనుచు భార్గవుండు మును పా సర్వంసహాధీశులన్
అల పారశ్వధవహ్ని కాహుతలఁ జేయన్ ధాత్రి నిక్షత్రమై
చలియింపన్ ద్విజులా నృపాంగనలతో సంపర్కముం జేసి, పు
త్రులఁ గల్గించిరి కాదె! యాపథము నిర్దోషంబు, శాస్త్రార్హమా ౮౨.

మ॥ ఇది పూర్వాచరితంబగున్ జనని! యిందే దోషముం గాదు, నీ
మదినూహించి ద్విజన్మాగ్రణిఁ, దపోమాహాత్ముఁ, బూజార్హు, నె
మ్మది నీకారుణ్యమునందుఁ బూన్చుచు వడిన్, మాతా! యశోపేత! స
మ్ముదమా నాకునుఁ, బూరువంశము మహామోదంబునందున్ గదా? ౮౩.

మ॥ అనినన్ యోజనగంధి లజ్జఁ గని ధైర్యంబూని వాక్రుచ్చె, నో
యనఘా! చిన్నతనాన నౌవహనకార్యంబాచరింపంగ, నేఁ
జని సూర్యాత్మజతీరమందు మది హర్షంబందియుండన్, దపో
ధనసంతానపరున్ బరాశరునిఁ జెంతన్ గంటి బల్విం తగన్. ౮౪.

తే॥ గీ॥ మత్స్యగంధము మేనెల్ల మలయు నాకు
సహజపరిమళ సంపద సంఘటింపఁ
జేసి ననుఁ గూడు పూనిక చెలఁగివచ్చు
తాపసికి సన్నుతించితి శాపభీతి. ౮౫.

కం॥ ముని యమునాద్వీపమునన్
ననుఁ గలయఁగ నరణిఁ బుట్టు నవవహ్నిబలెన్
ఘనయశుఁడు వ్యాసముని జటి
యును వేదవ్యాసుఁడగుచు నుద్భవమందెన్. ౮౬.

తే. గీ॥ ముని జననమొంది వెలయుచు జనని! నీవు
గోరినప్పుడ నీకు నే గోచరుండ
నగుదు ననిపలికె; నాకుఁ గన్యాత్వమిచ్చి
యరుగు తండ్రినిఁ గూడుచు నటవిఁ జేరె ౮౭.

చ॥ అతఁడు మదీయపుత్రుఁడు మహామహిమాస్పదుఁడే నొసంగు, నా
నతినిఁ దిరస్కరింపఁడిది నాకనుసన్మతి, నీకు నిద్ది స
న్మతియగునేనిఁ దెల్పుమన, మాయురె! యచ్చెరువంచు భీష్ముఁడా
సతిని నుతించి మోదమతి సన్మతి నాకిదియంచుఁబల్కెనన్ ౮౮

ఉ॥ యోజనగంధి తల్చెనది. యోగివరుండును భాస్కరోపమ
భ్రాజితకాంతికాయుఁడును భాసిలు దండకమండలంబుఁగృ
ష్ణాజినముఁ ధరించి యపు డాసతి వద్దకు వచ్చి పాదపం
కేజములంటి మ్రొక్కిడఁ గేలను బుత్రునిఁ గౌఁగలించుచున్ ౮౯

క॥ జనని పయస్సును స్తనములఁ
గనులను నతివేలముగను గార్చుచు సుతునిన్
మనమారఁగఁ గనులారఁగఁ
గనుచును ముదజలధిమునుఁగఁ గని ముని యనియెన్ ౯౦

మ॥ జనయిత్రీ! భవదీయకాంక్షితము నే సర్వంబు నూహించితిన్
జను నే నీదగు నాజ్ఞమీఱ? నెది నీసంతోష మకార్య మే
నునుఁ జేయంగలవాఁడ నీస్నుషలు నన్నున్ బొందుచున్ జిత్తమం
దు నసహ్యంబు వికారరూపమనుచున్ దూషించినన్ జేటగున్ ౯౧

ఆ॥ వె॥ అనుచు మౌని వరుఁడు వినుప శశాంకవం
శాంకురోద్భవేచ్ఛ నతివ పూని
బహునిదర్శనములు బాగొప్పఁ దెలుపుచు
వధువులనుమతించు విధము జల్పె. ౯౨

తే॥ గీ॥ అవనిపతి సతులాకరాత్రి యందుఁబూత
చిత్తలగుచును శయనంబుఁ జేరి; మున్న
చంద్రురాకకు వేచు విశాఖలటుల
వేచియుండిరి మునిఁగోరి వేడ్క మీఱ, ౯౩

ఆ॥ వె॥ జీగి జటాకలాప మృగచర్మ వల్కల
ధారియై వికారతనువుఁగలిగి
వచ్చినట్టి మౌనివరుని నంబిక చూడ
జోసి నయనయుగము మూసికొనియె. ౯౪.

ఆ॥ వె॥ అటు నిమీలనేత్ర యగు నంబికనుగూడి
మరలి జననిఁజూచి మందలించె
హస్తిబలుఁడుపుట్టు నగు నంధుఁడీభువిఁ
దల్లితప్పుఁజేసి తనయుఁడనిన. ౯౫.

చం॥ మునివరువాక్యముల్వినుచు మోదమునందనితల్లి; పుత్రుఁ గ
గని తనయా! నినుంగలయఁగాఁచిన యన్యవధూరతిఁ, వనం
బునకుఁ బ్రమోదమిచ్చు సుతు, భూవలయంబును గెల్చువాని, ని
మ్మనిన మునీంద్రుఁడాసతి గృహమ్మును జేరెను, మీఱుకూరిమిఁ ౯౬

తే॥గీ॥ ఆలయాగతమునిని నంబాలికయును
బొడఁగనె లజ్జ యాసతిఁగూడెఁ; మౌని
యింతికిని దౌహృదత్వము నీకమున్నె
తన్వికాంచె విపాండురత్వమును భీతి. ౯౭.

క॥ ఆ సతినిఁగూడి మరలుచు
వ్యాసుఁడు జనయిత్రికనియె బలశాలి సుతుం
డీసతికిఁ గలుగు నైనను
నాసతిదోషమునఁ బాండురాంగుం డయెడిన్. ౯౮.

క॥ అని చనె ముని. కనె ధృతరా
ష్ట్రుని నంబిక, గ్రుడ్డివానిఁజూచి వనిత యో
జనగంధి వనటఁగుందుచు
మునివరునిఁ మరలఁదలఁచె, ముని వేంచేసెన్. ౯౯

చం॥ తనయునిఁ జూచి సత్యవతి తత్క్షణమే యరుదెంచి సత్కృపన్
మునికులదీప యంధుఁడిటు పుట్టెను జూడఁగ నోపఁగాన నీ
వును మఱి నావధూరతికిఁ బుత్రుని నొకని స్తోత్రపాత్రునిన్
గను మన మేలటంచుఁ జనెఁ గాంతగృహంబునకున్ మునిప్రియన్ ౧౦౦

సీ॥ మునివరు వైరూప్యమును జూడ భీతిలి యంబిక తన దాదినంపె సతియు
నైపుణిమీఱంగ నైపథ్యవతియై ముమందయానంబున మౌనిఁ జేరి
ప్రతిబద్ధరాగయై ప్రతిలేని మంజుల గానంబు సలిపిన మౌనివరుఁడు
మృగము గీతమునకు మెచ్చి నిల్చిన రీతి హర్షించి వశుఁడయి యువతిని

తే॥ గీ॥ సంతసంబంది జనయిత్రి సరసకుఁజని
నీదు స్నుషదాసి వచ్చెను నాదు కడకు
గాన యమి శాపవశుఁడగు కాలుఁడిలను
విదురనామముచే నుద్భవించు ననుచు. ౧౦౧

చ॥ పలికి మునీంద్రుఁడీగతి నపత్యపుఁ గృత్యము మాటిమాటికిన్
సలుపఁగఁ దన్నుఁ గోరుట దిచాలని మిక్కిలి వేఁడి తాఁ జనెన్
వెలనెను దాసి పుత్రుని పవిత్రుని జన్మముచేత, సత్క్రియల్
వెలసిన రీతి సత్ఫలము వేగ మొయిచ్చుచుఁ జేయువారికిన్ ౧౦౨.

తే॥ గీ॥ కురుకులంబునకును వృద్ధికరులు సుతులు
మువ్వురును భీష్మపోషణమునను బెఱిఁగి
క్రమముగా సర్వకళలను గఱచి దర్ప
కోష్మల దశావిశిష్టులై యొప్పిరెలమి. ౧౦౩.

ఉ॥ షోడశదాననిర్మలయశోనిధి పాండు నృపాలుఁడంచుఁ దా
నీడిత తత్కళాంశముల నిండు నిబింబము ధాత చేయువో
జూడక తన్మృగాజినముఁ జొన్పఁగ శంకము మండలంబునన్
గీడగు నంగాని చంద్రుఁడు జనించెను వారిధి నన్న నవ్వరే! ౧౦౪.

క॥ ధృతరాష్ట్రునకుఁ భీష్ముఁడు
క్షితికిఁ బట్టంబుగట్టి సేనాపతిగన్
ధృతిగల పాండుమహీశుని,
మతిమంతుని విదురు మునిచె మంత్రిపదవికిఁ. ౧౨౪.

క॥ నయమున మంత్రియు, మిక్కిలి
భయమున సేనాధిపతియుఁ బతికి ధనమునన్
జయలక్ష్మియు నొనఁగూర్పఁగ
దయతో ధరణీధవుండు ధరఁ బాలించెన్. ౧౦౫.

సీ॥ ఆపగాసూనుఁడా యాంబికేయునకును,
బరిణయంబొనరించు పనినిఁబూని
గాంధారపతిసుత కలదనివిని యాతనంపె నాకన్యక నడుగ నంత
నాతఁడాత్మజ నియ్య ననుమతించుచు సుత
కీయుదంతముఁ దెల్పె, నింతిపతిని
నంధునిగ నెఱింగి యాయరుంధతిమించు,
చెలువమై పరపురుషులను గంట
తే॥ గీ॥ నైనఁజూడఁగ నోడుచు నక్షియుగము
వసనమునఁగట్టి కురురాజవాసగృహముఁ
జేరి సురనది సాగరుచేత నాద
రింపఁబడుకీతి సతి యాదరింపఁబడియె. ౧౨౬.

సీ॥ యాదవపతి శూరుఁడను వానిసుత పృథ
కుంతిభోజుని కూర్మికూఁతురుగను
బోషింపఁబడుచుఁదపోవనంబుననుండి
ఘనతపోధనుఁడు క్రోధనుఁడు నైన
వరుఁడు దూర్వాసుఁడు వచ్చిన నతనికిఁ
బరిచర్యకై తండ్రిపంపుఁబూని

కంతుకఖేలనం బంతయు విడనాడి,
విహగలాలనముల విడిచి సఖుల
తే॥ గీ॥ సరససల్లాపముల నెల్ల సరకుగొనక
యమివరుని పూజసల్పుచు ననవరతము
నతనియానతిమీఱక యటులిటుల
పోయి తనపని మఱవక పొలతియొప్పె. ౧౦౮.

క॥ ఆరామవల్లరీతతి
గారామముచేతఁ గాంచు కన్నియ నిరతం
బారాజమాని భ్రూలతి
కారాజినిఁ గాచుచుండెఁ గాఁ గడుభక్తిన్. ౧౦౯.

క॥ స్తనపత్ర వల్లరీ లే
ఖనకర్మక్రమ చెంది కుందు కన్యామణి యా
మునివరు దుష్కరశాసన
మను క్షణమున సల్పనొప్పె ముదమెనలారన్ ౧౧౦.

క॥ ఇటులొక వత్సరముండిన
జటికిన్ బరిచర్యఁజేయ సంయమివరుఁడా
కుటిలాలక మదిమెచ్చుచు
పటుతర మంత్రంబొకండు వరముగనిచ్చెన్. ౧౧౧.

ఉ॥ ఇచ్చి తదీయమంత్రమున నింతిరో! దేవగణంబునందు నీ
మెచ్చినవానినిన్ బిలువ మీఱక యాపురుషుండు సత్వరన్
వచ్చి స్వతుల్యుఁడౌ సుతుని వాసిగ నొకఁడిని నీకునిచ్చు నో
సచ్చరితా: యిఁకన్దపముజల్పఁగఁ బోయెదనంచుఁబోయినన్ ౧౧౨.

క॥ మునిమంత్ర మహిమఁగన మన
మున వేడుకపుట్టి యారుదయమున మేఁసన్ఁదా

జని పాటలారుణుని గని
వినయంబునన్ వేడి పిలిచె విధుముఖి యంత. ౧౧౩.

సీ॥ పచ్చనివస్త్రంబుఁ బటుతరకవచకుం
డలకిరీటములును వెలయు భాను
జలివేణి సరసను నిలిచి కరంబులం,
బట్టి నిన్ బలెఁ బృథఁ బట్టె నంత
భామిని భయమంది భాస్కర! నేబాల,
జనకునానతి లేక చనదు నాకు
నేమియుఁ జేయంగ నీధర్మ మీవెఱుం,
గని డెః నన్వద్దులుము కరుణఁబూని
తే గీ॥ యనిన నతివను భయకంపితాంగిఁ గనుచు
నరుణుఁ డరుణాననుండయి యనెను, భామ!
యాదరింపక ఛాయను నీదు కడకు
వచ్చినాడను సంభోగ వాంఛఁ జేసి ౧౧౪.
సీ॥ ఇంతి నాయభిమత మీవొనర్పకయున్న
నీమంత్రదాత నేనిపుడె శాప
నప్పవేష్టితునిఁ గఁ జల్పుదు నావాంఛి
తము నెరవేర్చిన నిమిషముననె
అదితి నన్గనినటు లధిక తేజోవంతు
సుతుఁ గందువీవును సుదృశ! నీకుఁ
గన్యకాభావంబుఁ గలుగును మత్ప్రభా
వంబున ననిపలెక్; వనితశిరసు
తే॥గీ॥ వంచె, లజ్జాస్మితంబులు వారిజాక్షి
సమ్మతినిఁ దెల్ప నరుణుండు ఛాయను బలెఁ
గాంత నెదఁ జేర్చి శరదభ్ర కాంతిఁ బోలు
నయనమందున నిడి యుండె నంతసంబు ౧౧౫.

కం॥ అరుణుని తేజము నంమచుఁ
దరుణేమణి వహ్నిశిఖనుఁ దలఁపించెడి భా
స్వర కాంతినంద్రె, నాసతి
హరుసంబునఁ బల్కరించి యరుణుఁడు జనియెన్ ౧౧౬

సీ॥ వసధిచింతామణి బలె సురనాథుని
యభిమతం బొనఁగూర్చి యధిక తేజుఁ
గని మె న్నృపాత్మజ; కనినంత నపవాద
శంకితయయి యాప్తసఖులతోడ
నురగంబుఁ బేటికనుంచిన భంగిఁగుం
డలకంచు కోజ్వలు లలితుఁదనయుఁ
బేటికయందిడి విడిపించె దానిని
వెళ్లిలో, సింగపుఁబిల్ల నిడిన

తే॥ గీ॥ పంజరంబునుఁబోలి ప్రవాహభంగ
డోలికాశతలాలితఁబోలెఁ బేటి
మెల్లమెల్లన నిటులటు మెదలుచుఁ జని
చేరె నధిరథు పురసవీతీరభూమి ౧౧౭

చం॥ తనసతి రాధఁగూడి దరిఁదన్వియుఁ బొందుచు సూతుఁడచ్చటన్
గనియెను బేటికన్; దెఱచి కన్నుల పండువుగాఁగ నుండు వా
నిని నసహాద్భుతున్ గనుచు నింపు ముదంబున బాలు నక్కునం
జెనుచుచు భార్యకున్ ముదము బెంపెనఁగారఁ గనిచ్చె ప్రీతితోన్ ౧౧౮

కం॥ పాలించె రాధ కావున
బాలుఁడు రాధేయుఁడనఁగఁ బరఁగుచు భృగురా
మాలయమునుఁ జేరి సమ్రుత
మేలగు విలువిద్య గురులు మెచ్చఁగ నేర్చెన్ ౧౧౯

కం॥ తరుణీస్వయంవరమ్మున
కరుదెంచిన నృపులఁగనక యా పాండునిఁదా
వరియించెఁగుంతి యభ్రము
వరయక్ సురగజముదక్క నన్యముఁగనునే ౧౨౦

తే॥ గీ॥ ఆకృతినిఁగన్న జయలక్ష్మి యనఁగనొప్పు
మాద్రియను మానినీమణి మద్రరాజ
సుతను సుదృశను నాపగాసుతుఁడు దెచ్చి
పరిణయ మొనర్చె ముదమునఁ బాండునకును ౧౨౧

క॥ మృగయా వినోదపరుఁడై
మృగనేత్రలఁగూడి పాండునృపతి చని వనిన్
మృగ నాగ మృగేంద్రాళిని
తెగటార్పఁగ వెనుకసాగె ధీరవరుండై ౧౨౨

చ॥ మృగనయనా సహిష్ణుతసుమించి మృగాన్వయ మెల్ల వారిఁగ
ల్వగఁగుమి కూడి పైఁబడఁగవచ్చినరీతి నెదుర్కొనంగ, నా
శుగములవానిఁ జంపెను వసుంధర నేత, నిజాన్వయేశు కుం
దుగ నివియుండఁ బోలదని తోఁచె మనంబున నారయంబునన్ ౧౨౩

మ॥ హాయహేషారవ మాలకించి, ఘనకోపాటోప భూదారసం
చయమెల్లన్ వడి హుమ్మటించుఁ దను వేశంతమ్ముల స్వీడిరా,
రయమార న్వసుధేశుఁ డాశుగతతిన్ రాజిల్లఁగాఁద్రుంచె నా
రయ భూదార పదేర్ష్యతన్ గనలి వైరంబూనెనో యంచనన్ ౧౨౪

చ॥ సమదవిశృంఖలాప్తి మహిషంబులు శృంగవిదీర్ఘికంబులన్
గుమికొని చుట్టి రాఁగనుచుఁగూల్చెను భూపతి వానినెల్ల వే
గమునఁ గులాధినేతయగు కాలుని వాహనముండు నాడు న
శ్రమముగ వానిఁజేర్చుటది సత్క్రియ యంచుఁ దలంచెనో యనన్ ౧౨౫

తే॥ గీ॥ చాపరావము తరుణపంచాననాళి
వినుచుఁ గనలుచు గుహలను వెడలిరాగ
బంచతను నొందె మోమొకటంచు రాజు
పంచతను గూర్చెఁదను వెల్లబాణవితతి ౧౨౪

క॥ మృగరక్తబిందువులచే
దగఁగొల్పు నిదాఘబిందు ధారలచే నా
వ్వగనొందు పొందు నలసట
నగరాజ సమీరణాప్తి నణఁగెను మిగులన్

౧౨౫

సీ॥ అచ్చట నటవిని నంగజాకేళిని,
హరిణద్వయం బురుహర్షమునను
విహరించుచుండ భూవిభుఁడు బాణము వేయ,
నొకమృగ మఱచుచు నుక్కుదక్కి
యవనిపైఁబడుచు గోసారుణేక్షణముల
నగ్నికణంబుల నపరిమితము
గను గ్రక్కుచును బాండుఁగని నేను గిందముఁ
డను ద్విజుండను గామహతుఁడనైతి

తే॥ గీ॥ మున్ను, నేనిప్పుడీ శరమ్మునకుఁ జిక్కి
హతుఁడనైతిని, నీవు నీ యతివఁగూడి
నపుడ యమపురిఁ గందువటంచుఁ జచ్చె
నతనితోడనె యతివయు నగ్నిఁ జొచ్చె. ౧౨౬

క॥ దానింగని నిర్విణ్ణుం
డై నృపతి విరక్తిఁ బూని యబలాసక్తిన్
బోనడచి సతులతోఁ దప
మూనఁ దపోవనముఁ జేరె నుచితజ్ఞుండై. ౧౨౭

క॥ భూషణవస్త్రాదులతో
వైషయిక సుఖంబువదలి వల్కలము జటల్
భూషలుగాఁగొని రాగ
ద్వేషాదులుమాని యానేఁదిరమగుతపముల్ ౧౩౦

మ॥ కరికుంభాహతికేళిలంపటయుతుల్ గాంతాకుచద్వంద్వముల్
బరిపీడించెడిలంపటుల్ మఱి యరిప్రాణానిలంబాను ని
ష్ఠురబాణోత్కరలంపటుల్ దవులుచుల్ శోభిల్లుహస్తంబు లా
గిరియందుండు కుశాంకురంబుల నయో! గిల్లంగ నర్హంబయెన్ ౧౩౧

ఆ॥ వె॥ అల్లత్రాడు దివిచి హస్తికుంభముఁజీల్చి
యంగుళంబు లటుల హస్తతలముఁ
గర్కశత్వమొందెఁ గావున సమిధలు
జీల్చునపుడు బాధఁజెందవయ్యె ౧౩౨

ఉ॥ కాననమందునుండు మృగకాండము మైత్రినిఁ బెంపుచున్ సదా
మానసశత్రువర్గమును మందఁగఁజేయుచు ధీరుఁడై మహా
జ్ఞానులవాక్యమువ్వినుచుఁ గాంచెను భూపతి తాపసార్హమౌ
శ్రేణిఁ. తపోవనంబునను జేసుఈరాజ్యము నెల్ల భంగులన్ ౧౩౩

సీ॥ రాజర్షి యొకనాడు రమణిఁగుంతినిఁగని,
వ్యాసమహాముని వరమువలన
నాయన్న భార్య గాంధారి పుత్రశతంబుఁ
గను గర్భమునుదాల్చె ననఁగ వింటి
ననిపల్కె, యోయింతి! ఘనతమోపహమైన
పుత్రనామం బెట్టి పుణ్యమిచ్చు
నట్టిపుణ్యమును నే నార్జింపనైతిని,
యన్యగాముచేత నేమరుపుణ్య

తే. గీ॥ మేల యనపత్య వనిచ్చు మేలునుకనుఁ?
జననితోడపయి శయనించి చన్నుఁ ద్రావు
బాలు మోమునఁ బ్రసుదబాష్పములు గుఱియ
తండ్రి యాహ్వాను నిఁగుసు తాపవహ్ని. ౧౩౪

క॥ అంభోరుహాక్షి! వినునే
సంభోగాశక్తుఁడగుదు శౌనకతమునన్.
సంభావనీయ్య నియతిని
సంభవమాగాక సుతుఁడు సతి నీ కెలమిన్ ౧౩౫

ఉ॥ నారి! మదీయకాంక్షిత మొకర్థము నీవు; గృహస్థసౌఖ్యమిం
పారఁగ దారచేఁగనును భర్త వసుంధరఁ గాదె? నేనగో!
నీరజలోచనా! మిముల నేరరమింప, మునీంద్రశప్తుఁడన్.
భూరిమహారాజసున్ బురుషపూజ్యుని కూర్మిని బుత్రునొందుమా ౧౩౬

కం॥ ఉవిదా! పుత్రవతివి నీ
వవుటకు శంకింతు వేని నాపాండువగన్
దివిజేంద్రుఁడొకఁడుగాదే
భువి నాతని గోత్రమెల్ల బుద్ధి నెఱుఁగుమా ౧౩౭

చ॥ విని యలివేణి భర్తఁగని విన్నపమొక్కటి విన్నవించెదన్
గనుము; యనుక్తపూర్వ వచనంబు విగర్హితకృత్యమిద్ది, నే
వినఁగన నిట్టి దెచ్చటను విజ్ఞులు మెత్తురె? కుంతి యన్యుఁ ద
ల్చిన వనధిన్ దివ్య జించి సురసింధువు తల్పదె పల్వలంబునన్ ౧౩౮

చ॥ అని వినిపించిన న్వినక యల్లనఁ బూర్వ నిదర్శనంబు లె
ల్లనుగల వేదశాస్త్రములు లక్ష్యములు న్వివరించి పేఁడు నా
ధునిఁగని జంపుచు న్వినిచేఁ దోషిత సంయమిదత్త మంత్రసా
ధనఫలమెల్లఁ దెల్పదయె దాని పరిక్షుణకృత్య మేమియున్ ౧౩౯

ఉ॥ మానవనాథుఁ డాసతికి మంత్రబలంబునఁ బుత్రుఁ గాంచుమం
చానతియియ్య నత్తరుణి యప్పుడ ధర్ముని మంత్రసంపదన్
బూనుచుఁ బిల్చె నాయముఁడు పొందె నమంద ముదాత్తిరేక మా
చానసుఁ గూడి వేడుకలఁ జంద్రుఁడు తారను గూడు రీతిగన్ ౧౪౦.

క॥ అభిజిన్ముహూర్తమందున
శుభదినమునఁ బృథకుఁ బుట్టె సుతుఁడు పునీతుం
డభవు జటాజూటమునన్
బ్రభవించిన గంగ బోలెఁ బావనుఁడగుచున్ ౧౪౧.

క॥ తనయుని మోమును గనఁగనె
తనువెల్లను బులకలెగసె ధరణీపతికిన్
మనమునఁ బొంగెడు ముదమున
కును నవకాశంబు నియ్యఁ గోరియొ నాఁగన్. ౧౪౨.

తే॥ గీ॥ ఆయుధిష్ఠిరుఁ డిల జన్మమంద, మోద
మందె సురగణ మబ్ధులు నన్నిదిశలు
నొందెను ప్రసత్తి నామోద మందె సుజన
తతియు తరుసుమవితతియుఁ దనివిఁ జెంది. ౧౪౩.

సీ॥ తనయునిఁ గనెఁ గుంతి యనువార్త గాంధారి
విని యసూయతఁ బూని తనదు గర్భ
మును నొక్క పాషాణమునఁ జీలఁ గొట్టఁగఁ,
బారాశరుఁడు వచ్చి భానుఁ డుదయ
మున సాంధ్యరాగత నెనసిన శిథిలాభ్ర
గగనంబుఁ గాంచిన కరణి, భగ్న
రక్తపేశియుఁ జూచి రక్షించు తలఁపూని
వాని నంతయుఁ గూర్చి వాసిమీఱ.

తే॥ గీ॥ కరుణనా పేశి నూరుభాగములు సేసి
నేతికడవల నవియుంచి చేతనంటి
యున్నపిశితంబు నెల్లను నొక్కకలశ
మందు నుంచుచు సౌబల కనియె నిటుల ౧౪౪.

చ॥ వ్యసనము మానుమా సతిరో! వ్యర్థముగాదు మదీయవాక్యమిం
పెసఁగను మున్నుఁ బుత్రశతమిచ్చితి, హెచ్చుగ నొక్కకన్యయున్
బొసఁగుననీకు, నీకలశముల్దమయంతన విచ్చుకొన్నచో
నసదృశ తేజమున్గలిగి యందఱు వెల్గెడువారు నమ్ముమా ౧౪౫.

కం॥ వనిత ముదమంది యాత్మజు
లనునుంచిన కలశములను లక్షణమగు నా
సనములనిడుచు మహాదరగి
తన యండము లోమురీతిఁదా రక్షించెన్. ౧౪౬.

కం॥ కనెఁగుంతి శుభముహూర్తము
నను మధ్యాహ్నంబునందు నాగబలుని భీ
ముని బవను కరుణ నం
జన మారుతిఁ గనినరీతి జనులు పొంగన్. ౧౪౭

కం॥ తనయుని జననాశుచిచే
జనులనుస్పర్శింప వెఱచి చనునోయన మొ
ల్లనఁ బవనుఁడు నడకను గనె
ఘనసామోదతనునంది క్రాలి తిరుగుచున్ ౧౪౮.

తే॥ గీ॥ కుసుమమిమఁబూని పవనుఁడు గురిసెఁ బ్రమద
బాష్పములు సౌహృదునకును భవ్యముగను
సుతుఁ ముజనియించె నని పక్షివితతి శిఖల
హర్షనృత్యంబుసల్పె నో యనఁగ నొప్పె. ౧౪౯.

తే॥గీ॥ పవనసూనుఁడు పుట్టిన దివసమునకుఁ
బూర్వనిశిని సుయోధనుం డుర్విఁబుట్టె
నంబుధరములు రక్తవర్షంబుఁ గురిసి
ప్రసదబాష్పములను గార్చు బ్రజల ముంచె
నక్రకూతల నుత్సవనాద మడఁగె. ౧౪౦.

క॥ పరుస శతవాసరములకు
శరారువృత్తులగు వారు జనియించి రిలన్
గురుకుల భూషణమై యొక
తరుణీమణి దుశ్శలాఖ్యఁదగ జన్మించెన్. ౧౪౧.

కం॥ వదలక పార్శ్వస్థితులై
ముదమున సుతశతక మటుల ముదితయుఁగూడన్
మదపతి సౌబల యొప్పెను
గద శతపత్రంబు లక్ష్మి కర్ణికల బలెన్ ౧౪౨.

క॥ మరల తనభర్త యానతిఁ
దరుణీమణికుంతి యింద్రుఁ దలఁచిన నతఁడున్
సరసరతిఁ జానఁగూడెను,
సురనది దిగ్గజము రీతి సుఖమొనఁగూడన్. ౧౪౩.

సీ॥ ఫాల్గునమాస సంపద్దినోదయలగ్న
మునను నుత్తరఫల్గునిని సుజన్మ
మునుగాంచెను త్రిలోకమును జయించునటంచు
సిరకీర్తి మున్మన్నఁ జెందెఁదన్న
ననఁ జెల్లు శుభ్రకాయంబునఁ బుత్రుఁడ
ర్జుననామధేయంబు రూఢిగాను
నుత్తరఫల్గుని నుద్భవించెను గాన
ఫల్గునుండను పేరఁబరఁగెనతఁడు.

తే॥గీ॥ అమరకుసుమపరాగముల్ హస్తములను
బట్టి నృత్తోచితంబగు భూరితూర్య
నిస్వనంబుల నచ్చరల్ నిండివెలయు
నద్రిశృంగముఁజేరె మహర్షిగణము. ౧౫౪.

క॥ దయితుని యానతి మీఱక
దయఁబృథ తన సవతికిచ్చెఁ దనమంత్రమును౯
గయికొనిన మాద్రి, పుత్ర
ద్వయమిండని యశ్విలను ముదంబునఁబిలిచె౯. ౧౫౫.

క॥ వారిని నెమ్మదిఁ గూడుచు
వారిజముఖి మాద్రి కనియె వరుస నిరువుర౯
బూరుని కులభూషణుఁడగు
సారయశు న్నకులు, భవ్యు సహదేవు, వహీ౯. ౧౫౬.

తే॥గీ॥ అమరతరు లెటు లటుల యుదారులగుచు
మరుని శరములబలె మనోహరులు నగుచు
జలజసంభవు భూతపంచకము రీతి
వెలయు సుతపంచకముచేత వెలసె నృపతి ౧౫౭

మ॥ అలధాత్ర్యంగుళిపల్లవ గ్రహణమా యాధారము౯ లేక; ప
ల్కులనేర్పుంగల వేత్రిచాటవుల పలుకుల్ వీనుల౯ సోక కా
మలలోఁ జంక్రమణోచితాంఘ్రులగుచు౯ మాటల్ మహానీతుల౯
గలయన్నేర్చిరి బాలురౌర నిజ విజ్ఞానంబున౯ గ్రాలుచు౯ ౧౫౮.

కం॥ యతిసుతులచేత నుపలా
లితు లగుచును బాంసుకేళి లీలారతులై
యతుల తపోవన గజముల
గతి హరిసట లీడ్చు చుండ్రు గతభయులగుచు౯ ౧౫౯.

చం॥ సుతు లుపనీతులై శ్రుతులసూక్ష్మములన్ని యెఱింగి విద్యలా
తతముగ నేర్చి భాసిలుకతంబున ధన్యతనొందె భారతీ.
పతుల కులంబగాదు మఱి వారలఁ బేర్కొను వారిసంతతిన్
గతలయె వీరివార్తలిలఁ గాంచినవారికి శ్రేయదంబులై. ౧౬౦

చం॥ క్రమమున యౌవనంబు త్రిజగంబునకున్ సుఖమిచ్చి వారి దే
హముల నలంకరించెను సుఖావహమౌగతి. సౌరభమ్ము భృం
గములకు సంతసంబొసఁగి క్రమ్మనవీన సరోరుహంబులన్
దమిని ననుగ్రహించి శుభదాయకమౌగతి నబ్బురంబుగన్ ౧౬౧.

కం॥ నిడుదలయె భుజములంబలె
వెడదయె వక్షస్థలాధి వృద్ధియుంబలె; సొం
పిడు స్వరముంబలె మంద్రత
బడెఁ గనుఁగవ స్నిగ్ధభావ బంధురమగుచున్. ౧౬౨.

మ॥ స్మరమత్తేభమదోద్గమంబుఁ బికసుస్వానోదయోత్సాహమున్,
నిరపాయావహ మందమారుతమునున్ నిండారఁ బుట్టించు వా
సరసంశోభిత చైత్రమాస మవనిన్ జన్మించి మించె న్దిశల్
విరహం బగ్గలమయ్యె భూతతతికిన్ విందాయె భృంగాళికిన్ ౧౬౩.

ఉ॥ బాలసమీరవారమెగవైచిన బాలరసాలరేణువుల్
లాలితమై చెలంగు వనలక్ష్మికిఁ జల్లిన బుక్కపిండియై
గాలముఁబట్టి నిశ్చలతఁ గాచిన కాయజమంత్రవాదికిన్
సోలు వియోగిలోకులను జొక్కఁగఁజేసెడి చూర్ణమయ్యెఁగా ౧౬౪.

తే॥ గీ॥ సకల లతలను గలిగెడి సౌరభమ్ము
ధరణి నలుదిక్కులను వాసితముగఁ జేయు
చైత్రునకు నబ్బదయ్యెఁగా జాతిగంధ
మవని సంపూర్ణసంపద యెవనికబ్బు? ౧౬౫.

ఉ॥ వాయువుచే రజఃకణ మవారిగ వెల్వడి రోఁజుచుండు కెం
జాయలచే నశోకకుజశాఖసుమావళిఁగాంచనయ్యె నా
గ్నేయశరోత్కరంబుగను, కీడ్పడినట్టి వియోగిసంతతిన్
గాయము నాయమున్దవిలి కందఁగఁజేయఁగఁ బుష్పధన్వికిన్ ౧౬౬

తే॥ గీ॥ పువులరసమను స్వేదబిందువులు దవిలి
లలి నవోద్గమ కేసరావళులు బొలిచె
వనవనిత మాధవుని స్పర్శమునఁ జెలంగ
నగపడిన స్వేదపులకాంకరాళి యనఁగ. ౧౬౭

ఉ॥ దక్షిణదిఙ్ముఖాగత కృతాంతుని దూతను బోలుచున్ వడిన్
దక్షిణమందమారుతము ధారణినేతను గాలచోదితున్
రక్షితపూర్ణయావనుని రమ్మని యీడ్చెనొ నాఁగ మాద్రితో
నాక్షితి పాలుఁడేగెను విహారమతిన్ వనికిన్ రయంబునన్ ౧౬౮

సీ॥ అల సుశీతలతలములు, సుకేసరసీధు
శీకరంబులును వశీకృతులయి
రతిప్రగల్భితమించి రమియించు శుకములు
పంచమస్వనములఁ బరఁగుపికము
లును వనలక్ష్మియు మనమునఁ జిరకాల
సుప్తుఁడై వెడలక సోలిపడిన
స్మరుని లేపిన వాని శరధారలకుఁజిక్కి
సుమగంధగర్భిత సుపదమైన

తే॥ గీ॥ మాధవీమండపముఁ జేరి మరులుగూరి
తపసిశాపంబుఁదలఁచుచుఁ దత్తరంబు
నొందు మాద్రిని నబల నింపొందనీడ్చె
పంచశరపీడితుండయి పాండునృపతి. ౧౬౯

కం॥ సురతాంత సుఖఫలంబగు
పరాసుభావంబు నేత్రభావము దెలుపన్
స్మరుని శరశయ్యఁ బోలెడి
విరిపాన్పునఁబడియె నృపతి విగతాసువుగన్ ౧౭౦.

కం॥ అటుపడిన పతినిఁగనుచున్
గుటిలాలక భీతినంది కుందుచు నకటా!
యెటులాయె దైవగతి యని
పటుతరరోదనము సల్పి పడె ధారణిపై. ౧౭౧.

కం॥ ఆరోదనంబు వినుచుఁ గు
మారులతో మునులతోడ మానిని పృథ తాఁ
జేరెవని నచటఁగనెఁగురు
వీరుని విధిహతుని మాధవీకుంజమునన్ ౧౭౨.

ఉ॥ ఏమిది! యెంతకార్యమయె! నింతటిలో నని చింతఁగుందుచున్
గోమలి సోలి వ్రాలి యెదఁగొట్టికొనెన్ మఱి విహ్వలాంగియై
భూమిపయిన్ బడెన్ మరల భూపతిఁ జూచుచు నశ్రుధారలన్
దోముచు మోము, మూర్ఛిలెను దొడ్డ విపత్తని సూనులేడ్వఁగన్ ౧౭౨.

ఆ॥ వె॥ మూర్ఛమునిఁగి లేచి మున్నీరుగా నశ్రు
ధారలొలుకు పృథనుఁజేరి మునులు
నాశ్వసించుచుండ నాయింతిపదముల
వ్రాలి పలికె మాద్రి జాలిసోలి. ౧౭౩.

క॥ పతి దివిఁజేరెను నాకై
యతని వియోగంబు నోప నంపుము నన్నున్
బతిచనినగతికి సాధ్వీ!
సుతుల ననాథలను నీవు చూడుమ ప్రీతిన్. ౧౭౪.

ఆ॥ వె॥ కార్యభార మరసి కాలంబుఁ గడపుచు
సుతులఁ బ్రోవవమ్మ సుదతియనుచు
నశ్రువులను గార్చు నాత్మజులను నూఱ
డించి పతినిఁ జేరె నంచితముగ. ౧౭౫.

కం॥ పిదపఁ బితృమేధకర్మలఁ
జదురగు ద్విజవరులఁగూడి సమమోదితమా
విధులను నెఱవేర్చెను గో
విదుఁడు యుధిష్ఠిరుఁడు వేదవిమలయనుజ్ఞన్. ౧౭౬.

కం॥ యతులఁగని మ్రొక్కి మాద్రియు
సతిఁగుంతినిఁ గాంచి సాధ్వి! క్షమియింపుము నే
మతిచెడి యీరసమునఁ జే
సితిఁ దప్పులు చాల నీకుఁ జేసెద నతులన్. ౧౭౭.

కం॥ అనిపలికి సుతులనాలిం
గనమొనరిచి యశ్రుధారఁ గడఁద్రోసి జము
స్వనమునఁ జితికిఁ బ్రదక్షిణ
మును సలుపుచుఁ జొచ్చెనందు ముదమున నంతన్. ౧౭౮.

కం॥ సతిపతులకు నపరక్రియ
లతిభక్తిని సల్పి ముగిసినంతట వారిన్
వెతఁ జెందు పృథను గరిపురి
జతనంబుగఁ జేర్చి రచటి సత్తములు వెసన్. ౧౭౯.

కం॥ అనుజుని మృతివిని వ్యాసను
గను ధృతరాష్ట్రుండు మఱచెఁ గన్నుఱ వానిన్
దనయులనుఁ గరుణఁ గనుచును
ననవరతము వారియెడల నధికప్రియుఁడై. ౧౮౦.

మ॥ మితియంతింతని చెప్పరాని బలమున్ మీఱంగ భీముండు దా
సతతంబున్ ధృతరాష్ట్రనందనులకున్ సంతాపమున్ జల్పఁగన్
గుతకంబంమచు వారిఖేలనములన్ గ్రోధించి భంగించు. స
ర్పతతిన్ గాంచిన వైనతేయువిధమున్ బ్రఖ్యాతిగాఁ జూపుచున్.౧౮౧.

ద్వితీయాశ్వాసము.

ఆ॥వె॥ కమలగంధ కలిత గంగాజలంబుల
పౌరవాళి కేళి పౌరుషమున
జలిపి శ్రమను జెంది సరవినిఁ దత్తీర
పటగృహంబు నందుఁ బండియుండ. ౧

తే॥గీ॥ వారివిహృతి శ్రమంబున భూరినిద్ర
గొనుచుఁ బరవశుఁడైన వృకోదరునకు
సింధుసీకరధారియై సేవఁజేసె
దినవిరామసమీరంబు తిన్నఁగాను. ౨

సీ॥ అటుగాఢనిద్రచే నంగముఁదెలియక
పడిన సామీరినిఁబట్టిచంప
ననయము సహితుండు నగు సుయోధనుఁడు తా
వల్లుల బంధించి వాని మడుగు
నందుఁద్రోసెను గటా మందరమును భోగి
బంధనంబున నబ్ధిఁబడఁగఁద్రోయు
చందంబునను; నంత సరసినిఁబడినట్టి
పవనసూనుఁడు లేచి బంధశతము

తే॥గీ॥ భగ్నమొనరించి దరిఁజేరి పవ్వళించె
మరల నదిగని వహ్నిసమాన కాల
కూటమునుగల పాములఁగొన్ని తెచ్చి
కఱవవిడిచిన నవి వానిఁగఱచుచుండె. ౩

కం॥ అనిలాంగ స్వాదముఁదినఁ
గని రుచిమరగిన భుజంగగణ మప్పుడు త
త్తనయుని యందారుచిఁగని
ఘనతరముగ మెసవె వాని కాయమునంతన్. ౪

కం॥ వాతాశన వనదేవత
లాతజి నాశీర్వాదయంబు నంగాయువులన్
ప్రీతినిడ మొదటి దయె వృథ
యాతతముగ జరమవాక్య మందె ఫలంబున్. ౫

ఉ॥ వానిని దంతకోటి విషవహ్నులఁ గ్రాలెడు వాని నిర్దయన్
బూనుచు నాయముల్గఱచి భోగములెత్తెడివాని నిద్రమున్
హానియొనర్చువానిఁ గనినంతన నల్లులబోలె రాచె నా
మానితసత్త్వుఁడైన పవమానసుతుం డటు నిద్రఁబోవుచున్ ౬

క॥ అదికని సుయోధనుఁడు వెత
మదిఁగొని యెటులైన భీముమరణమును గనన్
ముదమందుచు సహాపజ్ఞ్తిని
నదయత విషకబళమిడియె నన్నములోనన్ ౭

ఉ॥ దాని భుజించి విహ్వలతఁదాల్చిన భీమునిఁ బాశబద్ధునిన్
గా నొనరించి శూలములు గాఢముగా హ్రదమందుఁ బాతి గం
గానదిలోనఁ ద్రోయుఁడని కట్టడిసేయఁగ గింకరాళియున్
వానినిఁ గట్టి త్రోసి రహో! వారక క్రూరులు గ్రావమున్ బలెన్ ౮

క॥ పవమానాశన లోకము
పవమాన సుతుండు జేరెఁ బన్నగశిశువుల్
దవిలి తమవిషము నింపఁగ
భువి నొదవిన విషము వెళ్ళఁబొంగుచుఁ బోయెన్. ౯

ఉ॥ ఆదటఁ బాశబంధముల నన్నియుఁ బాయఁగఁ గోసివైచి య
త్యాదరతన్ గజాయుత బలావహమైన రసంబుఁ గ్రోలఁ గా
కోదర నేతయాజ్ఞ దశకుంభముల న్వడిఁ దెచ్చియుంచినన్,
గాదనకా వృకోదరుఁడు గ్రాలెడుదప్పినిఁ గ్రోలె నంతయున్ ౧౦

ఆ॥వె॥ అటులఁదృప్తినొంది యష్టదినంబులు
శ్రమనివారితముగ శయనమునను
నిద్రఁబోయె, నబ్ధినీరముఁద్రావుచు
దరిని నున్న నీరదమునుబోలె. ౧౧

కం॥ మారుతిని నీటఁద్రోయుచు
క్రూరులు కౌరవులు శకునిఁగూడుచుఁ బురినిన్
జేరుచుఁ బూర్ణాప్తులతో
భూరిక్రీడలనుఁ బ్రొద్దుపుచ్చిరి నెమ్మిన్. ౧౨

కం॥ కలభము వెదకెడి వాసిత
బలె భీముని వెదకెఁ గుంతి వనతలమందున్
జలధుల నదులను సరసుల
వెలినెలవులనెల్ల వెదకి వేసారెఁ గటా! ౧౩

చం॥ సుతుని సుయోధనుం డకట ద్రుక్కఁగఁ జేసెనొ యంచు భీతిచే
నతి వసుధన్ బడెన్ విదురుసాంత్వనములిచ్చి చెందెఁ దెల్వియున్;
వితత నిదాఘభాస్కరుని వేడికి స్రుక్కుచు నోషధీశునిన్
శితకరజాల మంటఁగనె సేదలువాయు నభంబుకైవడిన్ ౧౪

క॥ తొమ్మిది దినములు భీముఁడు
నెమ్మదిగాఁదల్పమందు నిదురించుచుఁ దాఁ
బిమ్మట సర్వాశ్వ్యుండై
నెమ్మినిఁ దీరమ్ముఁ జేరె నిరపాయుండై. ౧౫

ఆ॥వె॥ దరిని జేర్చి ఫణులు తామేగ భీముఁడు
కరిపురంబుఁ జేరెఁ, గౌరవాళి
కుందె; భ్రాతృవరులుఁ గుంతియుఁ బౌరులు
నొంద విస్మయముల మునిఁగిరంత. ౧౬

క॥ సకలాస్త్ర కోవిదుండును
నకలంకాచారశీలుఁడయిన కృపుని రా
జకుమారులకుఁ గురువుగఁ
బ్రకటించె సరిత్సుతుండు బాలురకెల్లన్. ౧౭.

చం॥ మనుమలు వారివద్దఁగడు మాన్యత నేర్చిన పెక్కు విద్యలన్
గనియును గోరె భీష్ముఁడు ప్రగల్భత నత్యధికంబుగాను నొం
దిన గురువర్యునన్యుని, మదిన్దలపోయుచు నుండెనోరు! భూ
జనులు గుణోత్తరాధికత సంతత మారయుచుందు రెప్పుడున్ ౧౮.

తే॥ గీ॥ పరశురాముని చే నస్త్రపాండితిఁగని
యిలను బ్రఖ్యాతిఁగన్న ద్రోణులనుఁ బిలువఁ
బంపనుండిన తఱిని నాపట్టణంబుఁ
జేరవచ్చిరి వారు సౌరొంరవింత. ౧౯.

తే॥ గీ॥ విక్రమాన్విత మైనట్టి విద్యబలెను
పుత్రయుతయగు భార్య తన్బొందిరాగఁ
గుంభజుఁడు భీష్మ సత్కృతిఁ గొనుచు సభను
నిలిచి గంభీరతరముగఁ బలికె నిటుల. ౨౦.

చ॥ స్థిరముగ నగ్నిదేశ్యముని సేవను నేనును యజ్ఞసేనుఁడున్
గురుతర విద్య లన్నియునుఁ గూడి పఠించెడి కాలమందు, నా
ధరణిప సూనుఁడాడెఁగద తా ధరణీధవుఁడయ్యేనేని న
త్యురుతర రాజ్యమర్ధమును నొప్పఁగ నిచ్చెద నంచు దారతన్ ౨౧.

క॥ క్రమమునఁ బైతృకరాజ్యము
నమరెను నాసుహృదవరున కనుచు నలరినన్
శమదమ భూషణులకు శ్రే
యముగాదీ రాజసేవ యని పోనైతిన్. ౨౨.

ఆ॥ వె॥ దుగ్ధకాంక్షితుమైన ముగ్ధ నీ శిశువును
బిష్టరసము ద్రాపి హృష్టఁ జేయఁ
జింతనందు గృపుని చెల్లెలి యూఱట
గనఁగ మనమునందుఁ గలక తేరి. ౨౩.

తే॥ గీ॥ దైన్యవృత్తికిఁ బుట్టుక తానమయ్యె
యాచనావిధి, యైన నేనాచరింతుఁ
దమకుటుంబము రక్షింప ధర్మపథము
నైన విడనాడఁ దగునని యనియె స్మృతులు. ౨౪.

చ॥ అనుచును నిశ్చయించి ద్రుపదావనిఁ జేరి నృపాలుఁ గాంచి నే
వినిచితి నీ సఖుండనని విన్నను వొప్పఁగ, నంతవాఁడు గి
న్కను మొగమెఱ్ఱఁ జేసికొని కన్నుల నిప్పులు గ్రక్కి సొక్కి ప
లెఱనుగద సోపహాసముగఁ గేరడము ల్పచరించి మత్తుఁడై ౨౫.

తే॥ గీ॥ వ్యసనవశులగు బ్రాహ్మణవంశమేడ
సత్త్వసంపన్నులగు బాహుజన్మ లేడ
కాచరత్నోపమం బవుఁగాదె? వీని
కగునె మిత్రత్వ మెచ్చటనైనఁ జూడ?

చ॥ ఇటులహితప్రలాపముల నించుక యేనియు శంకలేక వాఁ
డటుల వచింప సిగ్గువడి హాయని చింతనుఁగుంది యప్పుడే
పటుభుజసత్త్వులై వెలయు పౌత్రులునీదు మదీయవాంఛితం
బెటులయినేనిఁ దీర్తురని యిచ్చటికిన్ నృప! వచ్చితిన్వడిన్. ౨౬.

కం॥ అనవిని కురూద్వహులకున్
జను నీ గురుఁడనుచు సంతసంబంది వడిన్
ధనమాది నిచ్చి పిదపన్
దనపౌత్రులనిచ్చె భక్తి దైవారంగన్. ౨౭.

తే॥గీ॥ రేణుకాసూను పాదాబ్జ రేణుకలనఁ
బావనుండగు ద్రోణుచే బాలవితతి
యంపవిద్దెల విధుల శిక్షింపఁబడెను
ధన్వి దర్పంబుబలె వసుంధరను సరవి. ౨౯.

క॥ భూతలతిలకుం డర్జునుఁ
డాతత గుణసహితమౌ శరాసనముఁ బ్రబ
ఖ్యాతిగ గురువుల మనమును
నేతఱి నేమరక భక్తి నీడ్చుచు నుండెన్. ౩౦.

క॥ ఎన్నఁడొ గురు నానతిఁగొని
యన్నరుని మించునట్టి యస్త్రవిదుండై
యున్నట్టి యేకలవ్యుఁడు
విన్నంబడ వాని బొటనవ్రేలుం గొనియెన్. ౩౧.

తే॥గీ॥ చెట్టుకొనకొమ్మఁగట్టిన యట్టి గుఱిని
శరము నేయుచుఁ దెగఁగొట్టె నరుఁడు దాని
తోడ నన్యుల ధన్వులఁ గూడియున్న
మత్సరంబునుఁ దెగఁగొట్టె మాన్యుఁడగుచు. ౩౨.

కం॥ మడుగున ద్రోణుని యడుగుల్
వడిఁ బట్టిన మొసలిఁ జంపి పరమసుఖముఁ దా
నిడుచును గురునకు, మాఱుగఁ
బడసెను దివ్యాస్త్రమొండు ఫల్గునుఁ డెలమిన్. ౩౩.

సీ॥ పదఁపడి ద్రోణుండు పార్థివతనయుల
శస్త్రాస్త్రకుశలత సరవిఁ జూప
శిల్పికల్పితము ననల్పభూషితమును
నగు రంగమునుఁ జేరి నచట సకల

పార్థివులును జానపద పౌరులునుఁ జూడ
వచ్చినిండిరి మఱి వాసవాది
నిర్జరులెల్లరు నిండిరి నభమున
నంత ధనుర్ధారులగుచు ధర్మ

ఆ॥వె॥ నందనాదిశిష్యబృందము స్థూల సూ
క్ష్మ చల నిశ్చలాదికముల నొప్పు
లక్ష్యములను బాణలాఘవంబునఁద్రుంచి
మించి రచటిజనులు మేలనంగ ౩౪.

ఆ॥వె॥ ఖడ్గముద్గరాది కఠినాయుధ పరిశ్ర
మంబుఁజూపి రద్భుతంబుగాను
వాజివారణాది వాహనచర్యచే
గొంద అమిత ముదముఁ గొల్పిరంత ౩౫.

తే॥గీ॥ సాలకుజములఁ బూనిన సామజముల
బలె సుయోధన భీము లుద్భట భయంక
రావహంబగు గదలచే నాక్షణమున
రంగ భూమినిఁజేరిరి రహిఁదలిర్ప. ౩౬.

తే॥గీ॥ వివిధగతులను గదలను వీచి వీచి
యొకనిపైఁబడ నొకఁడు దా నుద్యమించి
కినుక హుమ్మని కీడెంచి చెనకఁబూన
ద్రోణసూనుండు వారించెః దొలఁగుఁడనుచు. ౩౭.

చం॥ గురుచరణాంబుజాతములకున్ నతిఁజేసిన కారణంబునన్
శిరము పవిత్రమయ్యెనను శిష్యుఁడు పార్థుఁడు ద్రోణు నానతిన్
శిరమునఁబూని రంగమునుఁజేరెను బాణవితాన యుక్తుఁడై
ధరణిపులెల్లరున్ గనుచు దద్దయు విస్మయ మందుచుండఁగన్ ౩౮.

తే॥గీ॥ వ్యాడ తిమిరార్క ఘనధర వహ్ని తార్క్ష్య
హస్తి కేసరి ముఖ దైవతాస్త్ర జాత
ముల పరిశ్రమ నైపుణి వెలయఁ జూపె
సంసదులు మెచ్చి తలయూఁచి సంస్తుతింప. ౩౯.

తే॥గీ॥ సింహ సంహననత్వముఁ జెలఁగుచుండ
సింహనాదము దశదిశల్ చెంగలింప
రంగ సద్మముఁ జేరి యా రవిసుతుండు
చాపవిద్యాధికతఁ జూపె సంసదులకు. ౪౦.

తే॥గీ॥ శస్త్ర సంపదఁ గనిన యా సభ్యులెల్ల
విస్మయంబందఁ బార్థుని క్రీడ కూడె.
నాసుయోధనుఁడును వాని యనుజతతియుఁ
దానిఁ గని మోదమంది రనూనముగను. ౪౧.

మ॥ నరుఁడే పాటి నరుండు నాకుఁ? గనఁబూనన్ ద్వంద్వయుద్ధంబునన్
స్థిరుఁడై నిల్చి మదీయసత్త్వమును వాసిన్ జూడ నిండంచు భా
స్కరసూనుం డురు గర్వయుక్తుఁడయి పల్కెన్ ధార్తరాష్ట్రుల్ మదిన్
హరుసంబందుచు వీఁడు మాకు సుహృదుండౌనంచు నుప్పొంగినన్ ౪౨.

చ॥ నరుఁడరుణాననుండగుచు నాగము మాడ్కిని నిశ్వసించి యా
యరుణతనూజుఁ జూచి నిశితాశుగము ల్వడి నెత్తి పల్కె నీ
ధర స్వపరాంతరంబులనుఁ దాఁ గనఁజాలక ప్రల్లదంబు లే
నరుఁడు వచించు వానిగతి నాశరమొందఁగ నిచ్చు నీకనన్ ౪౩.

తే॥గీ॥ ఆహవంబున నిల్వరా యడుగుఁ ద్రొక్కి
పార్థ! యదె నీదు శిరమును పద్మమిపుడె
యిదిగొ నాశరమునఁ ద్రుంచి యీ గ్రహాధి
దేవతార్చనఁ గావింతు ధీరవృత్తి. ౪౪.

చ॥ కని కృపుఁడడ్డమై నిలిచి, కర్ణ! దురుక్తులుచాలు; సూతుఁడై
జననమునొందు నీకెటుల క్షత్రియవారిధి చంద్రుఁడైన యీ
యనఘుని పూరువంశజుని యంగముఁదాకఁగనౌను? మానుమా
చన దిటు లంతరంబెఱుఁగఁ జాలక పల్కుట నిందనీయమౌ ౪౫

క॥ అని కృపుఁడాడిన మాటలు
విని కర్ణుఁడు శిరమువంచె వ్రీడాయుక్తుం
డును బోలె నంత దుర్యో
ధనుఁడా కృపుఁజూచి పలికెఁ దగదిది యనుచున్ ౪౬

తే॥గీ॥ విప్రపత్రితయంబున విస్తృతౌజ
సుల జనన మూల మెన్నఁగవలదు; నదుల
యతుల మూలములంబలె నర్థమగునె
శూరుఁడగు వాని జననంబుఁ జూడనెందు? ౪౭

సీ॥ స్తంభోద్భవుఁడు పురాతన పురుషుఁడు గాడె
వానిజన్మము నెంచు వారుగలరె?
మును క్రౌంచ వింధ్యాగముల మథించినవారి
బలె శరకుంభసంభవులు మీరు
నీద్రోణులును గారె? యిదియెన్నఁగా నౌనె?
గుణమున మనుజుఁడు గణన కెక్కుఁ
గాని జన్మంబునఁగానేర్చునే? పెద్ద
ఘనులు మీరిది యెఱుంగనిదే? యనుచు

తే॥గీ॥ నర్కతనయుని సింహాసనాధిపతిగఁ
జేయుదును నేసటంచని శీఘ్రముగను
వానినొక పీఠమునునుంచి వారిధార
నభిషవమొనర్చె నంగరాజ్యమున కపుడు. ౪౮

కం॥ రవిసుతుఁడు రాజ్యమును, గౌ
రవు లినసుతు సఖ్యమంది రాజిల్లుచుఁ బాం
డవులను నెన్నక వారికి
నవమానముఁ జేయఁదొడఁగి రదనున నలుకన్ ౪౯.

తే॥గీ॥ అస్త్రజలరాశి పారగులైన రాజ
తనయులనుఁజూచి ద్రోణుఁడు, దక్షులగుచు
ద్రుపదరాజును జెరఁబట్టి యిపుడె యిడుడు
గురుల గురుదక్షిణ యటంచుఁ గూర్మిఁగోరె. ౫౦.

ఉ॥ ఆ వచనంబునున్ శిరసునందు శిరస్త్రములాగు నుంచి యా
భూవిభునందనుల్ పటహఘోరనినాదము దిక్తటంబులన్
మ్రోపుచు మాఱుమ్రోతలిడ మూకల కేకలు నింగినిండఁగా
గావచకాది యోధులనుఁ గ్రాలఁగఁజుట్టిరి వైరిదేశమున్ ౫౧.

చం॥ కలశజచోదికంబయిన కౌరవసేన సపత్నపత్తనం
బలవడ ముట్టిచుట్టెఁ; బృషదశ్వుని ప్రేరితమై వలాహకం
బులు వడి మేరుమేఖలను ముట్టడి వేయఁగఁజుట్టు లాగునన్
జలమున లగ్గపన్ దిమురసాగెను లగ్గుగ సైన్యమంతయున్ ౫౨.

చం॥ ద్రుపదుఁడు కౌరవద్విరద దుర్భరనాదము విన్చు కంధరం
బపరిమితాగ్రహంబునను నాకటిచే పడు సింగమట్లు వి
ష్టప మద్రువన్ ఘనస్వనము చాడ్పున నార్చుచు నిర్గమించెఁ దా
స్వపురిని యోధులున్ బలము వారక చేరఁగవచ్చి రప్పుడున్ ౫౩.

తే॥గీ॥ పార్షదులకును కౌరవబలమునకును
జరుగు రణమొప్పె సజ్జన స్తవ్యమగుచు
తగెను పార్థునిశౌర్యము న్నిగమమునకుఁ
దద్రణంబును ప్రణవమై ధాత్రిలోన, ౫౪.

క॥ ద్రుపదుఁడు గౌరవశతమును
దపియింపఁ జేయఁ గ్రీడి తడయక చని యా
రిపుసైన్యముఁ జెండాడెను
నృపునిఁ దేహంబు గాడ నేయుచు వడిగన్. ౫౫

మ॥ విరథున్ జేసి శరంబులన్ దఱిగినన్ వేఱొద్దియున్ దోపకా
దురమున్ బాయుచుఁ బాఱఁగాంచెడి గురుద్రోహిం బ్రదీప్తాస్త్రుఁడై నా
నరుఁ డుద్దండకృపాణహస్తుఁడగుచున్ వ్యాఘ్రంబు నా చంద్రుఁ బ్రభ
కరలోలంబగు జిహ్వచే నదుముచున్ గాఱించు చందంబునన్ ౫౬

కం॥ కౌరవయుతుఁడై నరుఁడా
ఘోరమతునిఁ దెచ్చి గురుని ముందలనిడియె, నా
ధారణిపతి తలవంచఁగ
నారాజును జూచి నవ్వి యాచార్యుఁడనెన్. ౫౭

కం॥ జలసక్తమగుచు మిత్రుని
చెలిమినిఁ బెంపొంది విడవఁ జెలి తేజమునున్
గలయఁగ నోపదు ద్రుపదం
బిల నను వాక్యం బదెట్టు వృథయగును? సఖా! ౫౮

తే॥గీ॥ మానవంతుఁడవై నాదు మానవేంద్ర!
మాన్యవరుఁడైన ద్విజు నవమానపఱచి
తత్ఫలం బిపు డీవు నాతనికి శిష్యు
లైన వీరలచేఁ గంటి వర్షమిద్ది. ౫౯

చ॥ ధరణిని నర్ధభాగమును దప్పక యిచ్చితి వల్లనాఁడు, భూ
సురునకు రాజ్యభోగములు సొంపను నే? నినుఁబోలు ధారణీ
శ్వరునకు మిత్రుఁడై మనుట చాలదె శాశ్వతసఖ్యమూని యీ
శ్వరుఁడు కుబేరునిన్ గనెడిచాడ్పున? మేలగుఁబొమ్మ మిత్రమా! ౬౦

మ॥ అనుచున్ సోమకునాదరించి యిఁకఁ బోవమ్మా మిత్రమా! యంచుము
క్తునిఁ జేయించెను ద్రోణుఁ డంత విభుఁడున్ దుఃఖాబ్ధిలో మున్గుచున్
ఘనుఁడా పార్థుని కార్యమిద్ది యనుచున్ గార్యంబు చేదప్పె నం
చును నాహా! యవమానమిద్ది యనుచున్ సొంపేది చేరె న్బురిన్ ౬౧.

తే॥గీ॥ ఆత్మరిపుద్రోణుఁ జంపెడు నాత్మజుండు
ఫల్గునునిఁ బ్రీతునిఁగఁ జేయు ప్రమదతనయ
కలుగ నొక యాగ మొనరింపఁదలఁచి ఋష్య
శృంగసమయాజకునిఁ గోరెఁ జిత్తమందు. ౬౨.

తే॥గీ॥ జాహ్నవీతటమందు ద్విజన్మవరుని
యాజుఁడనువానిఁ గని మ్రొక్కె నవని విభుఁడు
తనయభీష్టంబుఁ దెలిపి గోధనము నొసఁగి
ముదముఁ గూర్పఁగ బూన నామునివరుండు, ౬౩.

కం॥ తన యనుజుని సాహాయ్యము
గని నృపవరు చేతఁ బుత్రగర్దనయాగం
బును జేయించె యథావిధి
ఘనుఁడా యాజుండు జనులు గని మోదింపన్. ౬౪.

కం॥ యజనాంతమున హవిస్సును
భుజియింపన్ రమ్మటంచు భూరిహితమునన్
యజమాన గేహినిని నా
ద్విజవరుఁడున్ బిలిచె రాజ్ఞి భీతిని దడసెన్. ౬౫.

కం॥ తడవోర్వక యా యాజుఁడు
కడుకినుకన్ బూని యెంత కాలంబయ్యెన్
జడజాక్షీ! రావైతివి
యిడి యెద నీ హవ్య మగ్ని కిపుడని ప్రేల్చెన్. ౬౬.

తే॥గీ॥ కనకగిరి నుద్భవించు వికర్తుని బలె
జాతవేదుని జ్వాలల జననమొంది
నట్టి కొమరునిఁ గాంచిరి యవనిజనులు
వికచపంకజ నయనులై విస్మయముగ. ౬౭

తే॥గీ॥ కవచకుండల కేయూర కార్ముకాది
సహజసంపదచే నొప్పి మిహిరుమాడ్కి
రథమునందున్న పుత్రుని రాజు చూచి
కార్చెఁ బ్రమదాశ్రుపులచాలు కాలువలుగ. ౬౮

ఉ॥ లౌకిక శంఖతూర్యతుములస్వన మాకసమంటి నిండ నా
ప్రాకటకీర్తి కాముఁడల బాలుఁడు సోముఁగూడెః షణ్ముఖుం
డా కటకంతుఁ జెందినటులయ్యెను; బిమ్మటఁ బట్టణంబు సు
శ్రీకరమౌ విధంబునను జేరిరి, వార్తయుఁ జేరె లోకముల్. ౬౯

తే॥గీ॥ విప్రవరుచేత సవనహవిస్సు మరల
వేల్పఁబడఁబుట్టె నా జాతవేదశిఖలఁ
గన్యకామణిః రక్తపంకజవనంబు
నందుఁ బుట్టిన లక్ష్మియో యనఁగ వెలసె. ౭౦

తే॥గీ॥ అర్జున వికాసమానయౌ యతివవలన
నగును దుర్గర్వులగు క్షత్రియాంతకంబు.
ప్రావృషంబున నూతనపద్మకాన
నంబుపగిదిని యనిపల్కె నభము వడిగ. ౭౧

కం॥ అనలునివలన న్బుట్టిన
దనయను దనయునినిఁ గనుచు ధరణీశుఁడు పొం
దెను ముద మర్జుని కతమునఁ
గనఁడయ్యెను భీతి ద్రోణుకతమున నెపుడున్. ౭౨

తే॥గీ॥ చేరవచ్చిన శిష్యుఁడు వైరియయిన
సతని సోమకసుతుని సర్వాస్త్రవిదునిఁ
జేసి పంపెను ద్రోణుఁడు; జీవితమున
కంటె సత్కీర్తి కీర్తినిఁ గను ప్రియముగ. ౭౩.

తే॥గీ॥ యౌవ రాజ్యాధిపదవికి నా యుధిష్ఠి
రుని నొనర్చిన నంధుఁడౌ తనకు నయన
ములుగ నుండు నటంచని తలఁచె; నదియుఁ
దెలిసి దుర్యోధనుఁడు వచ్చెఁ దీవ్రముగను. ౭౪.

ఉ॥ నీతి విచార ..ండను వినీతుఁడునై త్రిజగంబులందుఁ బ్ర
ఖ్యాతినిఁ గన్న ధర్మజునిఁ గాంచి సుయోధనుఁడో పఁడయ్యె వి
ఖ్యాతినిఁ గన్న పూరుషునిఁ గాంచిన జ్ఞాతుల మానసంబునుక్
భూతలమందుఁ బావకుఁడు భూరిగఁ గాల్చుట నైజమేక దా? ౭౫.

సీ॥ తాత నే నొకయుపంతము వింటి! నిప్పుడ
ధర్మసూనుని నీవు తగునటంచు
యువరాజునిఁగఁ జేయ నుద్యమించితివని
నిజమగునదియేని నీతి కాదు.

చైత్ర పికధ్వని సామ్యమౌ మధురతఁ
గలిగిన వాక్కుల వెలయువాఁడు
ధర్మసూనుండని ధారుణిజనులెల్ల
నేకమై నుతియింతు రతిశయముగ.

తే॥గీ॥ యౌవరాజ్యము వాఁడిపు డందెనేని
నెల్లరును మేము జచ్చుట దృఢము గాదె?
అట్టి యాపద మమ్ముల నంటనకులఁ
గాచునది నీదు భారము గాదె? తండ్రి! ౭౬.

చ॥ అనిన సుయోధను న్గనుచు నంబికసూనుఁడు పల్కెఁ బుత్ర! నీ
మనమునుఁగంటి నిట్టిపతి మాయు రే! చాలును. పాండునట్లు నా
తనయముఁగూర్చు వాఁడు వినయాన్వితుఁడెల్లరు నాదరించు వాఁ
డనఘుఁడు బంధుమిత్రుఁడగు నాఘును దూఱుటఁ జాలు దుర్మతీ! ౭౭.

సీ॥ దుర్యోధనా! యిట్టిదుర్బుద్ధి తగదురా!
పాండవులనుఁగూడి యుండు టుచిత
మగునుర యని తెల్ప నాసుయోధనుఁడనెఁ
దాత! నీవచనంబు తగదు వినుము
సురనదీసూనుండు గురుఁడుఁదత్పుత్రుండుఁ
దన్మాతులుండును ధర్మమెఱిఁగి
హితులగుదురు నాకు నిటఁ బృథాసుతులేరు
లేరేనిఁగావున వారణావ

తే॥గీ॥ తకినిఁ బంపుము వారినిఁ దీవ్రముగను
నిచటవారున్న జనులకు హితులగుదురు
వేరుసాగుచుఁ బెఱిగిన పెద్దచెట్టు
నెటులవశమగు భేదింప? నిదియ హితము, ౭౮.

క॥ కుంతీనందను లచ్చట
సంతసముననుందు, రిచట జనకా! నీకున్
సంతసముగ నేనుండుదు
నింతటితోఁ గలఁతలణఁగు నిదిహితము గదా? ౭౯.

మం॥ తనయుండీగతి నాడు మాటలకుఁ జింతన్జెంది హా! హా! యటం
చని దుష్టాత్మకుఁడయ్యె నాత్మజుఁడయో న్యాయంబుగాదీ విధం
బని కుంభిక్షుభిత హ్రదోదకము సామ్యంబైన చిత్తంబునన్
గనలేడయ్యెను స్వచ్ఛతన్ విభుఁడు కానన్ మౌనముద్రుండయెన్ ౮౦.

తే॥గీ॥ పెద్దకాలంబు యోజించి పిదప ధర్మ
తనయునింజూచి పలికె నాధరణివిభుఁడు
వారణావతికినిఁ బొమ్మ వత్స! యచట
శంకరోత్సవ మగు నది శంకరమ్ము. ౬౧

తే॥గీ॥ రాజభవనంబు నచట నేరమణ మీఱఁ
జేయుదును నీకు వసతికి, సేవకులను
గూర్తునీకును భ్రాతృలఁగూడి యచట
నధివసనముగాఁగల యవని నేలు. ౬౨

చ॥ అని ధృతరాష్ట్రుఁడాడఁగఁ దదాశయముల్గని ధీరవర్యుఁడా
ఘనుని పదాంబుజంబులనుఁ గైకొని మ్రొక్కి తదీయశాసనం
బును శిరసావహించి గురుముఖ్యులకున్నతులాచరించి తాఁ
జనియెను వారణావతికిఁ జయ్యనఁదమ్ములుఁ దల్లిఁదోడుగన్ ౬౩

ఉ॥ అంతకుమున్న కౌరవుని యానతిఁబూనుచు నప్పురంబునన్
వింతగు జాతుషంబయిన వీటినిఁగట్టి తదాలయంబునన్
గుంతి కుమారులుండ వధకున్గుతిఁ జేయఁగఁ గాచియుండె నా
హాంత పురోచనుండయొ! నిశాంతముఁజేరిన వ్యాళమున్బలెన్. ౬౪

తే॥గీ॥ పౌరలోచన శశియయి పరఁగుధర్మ
తనయుఁడాపురిఁ జేరిన తక్షణంబ
నతని సరసకుఁజని నతులాచరించి
మందిరంబున దించె నమాత్యుఁడపుడు. ౬౫

కం॥ దారుణ విషవహ్నులచే
మారణకృత్యంబు సలుపు మంత్రి దురాత్ముం
డారయుఁడని విదురుని చే
గోరంబడి యుండిరచటఁ గొంకుచు మదిలోన్ ౬౬

ఉ॥ ఆపదవాని నుండి యగునంచని శంకనుబూని పంచకుం
డేపగిదిన్ బదార్థముల నిచ్చిన వానిఁబరీక్షలేక తా
మోపరు కట్టఁబూయఁదిన, నోర్చిరి మైనను వానిసంగతిన్
భూపతి యాజ్ఞఁబూని యిటుపోయెను గొన్నిదినంబులచ్చటన్ ౮౭.

క॥ మృగయా విహారమిష చే
బగలెల్లను వనులనుండి భవనంబునఁ బ
న్నగమున్న భంగి రాత్రులు
దిగులున నిర్నిద్రమైరి దేవతలబలెన్. ౮౮.

ఆ॥వె॥ మంత్రి సుప్తుఁడగుచు మందిరంబుననుండ
నిప్పుబెట్టి విమరనిర్మితమగు
బిలమునుండి వెడలె భీముఁడు తల్లితో
భ్రాతృవరులతోడ భద్రముగను. ౮౯.

తే॥గీ॥ అలధనంజయ విద్వేషియైన ఖలుని
బిలుకుమార్చెదనన బహుభీకరముగ
నట్టహాసంబు సేయుచు నలుకఁబూని
యార్చుచున్నాఁడొ యన నొప్పె ననలుఁడపుడు. ౯౦.

తే॥గీ॥ కుంతికినిఁగూర్చు దాసియై మంతనమున
మంత్రికిని లొగ్గి విషగర్భ తంత్రఫలము
నామె కందించు గ్రూరాత్మురాలు పంచఁ
బంచసుతయుతయై వహ్నిఁబంచతఁగనె. ౯౧.

చ॥ ఉదయమున న్పురంబునను నున్నజను ల్గుమిగూడివచ్చి బూ
డిదయయి యున్నయాలయము డీల్వడి కాంచుచు ద్వారమందునన్
సుదతినిఁ బుత్రపంచకముఁజూచుచుఁ గుంతియు నామెనందనుల్
వదలిరి ప్రాణవాయువులు వహ్నినటంచని యేడ్చిరెంతయున్ ౯౨.

కం॥ వినిరివ్వార్తయుఁ గరిపుర
జనులెల్లరు వినినయపుడె జాతుషగృహమున్
మునుగాల్చిన దహనుఁడు గా
ల్చెను గద ఘనముగను వారి చిత్తమునంతన్. ౯౩.

ఉ॥ పాండవ నాశనంబువిని పారములేని ముదబ్ధిమగ్నుఁడై
యుండియుఁ గౌరవుండు వెలినూర్పుచు నశ్రులుగార్చుచుండె, మా
ర్తాండుని చే బహిర్జలను తాపమునొందియు శీతలంబు లో
నుండు హ్రదంబుమాడ్కి నహాహా యని పౌరులు తల్లడిల్లఁగన్ ౯౪

క॥ బిలముఖము నుండి వెడలిన
బలిభీముఁడు మాతృభ్రాతృవర సహితుండై
బలసిన మదగజముంబలె
వెలసెను వనతలమునందు విగతభయుండై. ౯౫.

ఆ॥వె॥ అంసబాహు యుగళ మందున్న వారిని
గమనవేగ కారణమున విహ్వ
లాంగులగుచు సుప్తులగు పాండవుల నొక
కొలనువద్ద దించి కొలుచుచుండె. ౯౬.

కం॥ వనకంటకములఁ దొలఁగిం
పను భీమునిఁ బ్రేచుపనికి వనదేవతయో
యననొప్పు రూపశాలిని
వనితయొకతె వాయుసుతుని వద్దకు వచ్చెన్. ౯౭.

సీ॥ దంతకాంతిని నిశాతమమెల్ల విదళించి
భీముని సరసను భీతివదలి
నిలిచి వచించెను జెలువంపుఁబలుకుల
నీవెవండవు మఱి నిద్రనొంది

యిట పరుండిన ఘనులెవ్వ రీ దారుణ
విపినతలంబున విడియుకార
ణంబేమి యిచట హిడింబుఁడన్ గ్రవ్యాదుఁ
డుండును నరగంధ మూరఁగాంచి

తే॥గీ॥ వానిచెలియలు నగు నన్ను వాఁడు బంపెఁ
బట్టి తెమ్మని మిమ్ముల వచ్చినేను
నీదురూపముఁగని మెచ్చి నిలిచి యిటుల
మానవశరీరమునుఁ దాల్చినాను నిజము. ౯౮.

చ॥ మదనవికాసభాసుఁడగు మాధవుఁడల్లనవచ్చి కాననం
బదనునఁజేర వీరుధమునందు జనించును రాగపల్లవం
బదియెటు లట్లు మాధవుని యాకృతిఁగాంచిన నీవు కాననం
బు దయనుఁజేర నాకిదిగో పుట్టెను పల్లవరాగ మిత్తఱిన్ ౯౯.

క॥ దారుణ శరీరము న్విడి
యీరూపముదాల్చి యెలమి నిటుచేరితి నా
శారదఘుని శాదము విడి
వారిధినిన్ గోరిచేరు వడువునఁ గనుమా. ౧౦౦.

ఉ॥ ఆ పురుషాదపుంగవుఁ డహంకృతి రోషణభీషణుండునై
దాపునవచ్చి పైఁబడును దాళితిమేనిట గాన నన్ను నీ
ప్రాపునఁజేర్తువేని నినుభర్తఁగనమ్ముచు నభ్రమార్గమం
దేపున నిన్నుఁగూడి యిపుడేగెద మేలొనఁగూడు మాకనన్ ౧౦౧.

కం॥ అవివాహ షుంగఘుండయి
యువిదా! నా యగ్రజన్ముఁడుండఁగ నాకె
ట్లువును నినుఁదారఁజేయఁగ
నవుఁగద పరివేత్తృభావ మవనిని నాకున్. ౧౦౨.

క॥ విజనక్షితి నీతల్లిని
భజియింపక భ్రాతృవరుల భావింపక యీ
కుజనుని భయమునఁ బాఱినఁ
త్రిజగమున నన్నుఁ జూచి ధీరులు నగరే? ౧౦౩.

క॥ పరభయమున విక్లబుఁడౌ
పురుషుని నేతరుణిమైనఁ బ్రోచెనె యెచటన్?
దురమునఁగను నీదు సహో
దరు నెదిరిన భీముబలముఁ దన్వీ! యిపుడున్. ౧౦౪.

తే॥గీ॥ అగ్నికణములు వర్షించు నక్షియుగము
భీషణ భ్రుకుటులుగల భీకరాన
నంబు సృక్కములను లేహనంబుఁ జేయు
రసనయును గల్గివచ్చెను రాక్షసుండు. ౧౦౫.

క॥ నరరక్తకాముకవు; ఛీ
నరకాముకివగుచు నుంట న్యాయమె? రాసీ!
ధరసేవు బహిష్కృతగా
నరుగుమ యని భగినిఁ దిట్టె యనిలజుఁ జూచెన్. ౧౦౬.

కం॥ వరియింపనేల యసురను
నరుత నియుద్ధమున నిలిచి యమరాంగనతో
స్మరకేళి జల్పుమా యని
గుహభీకరుఁడగుచుఁ దాఁకెఁగుడుసుఁగ భీమున్. ౧౦౭.

తే॥గీ॥ ఆహవంబున జయకాంక్షులగుచు క్ష్వేళ
నాదమొసరింప వనమెల్ల నాదుగొనియె
కుంతి లేచెను కొడుకులఁ గూడి; సింహ
గేహిని కిశోరములఁ గూడి కెరలినట్లు, ౧౦౮.

తే॥గీ॥ ఆకృతినిఁగొన్న జయలక్ష్మి యరుత నిలిచి
యున్నదో యన నొప్పిన యువిద నటుల
నసురు నెదిరించి యుద్ధమునందుఁ బోరు
పవనసూనునిఁగనిరి యాపాండుసుతులు. ౧౦౯

ఆ॥వె॥ కులిశపాతకఠినములగు ముష్టులచేతఁ
బీవఁగోరు బాహుపీడనముల
నసురుఁగొట్టి చంపె ననిల సూనుం డాది
పురుషుఁ డెలమి మధుని బోలె నపుడు. ౧౧౦

క॥ తెలతెలవాఱఁగ ఖగకుల
ములు చైత్యాని రక్తమాన ముదమంది కుజం
బులను త్యజించెను దమ్ముఁ
గొలిచిన నిద్రనుఁద్యజించెఁ గొమరారు చవిన్. ౧౧౧

కం॥ భానుఁడు భీముని మాడ్కిని
బూని తమోమయుని దానవునిఁదుంటలుగా
దానమొనరించి లోకుల
మానసకమలములఁగూర్చె మహితముదంబున్. ౧౧౨

సీ॥ మదనార్తిఁగుందుచు ముదిత హిడింబి యా
యనిలసూనునిఁ గోరె ననుచు జనని
వినిచిన ధర్మజుఁ డనిలజుఁబిలిచి యీ
మధురరూపనుగొని మనువు నీవు
ప్రసవాంతమగుఁ దాక పొసఁగదిందే నింక
యని యొడంబఱిచిన నతిముదంబు
నొంది యాసుందరి పొందెను భీమునిఁ
గందర్పకేళినిఁ గాలమెఱిఁగి.

గీ॥ తావులను నొప్పు కానన స్థానములను
రత్నమయమగు చిత్రధరాధరముల
వలయుగతులను రమియించి రెలమివారు
మును పురూరవుఁ డూర్వసి నెనసి నట్టుల. ౧౧౩.

ఆ॥ వె॥ శక్రశస్త్రపతన సహనమౌ వక్షంబుఁ
గల ఘటోత్కచుండు గలిగె వారి
కాదిహోత్రివలన నవనికి నరకాసు
రుండు పుట్టినటుల రోషమూర్తి. ౧౧౪.

కం॥ జనియించినపుడె యభివృ
ద్ధిని గన్నశరీరమటుల తీరినమీసల్
ఘనదంష్ట్రిలుగల సూనుఁడు
జనకునియానతిని జనిమె జననీయుతుఁడై. ౧౧౫.

కం॥ భూసురుల వేసముంగొని
భాసురముగ వేత్రకీయ్య పట్టణమందున్
వాసముఁజేసిరి పాండవు
లాసరసన్ దమకుబిక్ష మాధారముగన్. ౧౧౬.

కం॥ ఒకదిన మొక విప్రాంగన
వికలత దయితాంగమందు విన్నఁబడుచుఁ బు
త్రకులఁగని యశ్రులొలుకుచు
నకటా! యని యేడ్వఁగుంతి యడిగెఁ గతంబున్. ౧౧౭.

క॥ అడిగిన నా విప్రాంగన
తడఁబడుచున్ బలికె సతిరో! దానవుఁడు బకుం
డడవిని నీప్రాంత్యంబున
గడు దుడుకులు చేయుచుండెఁ గద యిప్పురికిన్. ౧౧౮.

కం॥ చలమునఁ బట్టిఁజనులను
బలిమిన్ బట్టుచును దినుచు బాధింపఁగ బె
ద్దలు వాని వేఁడికొనుచును
బలిగా నొక్కొకని దినముఁ బంపుమరుగదా. ౧౧౯.

కం॥ ఆ కట్టడ కనుమతుఁడగు
నా కట్టడి బకుఁడు జనుల నాహారముగాఁ
జేకొను దినమొకరుని హా!
యా కష్టదినంబుఁ బ్రాప్తమయె మాకిపుడున్. ౧౨౦.

ఆ॥వె॥ భుజబలుండు దప్పఁబుడమి నా కుజనుని
పొడవునడఁప నగునె బొందితోడ?
విగతభాగధేయులగు మాకుఁగోణపు
భాగధేయులయెడి బ్రాప్తిఁగలిగె. ౧౨౧.

చం॥ తనయుఁడొకండు మాకుఁగులతంతువుగా మనియుండఁబోలదే?
తనయయొ యన్యవిత్తయగు దానినిఁ బంపఁగరాదుగాదె? భ
ర్తను వదలంగలేనుభువి, దారను నన్ను విడంగనోపఁడీ
ఘనుఁడగుభర్త; చింతకును గారణమిద్దియుఁగాదె? కలిరో! ౧౨౨.

కం॥ ఇతరుని విలువకుఁ గొనుటకు
గతిగానము విత్తమెచటఁ గావున తల్లీ!
వెతఁగుందు వారమనఁబృథ
కుతిలపడుచు నామెతోడఁ గొంకకపలికెన్. ౧౨౩.

కం॥ బలియొకఁడునాకుఁ బుత్రుఁడు
గలఁడమ్మా మాంత్రికుండు ఘనదానవులన్
గెలిచినవాఁడటు గావున
బలిగా నర్పింప వాఁడు బకునిన్ జేల్చున్. ౧౨౪.

కం॥ ఆదంపతుల రుదగ్రుల
కాదని నుండక్కరంబు నశించెను" యిడిమొక్
స్వాదుహిత వాక్యసరణిని
నాదేశవిధానవిధి దయామతి పృథతాక్. ౧౫౬

క॥ ఆమాటలు విని దంపతు
లామోదమునంది పొగడి రతివిస్మయులై
భీముండు మాతృశాసన
మోముఁగ నుద్యుక్తుఁడయ్యె నుత్సాహమునన్ ౧౫౭

తం॥ ఘోరహిడింబ శరీరము
జేరిన భుజవిక్రమార్థ్యుఁ జేరుచు భ్రాతల్
భూరిగఁబొగడిరి పౌరులు
వారక యిడసాగి రన్న పానాదులునున్. ౧౫౮

తే॥గీ॥ రక్తమాల్యాంగరాగ వస్త్రములతోడఁ
జౌర నయనోత్సవంబుగఁ బవనపుత్రుఁ
డోదనాదులతో నిండి యుక్తధుర్య
ములునుగల బండినెక్కుచుఁ బోయె వనికి. ౧౫౯

ఆ॥వె॥ నరకరంకరాశి గిరులఁ బోలుచునుండు
కంక కాక జంబుకములు వ్రాలు
ఝిల్లికారవంబు ఝల్లని మోగెడు
వనము జేరెఁ బవన తనయుఁడపుడు. ౧౬౦

కం॥ అదానవు శవమంటిన
మీదట భుజియింపనగునె మృష్టాన్నంబుల్?
గాదన కిపు డేఁ దినిమెద
నోదనమని కుతుకవసాగె నుత్సాహమునన్. ౧౬౧

క॥ అశనముఁ దినుచు న్భీముఁడు
దిశలెల్లను నద్రువఁబండ్లు దీటుచు నార్చెన్
పిశితాశనుఁడవు డాగ్రహా
వశుఁడై గిరి గుహాను వెడలి వచ్చెను గినుకన్. ౧౩౨.

క॥ కినిసిన దనుజుఁడు ముష్టిని
ననిలజు పార్శ్వములఁ గొట్ట నన్నకబళముల్
జనె నొక్కొకటిగ జారుచు
గనె నుదరస్థాన మయుతగజసత్వునెడన్ ౧౩౩.

క॥ అంతికమున దానవుఁగని
యింతైనను భయములేక యితరాన్నమునున్
సంతసమునఁదినె; సింహము
చెంత సృగాలమునుఁ జూచి చెందునె భీతిన్? ౧౩౪.

క॥ బలినంతయు భుజియింపుము
చలనమువలదోరి! యెచటఁజనునది? నీలో
నిలుచును! నిను నేమ్రింగిన
బలియున్ననుఁ జేరుఁగాదె పరిపూర్ణముగన్? ౧౩౫.

క॥ ఆమానవాము మాటలు
భీముఁడు విని యార్చినగుచు విగతభయుండై
యేమనక మిగతబలిఁదిని
నేమంబున నుదరమంత నిమురుచుఁ బలికెన్ ౧౩౬.

ఉ॥ ఓరి! నృశంస! మానవవధోర్జితశౌర్యము నీవసుంధరన్
భూరిగఁగల్గు నీకనుచు భూజనులాడఁగవిన్చు, నిన్ననేఁ
జేరఁగవచ్చి నాడ నిదిసిద్ధము విక్రముఁడైతివేని నీ
ఘోరత నీ హిడింబక నిషూదను ముందటఁజూపుమంచనన్ ౧౩౭

కం॥ ఆమాటలు విని యోపక
యామానవవైరి సాలచుట్టైతివిచి యా
భీమునిపైఁ ద్రోయఁగ నది
సామీరికరంబునందు సాయకమయ్యెన్. ౧౩౮.

ఉ॥ తాల తమాలసాలక వితానమునంతయు వ్యర్థమయ్యె నా
భీల తమోపలంబులును వీడ్వడెఁ బోరున దానవుండు దా
సోలుచు ద్వంద్వయుద్ధమున సొంపఱియుండుటఁ జూచి భీముఁడా
దూఘుని కాళ్లువట్టి వడిగూల్చెను ద్రిప్పుచు వైచె భూస్థలిన్. ౧౩౯.

కం॥ గళపీడనచేఁ జచ్చిన
ఖలుని న్వడిఁ బట్టి యీడ్చి గ్రామాంతికమౌ
తలమునవిడె, మృగమును హరి
చలమున గుహఁ జేర్చునట్టి చందంబునన్. ౧౪౦.

కం॥ వచ్చిన భీమునకును ద్విజు
లిచ్చిరి దీవెనలు కౌఁగిలిచ్చెను బృథయున్
మెచ్చిరి భ్రాతలు, ఖేచరు
లచ్చెరు వందుచును జూచి రాసత్త్వాఢ్యున్. ౧౪౧.

ఆ॥ వె॥ వజ్రపాతమగుచుఁ బడినపర్వతమును
బోలిపడిన కుణపభోజనుఁగని
భయము ముదమునంది భాగ్యమద్భుతమని
పురజనంబు పొగడెఁ బురుషవరుని. ౧౪౨.

కం॥ దానవనాశన కతమున
మానవులాపురిని స్వేచ్ఛమనిరి ముదమునన్
కాననఁగల వ్యాఘ్రునాశన
మైనన్ మృగకులము ముదము నంది మనుగతిన్. ౧౪౩.

ఆ॥వె॥ యజ్ఞసేన సుతకు నగు స్వయంవరమని
పథికులాడు వార్త పాండుసుతులు
వినుచు నచటికేగు వేడుక మదిఁబుట్ట
వేత్రకీయ పురము వెడలి రపుడు. ౧౪౪

ఆ॥వె॥ వ్యస్తవిశ్వనిగముఁడగు తపోధనుఁడును
భారతంబుఁజేసి భూరికీర్తి
నందినట్టి కవియు నర్ఘ్యంబునంమనఁ
బాండుసుతులఁ జూచి పలికెఁగూర్మి. ౧౪౫

సీ॥ జతుగృహంబుననుండి చావుకుఁదప్పితి
రని గురు ముఖమున వినుచుఁబార్ష
దుండు దానిప్పుడు దుహితస్వయంవర
మని చాటు మీరటు కరగు డెంచి
యాస్వయంవరఫల మనుభవింతురటంచు
లబ్ధనిశ్చయుఁడయి లాలితముగ
నుత్సవ మొనరించుచున్న వాఁడటుగాన
మార్గశ్రమను మీరు మఱవిరేలుఁ

గీ॥ బవలుఁబయనంబు సలుపుచుఁబట్టణంబు
జేరి దవధూమయోనిజఁజెలువఁగన్య
కావతంసనుఁ జేపట్టి యలరుఁడిప్పు
డనుచుఁ బలుకుచుఁబోయె నా యతివరుండు. ౧౪౬

తే॥గీ॥ అర్జున కరోల్ముకార్చిని నంధకార
మణఁగి యధ్వము గనిపింప నరిగి జాహ్న
వీతటంబునుఁ జేరిరి వీతభీతిఁ
బాండవేయులు గుంతితోఁ బయనమగుచు ౧౪౭

తే॥గీ॥ చానలనుఁ గూడి జలకేళి సల్పు చిత్ర
రథునిఁ గ్రొవ్వును రథమును రణమునందు
నర్జునుఁడు గాల్చ హతబలుఁడగుచు వాఁడు
బద్ధసఖుఁడయ్యె వారికి భద్రముగను. ౧౪౮

క॥ పిదపన్ బయనంబున నొక
యుదాత్త మహనీయు ధౌమ్యు నురుధర్మవిదున్
గుదురుగ గురునిఁగఁజేకొని
పదపడి వడిఁ జనిరి ద్రుపదపట్టణమునకున్. ౧౪౯

క॥ కురువరులు కులాలకమం
దిరమునఁదమతల్లినుంచి ద్విజవేషమునన్
వర కనకమంచికల భూ
వరులుండెడి రాజసభకు వచ్చిరి వేడ్కన్. ౧౫౦

ఆ॥వే॥ నృపతినయన భృంగ నీలాబ్జమాలమై
జెలులఁగూడియున్న చెలువఁజూచి
పాండవేయు లొకట-పరిఁబంచబాణుని
బాణపంచకమునఁ బడిరి బాధ. ౧౫౧

సీ॥ అంతకృష్ణస్వయమ్మనఁ దాస్వయంవరగృహ
మున నిల్చి యవనీశులను గుఱించి
దుర్నమచాపంబు, ద్యోమార్గమున వ్రేలి
యంత్రాంతరంబున నటులయిటుల
చలియించులక్ష్యంబు, సాయకంబునుఁజూపి
పలికె భూవరులనుఁ బాఱఁజూచి
యీ ధను వెత్తుచు నీసాయకంబున
గగనలోల శరవ్యమగల భుపినిఁ

గీ॥ బడఁగనేసిన నృపతి తాఁ బడయు నాదు
సోదరినిఁగాన నృపకుల సోములార
మీబలంబును నిప్పుడు మీఁదుపెట్టి
కఖిలమునుఁజూపి తత్ఫల మందుఁడీరు. ౧౫౭

—* శ్రీ *—

తృతీయాశ్వాసము.

క॥ అనిపలికి చెల్లెలిని(గని
వినుమా యిట(గూడినట్టి వీరవరుల నీ
జనపాలుర చరితంబును
వినిచెద సకలంబు నీకు వినవలతేనిన్. ౧.

మ॥ కనుమా కట్టెదుట(గానంబడెడి భూకాంతుండు దుర్యోధనుం
డను వా(డీతని భాగ్యమున్ననుచు విత్తాధీశు(డత్యల్పు(డే
నని లజ్జించి యుదీచియం దెచటనో యాశాంతమం దున్న వా(
డనయంబీ యభిమానమూర్తి కను నత్యాభోగసామ్రాజ్యముల్. ౨.

ఉ॥ మౌళి నిరూఢ రత్నమణిమానితులై వసుధాధురీణులై
గ్రాలుచు వాని పార్శ్వమున(గామిని! కానవె యున్న వారు, నా
గాళి యనంతపార్శ్వయుతమైన తెఱంగున, వానిసోదరుల్
మేలగు భూషణాదులను మేనున(బూనినవారు సుందరుల్, ౩.

తే॥గీ॥ అక్షవిద్యను శౌండు(డన్ ఖ్యాతి(గనిన
శకుని గాంధారనాథుని సరస(గనుము
అదిగో! యాచార్యపుత్రు(డు విదితయశు(డు
శౌర్యమందు(బినాకికిసము(డు గనవె ౪.

తే॥గీ॥ సహజకవచ శరీరుండు సత్త్వశాలి
యవని బాలార్కతుల్యు(డా యంగవిభు(డు
వాసికెక్కిన జీమూతవాహ శిబి ద
ధీచులను మించు దాతకాడే యతండు? ౫.

కం॥ హలమును గైకొని యిరుపా
యలుగా విభజించెననుచు యమున కనలి తా
వలగొని చుట్టెనొయిన దు
వ్వలువలు గల హాలిని శ్వేతవర్ణుని(గనుమా, ౬.

కం॥ ఎవఁడాసుర వృక్షముఁగొని
దివి శచి, నందనముబలెను, దీనతఁగనె నా
యపకార పురుషుఁడితఁడో
యువిదా! యదువంశమందు నుద్భవమయ్యెన్. ౭.

తే॥గీ॥ పుష్పసాయకజనన సంపూజ్యమైన
యదుకులంబున భోజవృష్ణ్యంధకాది
తతిని వెలిగెడు ఘనుడు సాత్యకియతండు
చంద్రుఁ డుడురాజిభాసిల్లు చందముననుఁ. ౮.

తే॥గీ॥ పదియు నెనిమిది మారులు పరిభవించె
హరిని పేఁడని శూరగుణానురక్త
యగు రమాదేవి, యభిముఖియయ్యె నెవని
కా జరాసంధుఁ డితఁడమ్మ యతివ! కనుమా. ౯.

తే॥గీ॥ ఇతఁడు ప్రాగ్జ్యోతిషపురంబు నేలు రాజు
రణమునందున నితని వారణము రిపుల
యాననాంబుజ వనమున యత్నముగను
డెంచుఁగద పీసిఁగాంచవే తెలివనీవు. ౧౦.

కం॥ చేదీశుఁడు శిశుపాలుఁడు
యాదవకులమణిని దృణముగాఁ గనునమ్మా
యీదొడ్డరాజుఁ గాంచుము
యాదరువని మద్రపతిని సర్చింతురిలన్. ౧౧.

కం॥ ఆహవమున రిపురాజుల
బాహాటోపంబు నేపబర్హిర్ముఖుఁడీ
మాహిష్మతీశు నీలుని
సాహాయ్యుఁడుగాఁ జరించు సతిరో! కనుమా. ౧౨.

మ॥ అతివా! యీధరణీశులున్ దమతి ననేకాన్యావనీశుల్ ఘనుల్
సతతోత్సాహమతిన్ ద్వదర్థమిటు నీసామీప్యమున్ జేరి రి
క్షితినాథాళిని నెవ్వఁడేనియును లక్ష్యభూతలక్ష్యంబు స
జ్జితచాపంబున వేయఁజాలు నతనిన్ జేకొమ్ము నీభర్తగన్ ౧౨.

కం॥ కనకాసనోప విష్టులు
ధను వెత్తన్వత్తరించు ధరణీపతు లా
యెను నా పాలికన్నెక
యనుచున్ మొదలేను జనెద ననసాగిరటన్. ౧౩.

క॥ ధరణీసుర మధ్యస్థిత
గురుధీరులఁ బాండుసుతుల గోపాలుఁడు సో
దరునకుఁ జూపుచు యాదవ
వరులను ధను వెత్త నరుగవలదని పలికెన్. ౧౪.

క॥ గిరిరాజ సారమగు నా
శరాసనము గొందఱెత్తఁ జాలక చని రా
ధరణీపులు గొందఱెత్తియు
దరలిరి మెక్కుడఁగ శక్తి తగ్గిన నెతతోన్. ౧౫.

తే॥గీ॥ మాషమాత్రము నెక్కిడి మహిని బడియె
జాపయుతుఁడయి నిలుఁడు; శల్యుఁడంత
ముద్గమాత్రంబు నెక్కిడి ముప్పఁజెందె
మాగధుండీడ్చె సర్షపమాత్ర మంత. ౧౬.

కం॥ గురుతర శరాసనము భా
స్కరసూనుఁడు పూని సజ్యకర్మము లోమాం
తరమొనరిచి పడవైచెను
కరి మత్తిలి మావటీనిఁ గడద్రోయుగతిన్ ౧౭.

కం॥ ఈగతి విఫలమనోరథు
లై గాసిలి కౌరవాను లడల ద్విజాళిన్
నాగేంద్ర హస్తుఁడర్జునుఁ
డా గమిలోనుండి లేచె నయుతబలుండై ౧౮.

కం॥ ధరణీసుర వర్గము మది
హరుషము జెందుచును నుండ నర్జునుఁడుశరం
బరిబోసి వేయ లక్ష్యము
ధరఁబడె నభిమానమూడె ధరణీశులకున్. ౧౯.

తే॥గీ॥ ధరను విలుబూని పుట్టిన మరునిఁబోలు
నరునిపై దివ్య వృష్టియుఁగురియుచుండ
స్తోత్రపాత్రములౌ రాజపుత్రి నేత్ర
కమలములు వానియంగముఁగలయఁగప్పె. ౨౦.

కం॥ పిదపన్ దతరాంతంబున
ముదమున కల్హారమాల ముదితయిడఁగ నా
త్రిదశేంద్ర సుతుఁడు గైరిక
గదిసిన యంజననగంబుగతి భాసిల్లెన్ ౨౧.

కం॥ నరనాయకుల నికాయము
నిరసించుచు శౌర్యచాప నిరుపమ బలియై
కరిగమనను దోర్దాని మం
దిరమునకు న్వెడలె నరుఁడు ధీరుఁడుగానన్ ౨౨.

కం॥ నరపతులకు నవమతిగను
తరుణిని విప్రునకునిచ్చె ధరణీశుఁడటం
చురు రోష భాషలాడెడి
నరనాథుల కెదుటఁ జనియె నరుఁ డరుదారన్. ౨౩.

ఆ॥ వె॥ దంతధారలగుచు ధరణీసురులు లేచి
గర్వయుక్తులైన ఖలనికాయ
మదము మనుచుఁ బలుక నర్జునుఁ డాధరా
మరుల వలవటంచు మరలఁబనిచె. ౨౪.

కం॥ నరుఁడా రవిసుతుని వృకో
దరుఁడా దుర్యోధనుని శల్యుఁ డాఁకుచు నాజిం
చిరి యశము రాజులందఱు
సురలంబలెఁ దద్విధమ్ముఁ జూచుకతమునన్. ౨౫.

ఉ॥ భీముఁడు ద్వంద్వయుద్ధమున భీకరు శల్యునిఁ బట్టి యెత్తి వే
భూమిఁబడంగఁ ద్రోసి మఱి భూతదయాపరుఁ డార్తబంధుడున్
ప్రేమను జేసి మాతులుని వీడెనుచంపక కానవాఁడను
శ్రీమహితుండునై యశముఁ జెందె నిలాతలమందుఁ బెకుగన్. ౨౬.

ఆ॥ వె॥ విప్రుఁడనుచు మృదుల విశిఖము లేసిన
కర్ణు నర్జునుండు గాడనేసె
రవిజుఁడపుడు మరలె నవనీసురుని తేజ
మగునె గెలువ ననుచు నాజి వదలి. ౨౭.

కం॥ అటుకర్ణ శల్యు లోడుట
కుటిలాన్యధరాధిపతులు గుందుచు కనుచున్
బటుకోప విస్మయంబులు
నటులజ్జయుఁగూడి పురుల కరిగిరి వేగన్. ౨౮.

సీ॥ దివసావసానంబు దీపింపఁ బాండవు
లా ద్రౌపదినిగొని యరిగి కుంభ
కారుని యిలుసేరి ద్వారమందున నిల్చి
యంబను జేరి యమ్మా! మంచి

ఫలభిక్ష మిదిగో సంపాదించి తెచ్చితి
మన్న మాటలు లోన నున్న. తల్లి
విని ప్రౌఢరసఫల మనుభవించుడి మీర
లందఱంచని పల్కె యంతలోన
నిల్లు వెలివచ్చి నిలచిన యింతిఁ జూచి
ధర్మభీతిని లజ్జను దాల్చియుండ
ధర్మజుండది కనుఁగొని తల్లి! నీదు
పలుకు వృథయగునే యని పలికె నిటుల. ౨౯

కం॥ అమ్మా! మేమందఱ మీ
కొమ్మను గనినంత ననలకోరి చిలుకులన్
జిమ్మినకతమున నాయమ
యిమ్మగువను మేముగొనుట. యిది ధర్మంబా? ౩౦

కం॥ తనయుల్లుని శరకౌశల
మునుగని క్షత్రియుఁడటంచు ముదమంది నిజా
త్మునుగన ద్రుపదుఁడు వానిని
వినయముగాఁ బిలువఁబనిచె విహితవివేకున్. ౩౧

చం॥ పిలిచిన ధర్మజాదులును ప్రీతినివచ్చి సమంచితాసనం
బుల నుపవిష్టులైనతఱి భూపతి వారి కులాహ్వయంబులన్
దెలియఁగఁగోరె ధర్మజుఁడు తెల్పెను మృత్యుముఖంబునుండి వే
వెలివడినట్టి పాండవులు వేఱెవ రేమియుటంచుఁ బ్రేముడిన్ ౩౨

తే॥గీ॥ సర్వసత్కృత్యములు సేసి సంతసించి
పలికెఁ బృషదాత్మజుండిటు పాడిమెరయ
నెవని బాహుబలంబున కింతి లబ్ధ
మయ్యె నావీరు డాకన్య నందుఁగాత. ౩౩

కం॥ అనిపలుక ధర్మజుం డది
కని వినిచెను భ్రాతృపంచకంబునకా నూ
తనరత్నమయంబగు మా
నిని సతియయి యుండవలదె నిత్యోత్సుకమై. ౩౪.

కం॥ అనిపలుకు తఱిని మహిమల
ముని వ్యాసుఁడువచ్చి ద్రుపదు మ్రోలనిలిచి యో
జనవర! వరపంచకమా
వనితకుఁదగు సందియంబు వలదిఁక మదిలోన్. ౩౫.

చం॥ అనుచును కృష్ణరాఁబనిచి యామని పంచపతిత్వగాథఁదా
వినుప నుపక్రమించె నృపవీరునకున్ విను ధారణీశ! యీ
వనజదళాయతాక్షి వరవర్ణిని పుణ్యచరిత్ర మంతయున్
వినిచెద నీదు వీనులకు విందుగ సందియ మంద నేటికిన్. ౩౬.

తే॥గీ॥ కుష్ఠరోగిని శతవృద్ధుఁ గోపయుతుని
బతిని మౌద్గల్యు నీసాధ్వి భక్తిఁగొలిచి
పూర్వజన్మంబునందు నపూర్వమహిమ
నలరె నారాయణీయను నాహ్వయమున. ౩౭.

చం॥ తరుణిపతివ్రతాత్వమును దా నరయంగ విరూపధారియా
పరమతపోధనుండు చెలిబాధలెఱుంగుచు నింగితజ్ఞుఁడై
స్మరసమరూప పంచకము సంఘటిలన్ ధరియించి దారచే
నరుతరభోగసంపద లనూనముగాఁగనియుండెఁ బ్రీతిగన్ ౩౮.

తే॥గీ॥ ముని తపోవిఘ్నభయమున ముదితఁగాంచి
తుచ్ఛసుఖముల నేనిఁక నిచ్ఛయింప
నతిరో! యని యొక్కమంత్రంబు సదయుఁడగుచుఁ
దరుణికిని దెల్పి చనెఁగదా తపసిమిన్న. ౩౯.

సీ॥ ఇంద్రసేనయనంగ నింతి నామముదాల్చి
యుగ్రతపంబును నుగ్రుఁగూర్చి
చేయఁదొడంగెను చిత్తంబు శంకరా
యత్తమా రీతిని నధికభక్తి.
ఉత్తంసితార్ధ చంద్రోత్తమాంగ ప్రభా
క్రాంత కర్బుర కంఠకాంతి కలితుఁ
డీశ్వరుఁ డాయింతి యీప్సితంబొనఁగూర్ప
నేతెంచి చాలునో యింతి! తపము
నేవరంబును గోర నిచ్చెదనని తెల్ప
నతివ “పతిందేహి.” యనుచు నైదు

తే॥గీ॥ మారులనఁ బ్రీతుఁడై మారమారకుండు
అతికరుణఁబలెకా నవదాతవృత్త! యన్య
భవమునను నీకుఁ బ్రఖ్యాత పంచపతులు
గలుగుదురు గాత మని మఱిఁబలికె నిటుల. ౯౦

కం॥ వనితా! గాంగతటంబున
కును జన నందొకటి యువునిఁ గోమలరూపుకా
గనుదువు వానిని నిటఁదో
డ్కొనిరమ్మని పనుపఁజనియెఁ గోమలియటకున్. ౯౧

కం॥ గగనాపగావగాహము
మగువయొనర్చుచును వగలు మదిఁగలఁపఁగఁ జాడ
భోగలుచు బాష్పకణంబుల
జిగిబంగరు జలజముల సృజించుచు నుండెన్. ౯౨

మ॥ అమరేశుండు యదృచ్ఛ దారిఁ జనుచో నాయింతినింజూచి వే
గమ చేరంజని యన్వయాఖ్యలును శోకంబందగా హేతువుల్
గమలాక్షీ! యెఱిఁగింపవే? యనుచు వేడ్క న్వేఁడ నయ్యింతి యా
క్రమమెల్లన్ వలతేని సర్వము వినంగాఁ దెల్పెదన్ రమ్మనన్. ౮౩.

తే॥గీ॥ లోలహృదయుండు నగుచు నీలోలనేత్ర
వెంటఁ జనుతఱి నొకమచ్చెకంటిఁగూడి
కాంచనాద్రిని సుందరకాయుఁడొకఁడు
పాచికల నాడుచుండ సుపర్వవిభుఁడు. ౮౪.

చం॥ సుమనసనాథుఁడైన నను జూడక లేవక మ్రొక్క కెవ్వఁడీ
క్రమమున నన్నమానుషముగన్ గనుచుండు ఖలుండటంచుఁ గో
పమున వచింప నీశ్వరుఁడు పారఁగఁ గంఠముద్రిప్పి చూచె నా
సమయమునన్ సురేశ్వరుఁడు స్తంభము రీతిని స్తబ్ధతన్ గనెన్. ౮౫.

కం॥ సురనాథుని కరగతమగు
వర వజ్రము క్రిందఁ జాఱె వరయావనులా
సురనాథులు మఱినల్వురు
గిరిగుహ వెలివెడలి వచ్చి గిరిశుని యెదుటన్. ౮౬.

చం॥ నిలిచినఁ జూచి భీతిలుచు నిర్జరనాథుఁడు కేలు మోడ్చి యో
కలుషవినాశ! యీశ! హర! గర్వమతిన్ గనుగాన కే నిటుల్
సలిపితిఁ దప్పు దాసుఁడను సాగిల మ్రొక్కెద నీకుఁ గావవే
యలికవిలోచనా! క్షమకు నర్హుఁడ నేనని వేఁడసాగినన్. ౮౭.

తే॥గీ॥ శంకరుఁడు సాదరతఁ బల్కె శక్ర! నీవు
వీరు నలువురు నినుఁ బోలు వీరవరులు
వసుధ మనుజులుగా నుద్భవంబునంది
కొనుఁడి ద్రౌపదిగ నియ్యింతి ననుచుఁ జనియె. ౮౮.

కం॥ కన యను పవనూనేంద్రా
శ్వినులేవ్వురు వారు భువిని వీరయి జన్మిం
చినవారు భవత్సుత యా
వనితామణి యయ్యె సుకృతదశమునఁ గనుమా. ౪౯

కం॥ అని పలికి దివ్యలోచన
మును నృపతి కనుగ్రహించె ముని ద్రుపదుండున్
గనుగొనెఁ బాండుసుతేశుల
ఘనుఁను వారి పార్శ్వ గతయగు సతినిన్. ౫౦

తే॥గీ॥ విస్మయానంద మయుఁడయి విశ్వనేత
యాజ్ఞ యిదియని మదినెంచి యవనిపతియుఁ
బాండుపాండవులకుఁ గృష్ణఁబరిణయమ్ము
సేయ సమ్మతిఁ దెలిపెను శీఘ్రముగను. ౫౧

తే॥గీ॥ తనపురోహితుచే నర్ఘ్య ధాన్యవస్తు
వితతిఁ బొందింపఁ బడినట్టి వేదిఁజేరె
ధర్మజుఁడు మామ కేలూతఁదనరఁగొనుచు
మణిమయంబగు సోపానమార్గమునను. ౫౨

కం॥ తనమొదలి కాంతి తొడవుల
కును దొడవగుచున్న కృష్ణఁగులపాలిక ల
ల్లనఁ గొని చని కనకాసన
మునఁ జేర్చిరి వరునిపార్శ్వమున సంప్రీతిన్. ౫౩

తే॥గీ॥ భృంగ సంగతి రంజిల్లు చెంగలువల
సొక్కి హంసము చెలిఁగూడి చుట్టురీతి
ధౌమ్యకృతహుతభుగ్నాగ్ని ధర్మజుండు
ద్రౌపదినిఁ గూడి సలిపెఁ బ్రదక్షిణమ్ము. ౫౪

చం॥ పవనుని ప్రేరణంబున నపాంపతి వీచికలల్లఁ జారలన్
దవిలి ప్రవాళజాలమును దార్చిన రీతిని ధౌమ్యు నానతిన్
గువలయ పత్రనేత్ర సుమకోమలి పల్లవహస్త కృష్ణ సం
స్తవము నొనర్చి లాజలును దార్చెఁ గృశానువునందు భక్తితోన్. ౫౫.

మ॥ పరభూపాలనితంబినీతతి శిరోభాగంబునన్ గ్రాలు ప్ర
స్తరకాఠిన్య విశిష్టరత్నముల నాతన్వంగి మెట్టంగ నే
ర్పరిసన్ జేయఁగ మున్నె పూని యొకో యా పాదంబులన్ బట్టుచున్
నరనాథుం డుపలంబుపై నడపె నానందంబునన్ గృష్ణనున్. ౫౬.

తే॥గీ॥ ఘర్మజల శీకరార్ద్రము కమ్రపుష్క
రాభమగు కృష్ణకరమును నాగమోక్త
భంగి భీమార్జునాదులు పట్టి రెలమిఁ
గరిణిఁ గరినాథులంబలె గరమురుమఁగ. ౫౭.

కం॥ మంగళ నీరాజనము లొ
సంగంబడె ద్రుపదుఁడంత సంతసమున మా
తంగ తురంగ రథాంగము
లంగుగ ధనరాశి నిచ్చె నల్లురకెల్లన్. ౫౮.

కం॥ పరిణయ వార్తలు విని యా
కురురాజు విషణ్ణుఁడగుచు గురుబలయుతుఁడై
త్వరితగతి ద్రుపద పురమునుఁ
బరిఁగొనెఁ బాండవుల ప్రాణ భంగోత్సాహుఁడై॥ ౫౯.

కం॥ అలకర్ణ శకునులను దం
ష్ట్రల దుర్యోధన విమాను సంగతిగల యా
బలనాగ మర్జునాళుగ
కలితంబగు మత్త మహిమఁ గలగుండుపడెన్. ౬౦.

చం॥ ద్విరదముఖుండు సాయపడ ధీరుఁడు సరంధుఁడు క్రూరుఁడై గజా
సురుని వధించినట్లు రణశూరుని భీమునిఁ గూడి యర్జునుం
డరిబలమంటి కూల్పఁ గని యంగనృపాల పురోగముండునై
కురుపతి యా పురోచనునిఁ గూడఁగనాడుచుఁ బాపె ఖిన్నతన్. ౬౧

ఆ॥వె॥ పార్థులిటుల ద్రుపదు పట్టణంబున నుండ
వారిసరసఁ జేరె శౌరి కరుణ
వెలసి రపుడు వారు జ్వలనుని సన్నిధి
జ్వాలలటుల కాంతి సారులగుచు. ౬౨

ఆ॥వె॥ అంబికేయుడంత నాత్మ తనూజుని
దుర్విచారమెల్లఁ దొలఁగఁజేసి
పాండుసుతుల కర్థభాగ రాజ్య మొసంగ
దలఁచి పనిచె వారిఁ బిలువ విదురు. ౬౩

కం॥ విదురుని వెంబడి పార్థులు
ముదమున రాఁ గౌరవాది మూధులు చింతన్
బొదలుచు నుండఁ దదన్యులు
హృదయానందముగఁ గనిరి హెచ్చిన ప్రీతిన్. ౬౪

తే॥గీ॥ సచివవృద్ధులు శుభదివసమున రాజ్య
మునకుఁ బట్టంబుగట్టు సమ్మోదమెసఁగ
యమతనూజునిఁ బూర్ణకుంభమును మండ
పమునఁ జేర్చిరి జనులెల్లఁ బ్రస్తుతింప ౬౫

సీ॥ ఔదంబరోచితమగు భద్రపీఠము నను బాండవాగ్రణి నునిచి నపుడె
యంతటనిండె నాయభిషేకశంఖాభిరావంబు లటుల పౌరంధ్రి భద్ర
గీతనాదంబులు నాతఁడేఁ దపనీయ కుంభస్థమగు కుశాంకూరమూల
క్షమున మంత్రపవిత్రవిమల జలంబులు ధౌమ్యాదిభూసురుల్ ధరణినేత

తే॥గీ॥ పైన నభిషేక మొనరింపఁ బతిశిరంబు
నుండి జలధార దిగజాఱు చుండు విధము
చెలఁగె నుదయాద్రి పై విరాజిల్లు తామ్ర
పూర్ణహిమధాము కిరణము లొప్పెలురీతి, ౬౬.

కం॥ గురు రత్నాలంకృతుఁడయి
ధరణీశుఁడు రాజ్యపీఠతలమెక్కెఁగ సా
గరమేఖలోర్వి తద్వరు
వరవామభుజంబునెక్కి వర్ధిల్లెఁగదా? ౬౭.

తే॥గీ॥ కాంతలెల్లరు గర్పూరఖండములను
రత్నపాత్రల నునిచి రారాత్రికముల
వెలుఁగఁజేయఁగఁ దద్దీపకళికలొప్పె
ధర్మజాధిక దర్పసంతతి యనంగ, ౬౮.

కం॥ ప్రతికర్మ రమ్యమయిసుమ
వితతిని విలసిల్లు పురము వేడ్కఁగనుచు నా
క్షితిపతి రాజిలెఁ దారా
పతి సత్కృతి పథమునందు భాసిలుమాడ్కిన్, ౬౯.

చం॥ కరితతి కుంభహస్తములు కాంతల దివ్యకుచారుకాంతిచే
బరిభవమందఁ భీతి నవి వంగెను వానిని భామలెక్కి భూ
ధరుఁగను వేడ్క నప్పురము దారిని బోవు విలాసమొప్పె మే
దురఘనలక్ష్య శంపలని తోఁచు విధమ్మున నవ్యవైఖరిన్, ౭౦.

తే॥గీ॥ పతినిఁ జూచెడిరక్తిని నిష్పందపక్ష్మ
లోచనాన్విత సుందరీలోక మొప్పె
నలశరతాడల సరసున హంసఁగాంచు
ననిలహతిలేని నళినాళి ననుకరించి, ౭౧.

చం॥ ఒకతఱి శాంబికేయు హితమూని సఖుండగు శౌరిఁజేరి సే
వకులను దమ్ములన్ గలిసి వచ్చె యుధిష్ఠిరుఁ డాయురాదినా
యకులెట మున్నునిల్చిరి విహారముఁగోరుచు నట్టి సౌఖ్యదా
యకమగు ఖాండవంబను మహా గిరిరాజముఁగూర్చి ప్రీతిమై ౭౨.

కం॥ ఉనికికిఁదగు గృహముచ్చటఁ
గనక యుధిష్ఠిరుఁడు చింతఁగన, శౌరి మనం
బునఁదలఁచె నింద్రు నతఁడం
పెనుత్వష్టను వచ్చెనతఁడు ప్రియమున వనికిన్. ౭౩

ఉ॥ వచ్చిమురారికిన్ మిగుల వందనము ల్పచరించి పల్కెనో
సచ్చరితా! పురంబొకటి శక్రుని నామమునన్ సృజింప వా
క్రుచ్చెను వాసవుం డటని కోరిక మీఱ నపూర్వపట్టణం
బిచ్చట నీయుధిష్ఠిరు నభీష్టమురీతిని గట్టఁ బూనెదన్. ౭౪

కం॥ అనిపలికి శౌరియానతిఁ
గొని యింద్రప్రస్థమనుచుఁ గొనియాడెడి ప
త్తన మొకటి హేమ మణిమయ
ఘనమై యలరారుదానిఁ గల్పించె వెసన్. ౭౫

ఉ॥ సంతసమంది యొక్క యభిజాత దినంబు నజాతశత్రుఁడా
శాంతయశోవిశాలుఁడు మదావళమెక్కి సతూర్యనిస్వనా
క్రాంత విరాజమానమగు రాజపథంబునఁ జేరె భూసురా
నంత విధాగమోక్తుల శుభావహమైన నవీనగేహమున్. ౭౬

తే॥గీ॥ స్నిగ్ధ వర్ణాధికతయుఁ బ్రసిద్ధమైన
ప్రకృతియునుఁ జెల్వమును గల్గి భవ్యనూతే
నోపచారములన్ బురి ద్రౌపది బలె
నందమైయుండ నధిపుఁడానంద మొందె. ౭౭

కం॥ ఆలోకన కౌతుకమున
నాలోక విభుండు సౌధ మారోహింపన్
మేలెంచి త్వష్ట వినిచెను
నాలోకోత్తర పురీమహామహిమంబుల్. ౭౮.

కం॥ అరయఁగ నీ దోరర్గళ
పరిగుప్తం బగుచు వెలయు పట్టణమిదె యీ
సురపురము నిజపతాకా
కరమున నిరసించుచుండుఁ గంటే నృపతీ! ౭౯.

తే॥గీ॥ హరిమణుల తీరముల కాంతి సరసులందు
ననల కెల్లను వ్యాపించి నల్లకలువ
లంబలెనుఁ జేయ నచటి రోలంబ గణము
కుసుమ భేదము నెఱుఁగు మూర్ఛనుచువాని. ౮౦.

ఉ॥ లోలవిలోచనా విసుత లోచనభూషితమై పులోమజి
న్నీలమణీఖచితంబునయి నిర్మలమైన గవాక్ష జాలమో
భూలలనాభుజంగ! సరిపోల్చుఁగలిందజయందు నున్నలో
లాలితమైన మీలగుమి లాగునఁ గన్గొనుమా యరిందమా! ౮౧.

మ॥ కనుమా యిప్పురి సౌధనూతన పతాకాశాటికా మారుతం
బునకున్ విణ్ణపదార్ధ్యమాశ్వతతి యుబ్బుందకిఁ నానాధ్వముల్
గనుచున్ బో వివిధోరురత్నరుచి యోగంబంది యయ్యుగ్యముల్
గనె నానావిధ వర్ణయోగముల భూకాంతా! కనన్ జిత్రమా. ౮౨.

కం॥ సుందరవదనలు మేడల
యందాడుచుఁ జంద్రుఁగాంచి యాననసామ్యం
బందెను వీఁడనె వీపున
గుందగునటు మృగమదంబు గూర్తురు కనుమా. ౮౩.

చం॥ వెలుఁగుల ఱేనికిన్ వెఱచి వేగను డాఁగెఁ దమంబు గేహమం
చొగి మణిదీపముల్ కనలి యుజ్జ్వలదీప్తిని దానిఁ దోల నె
వ్వగ నది నిల్వఁ జోటెచట వాటిలఁ గానక జాలకాళిలోఁ
నగురుబెడంగు ధూమమను నాకృతి వెల్వడిపోవుఁ జూచితే ౮౪

కం॥ నెలఱా తిన్నెలవులు వెన్నెల
చలువన్ హిమఖండములను జాఱఁగవదలన్
జలధారా గృహముల బలె
వెలయుచు గేహములు తమిని వినుతికి నెక్కెన్. ౮౫

చం॥ అలుక వహించి కేళిగృహమందున భర్తలు డాఁగి నిల్వ గో
డలు మణిరాజితంబులగుటన్ ప్రతిబింబము లెచ్చి యెల్లెడన్
వెలయ, విలాసినుల్ వెదకి వేసరి భిత్తికలంటి నాథులన్
దెలిసిరి స్పర్శసౌఖ్యమునఁ దెచ్చిరి శయ్యకు వేడ్కమీఱఁగన్ ౮౬

కం॥ అనిలుఁడను కొంగ క్రీడా
వనమందున డాఁగి తమి గవాక్ష పథమునన్
జనుచును రతాంతకాంతల
తనువులఁగల స్వేదబిందుతారలఁ గొనియెన్ ౮౭

కం॥ కేతుదుకూలోపమజీ
మూతము హరిమణుల కాంతి ముసుఁగిడఁ గేకి
వ్రాతము తొలికార్మొబ్బని
యూతత నాట్యంబులాడె హర్మ్యాగ్రములన్ ౮౮

కం॥ సతతం బుదారశోభో
న్నతమగు పురిఁగాంచి ధర్మనందనుఁ డందెన్
మితిలేని ముదము తృప్తియు
క్షితిపతి సత్కృతులనంది చెందెను తృప్తిన్. ౮౯

తే॥గీ॥ పాండవేయుల యనుమతిఁ బడసి శౌరి
నిజపురంబునకుం జన నిరతకలహ
భోజనుండంత మహతీ విరాజుఁడగుచు
వచ్చి సత్కృతులందుచుఁ బలికె నిటుల. ౯౦.

చం॥ హితమొకటేను దెల్పెద సహీన మతిన్వినుఁడీరు ద్రౌపదీ
సతిచెలువంబు లక్ష్మికిని సాటియనన్ఁదగు నామెరూపు మీ
యతిశయ భ్రాతృవత్సలత నంతఁగలంపక యుండఁజూడుఁడే
క్షితి మగవారి పోరులకు చెల్వలు మూలములెందుఁ జూచినన్ ౯౧.

తే॥గీ॥ సురలచేత నవధ్యతా వరమునంది
సోదరులు మున్ను సుందోపసుందులనెడి
వారు సురవారవనితను గోరిపోరి
శమనుపురిఁ జేరి రన్యోన్య శస్త్రనిహతి. ౯౨.

సీ॥ అనుమాని పలుకులు విని పాండవేయులు
వావిరియొక్కొక వత్సరంబు
చెలియనొక్కఁడు చెందవలెనను సంకేత
మొనరించి యత్తఱి నొండొకండు
నేకతమునైన నేకశయ్యను నుండు
వారినిఁగాంచిన దూరదేశ
సంచార మొనరింపఁజన వలె నొకహాయ
నమ్మని సమయ నిర్ణయముఁజేసి.

తే॥గీ॥ అగ్నిసాక్షిగ మునిమ్రోల నందఱేక
కాలమునఁ బ్రతినఁజేసిరి కాంత కృష్ణ
యేకభావంబు నందఱియెడలఁ గాంచె
భృంగి యా యాఋతుజపుష్ప సంగతిబలె. ౯౩.

మ॥కో॥ గోధనంబును దస్కరావళి కొల్లగొట్టె నే? యకటా!
యీ ధరిత్రిని క్షత్రియాన్వయ మెల్ల నీరయి పోయెనే?
భూధవాహ్వయ సారమెల్లను, పూజ్యమై లయమొందెనే?
యీ ధరాసురు బాధ లేరును, నీఁగఁజేయఁగ నోపరే? ౯౪.

తరళ॥ అనుచు భూధవు ద్వారమందున నంగలార్చెడి విప్రునిన్
గనుచు నర్జునుఁడాడె బ్రాహ్మణ! కాంచుమా యిదె వచ్చె గో
ధనమటంచును శస్త్రగేహము దారిఁబోవుచు ధర్మజున్
వనితతోఁ గనె నేకశయ్యను, వాసిఁగాంచిన వారినిన్. ౯౫.

కోకిలకాకవృ॥ ప్రతినకు భంగ మయ్యెనని భావము బాధిలఁ బ్ర
స్తుత కరణీయ కర్మమును జూచి శరంబులఁ గొం
చతిశయభక్తి పోదరున కంజలిఁజేసి వెసన్.
క్షితిసురు గోధనంబునిడి కీర్తిధనంబుఁ గొనెన్. ౯౬.

సవీన. పురము జేరుచుఁ బ్రతిన నెరపన్ బూని యర్జునుఁడెల్ల సో
దరునిఁజేరుచు నడిగికొని యెన్ ధర్మసూక్ష్మ మెఱింగి భూ
వరుఁడు సమ్మతి నిడియెఁ దుదకున్ వ్యాకులాయత చిత్తుఁడై,
నరుఁడు తీర్థము లరయఁజనె నానందమంది యుదీచికిన్. ౯౭.

అంబురుహవృ. దేవతలమ్మునఁ బుట్టినమాత్రన, దేవతల్గని రవ్యయం
బీ వసుధాతలమందు జనింపఁగ, నీఁగి రెల్లరు పాపముల్
భావజవైరి జటాతల మందునఁ, బావనంబని నిల్చె నే
దేవి, భగీరథుపూర్ణ ఫలంబు సుధీ జనౌఘనిధానమై. ౯౮.

ఉత్సాహ. భూసురాళి సహితుఁడగుచు, భూరిమోద మందుచున్
వాసవాత్మజుండు దివ్య వాహిని స్మునుంగ నా
వాసుకీంద్రు సుత యులూచి వలఁచి వాసిఁగొని నిజా
వాసమునను జేర్చి వేఁడె వాసిఁగాంచు సుఖములన్ ౯౯.

మానిని. శ్రీకరు నన్వయశేఖరుఁ గోరెడి చేడియ మారనిపీడితయై
యాకరణి న్దను వేడఁగ నర్జునుఁ డాఘుజగేంద్రుని భోగమువి
జేకొను తల్పముఁ జేరుచు గూడెను చెల్వను శౌరి రమన్బలె, నా
కోకిలవాణి కొమారుని విక్రమ కోవిదుఁ గాంచె నిలావతునిన్ ౧౦౦

మాలిని. తనయునిఁ గనిలోనన్ దండ్రి సంతోషవార్ధిన్
మునిఁగియు నటనిల్వన్ బోలదంచు న్మనంబం
దునఁ దలఁచి యులూచిన్ జూచి యూరార్చి తీర
మ్మునకుఁ జనియె వేగన్ మోదమందన్ బ్రియాళుల్. ౧౦౧

కమలవిలసితవృ. వినిచె సకలమును విజయుఁడు వేడ్కన్
గనియెఁ దుహినగిరిఁ గల విభవంబున్
జనియె మఘవుదిస నగఁగ మహేంద్రం
బనఁ జను నగమున కతిశయ ప్రీతిన్. ౧౦౨

వనమంజరి॥ దినములుగొన్ని నరుండఁట నిల్చి ముదిన్ మునవంబునంది యా
వననిధి తీరమనోహర కైతకి వల్లరిగత పాంసు దు
ర్దినములఁ గానన మార్గమునం జని తీర్థరాజము సేతు వే
ఘునదిశ వాసినిఁ గాంచె నిరంతర కాంతి నద్దిశఁ బోవుచున్ ౧౦౩

కం॥ నవనాగలతల పెనకువ
చవిఁ గాంచెడి క్రముకభూజ జాలారణ్యం
బవలీల దాటి పాండ్యుని
యవనిన్ మణులూరు నగరు నర్జునుఁ డందెన్. ౧౦౪

కం॥ అంగజ సము నర్జునుఁ జి
త్రాంగదయను మలయకేతు తనయ వరింపన్
రంగుగఁ బరిణయమయ్యె న
భంగురగతి నామె భోగభాగ్యము నందెన్. ౧౦౫

కం॥ నవముక్తాభతటిన్యో
ద్భవశీకర సేచితంబు పవనంబని సం
స్తవమొనరిచి హరిచందన
భవనంబగు మలయగిరిని భామినిఁగలసెన్. ౧౦౬.

తే॥గీ॥ ఉభయభాగోర్మి కుంజరయూథమునకు
నర్గళంబని వర్ణింప నర్హమైన
సేతువును లవణవారిధి నీతిపరుఁడు
నర్జునుఁడు జూచి రఘురాము నభినుతించె. ౧౦౭.

తే॥గీ॥ మామఁగనవచ్చి క్రీడి యా మందిరమున
దార నాపన్న సత్త్వను దాఁటిగిల్లి
విరహిణింబలె దేహంబు వెల్లవాఱు
దాని మితభూషణనుఁ జూచి తనరె నపుడు. ౧౦౮.

చం॥ వనరుహనేత్ర యొకర్ శుభవాసరమందునఁ గాంచె బభ్రువా
హనుఁడనిఖ్యాతిఁ గాంచెడి మహాబలశాలిని శోభనాంగునిన్.
తనయునిఁ గీర్తికాముఁగని తల్లి విరాజిలెఁ, దామ్రపర్ణి శో
భనమణి కాంతిచే, మలయపర్వత మా వలిగాడ్పుచే బలెన్. ౧౦౯.

కం॥ మనముని నర్జునుసమ్మతిఁ
గొని పాండ్యుఁడు సుతునిఁగాఁగఁ గులపదమునకున్
ఘనునొనరిచి చిరకాలము
మనమేర్చెడి చింత నీఁగె మహితయశుండై. ౧౧౦.

ఆ॥ తీర్థరాజమనఁగ దీపించుగోకర్ణ
మర్జునుండు చూచి నట గిరీశు
భక్తిఁగొలిచి యాత్రప్రభాస తీర్థముజేరి
స్నానమాడి యచటఁదానునిలిచి. ౧౧౧.

కరిబృంహిత. వాసవజుఁడప్పుడాశ్రితుల నట వాటిలఁగ నిలుఁడంచుఁ దా
భాసురముగ సుభద్రఁగనుఁగొన భావజుఁడు పురిఁగొల్పఁగా
వేసరిలక యగాళిఁ జొఁగను వేడబమును దలంచి స
న్యాసియగుచు విరాళిఁగనుచు సదాకులతఁగనె నెత్తఱిన్ ౧౧౨.

కమలవిలసిత॥ తలఁచిన పనులను దగ సలుపంగా
నలవియె జనులకు హరివలదన్నన్
తలఁచెద నరహరి దయఁగలఁడేనిన్
నిలుచును నన్నఁగన నిజమిది ధాత్రిన్. ౧౧౩.

కం॥ మన మణుమాత్రము నిలువఁగఁ
జనదని నరుమనమునుండి చక్రి వెడలెనో
యనఁగను దలఁచినమాత్రం
బున నిలిచెను గరుణ నరుని బ్రోలహితుండై. ౧౧౪.

ఆ॥వె॥ నరుని మనముఁదెలిసి నారాయణుఁడు చిఱు
నగువునగుచు సేమమగునటంచు
రథము నెక్కి మనుచు రాత్రి రైవతగిరిఁ
జేర్చి నగరుదాను జేరవేగ. ౧౧౫.

కం॥ మురహరు ననుమతి రైవత
గిరిలో నుత్సవము సేయఁ గృతనిశ్చయులై
పురజనులు వోయి యచ్చట
నురుతరనర్తనలుసలుపుచుండిరి వేడ్కన్. ౧౧౬.

చం॥ హరి తనుఁగూర్చి ముచ్చటలు నాడుచునుండెడు వేళ నర్జునుం
డరయఁగ రామణీయక సుధాంబుధిఁ బుట్టిన లక్ష్మియో యనన్
బరగెడి కన్యకామణిని భద్రగుణాన్వితనున్ సుభద్రనున్
స్ఫురదరవిందలోచనను సుందరినిన్ గను విందుగన్ గనెన్ ౧౧౭

చం॥ చంచల చంచలాభ నవచారు శరీరనుఁజూచినంత రో
మాంచ నిరంతరాంగుఁడయి యర్జునుఁడొప్పెను శైలసానుమే
ఘాంచిత లేఖఁగాంచి కుసుమాళివహించిన నీపరాజి రూ
పించుచు పంచబాణశరభిన్న హృదంబుజుఁడౌచు నత్తఱిన్. ౧౧౮.

క॥ అనురాగ మాకృతినిఁగొని
తనువునుఁగప్పెనొ యనంగఁదన కాషాయం
బును గప్పికొనుచుఁ జెలిపై
గనులుంచిన నరుని శౌరి కని యిట్లనియెన్. ౧౧౯.

కం॥ అనిశము నే రూపంబును
గనులన్ మనమునను దనరుకానఁగ ధ్యానం
బొనరించుచుందు రా రూ
పును దనియఁగఁ గందురిందుఁ బొందుగ ననియెన్. ౧౨౦.

కం॥ హలితప్ప నన్యయాదవ
కులమెల్లన్ మోదమందఁగుల సతిగా నీ
చెలినిన్ క్షత్రియధర్మము
ననుగొనుట హితమ్మటంచు నరహరి పలికెన్. ౧౨౧.

కం॥ సదయత హరియటు పలుకుచు
యదువీరసుతాను యుక్తుఁడయి పురికేగన్
సుదతీ వియోగపీడిత
హృదయుండయి క్రీడి పీడె నితరతలంపుల్. ౧౨౨.

చ॥ ధరణిని దానవహ్వాబలదర్పము శాంతముఁజేయనోపు భీ
కరనవప్రావృడంబుద నికాయవిముక్తఘనాంబుధార లా
నరుని వియోగతాపము క్షణంబును శాంతము సేయనోప కా
శరధిమునింగె క్రీడను. వశంబె మనోభవ తాపమార్పఁగన్? ౧౨౩.

క॥ మదనాయుత మర్దితుఁడై
కదంబవాతమును గ్రమకందళతలముల్
మదరక్తమయూరోదిత
నదము లసహ్యముగఁజూచె నరుఁడురుపీడన్. ౧౨౪.

ఉ॥ చందురు మోమునుండి స్మితచంద్రిక లెల్లెడఁబర్వఁజేసి తె
ల్లందనముల్ లెలార్చుచెలి లక్షణమేమని తెల్పవచ్చు సం
క్రందనసూను చిత్తమునుగాల్చి వియోగమహాంధకారమున్
గొందినిఁ బాఱవైచె. భువిఁగోమల గాత్రులశక్తి యల్పమే? ౧౨౫.

తే॥గీ॥ స్వజనులందఱు నా మునిసార్వభౌముఁ
బూజసల్పెదు తలఁపు నా పూజ్యుఁడైన
హలి హృదంబుజమందున నిలిపి శౌరి
కృతకమునిఁదెచ్చి నిలిపె నాగృహమునందు. ౧౨౬.

సీ॥ అతిథిపూజలనంది యతనుతాపముఁజెంది
యాసుభద్రను బొందు నవసరంబు
నెమరుచూచుచుఁ గ్రీడి యలజడిఁ గుందుచు
నాయింతి పరిచర్యలందు తఱిని
"మాధవ మాధవా" మఱల "హరే హరే"
యనుచును సరివారియందు విజయ
లాభము నీకగు లలనామణీ! యని
యాశీర్వదించుచు నతివనిన్ను
గని మేనరుఁడు గాని మనమునఁ గోరఁడే
కలయిక యని నుతిసలుపుచుండ
నతివయు యతిచర్య నతివిస్మయతఁగని
జ్యాకిణ లాంఛన సారమైన
భుజగేంద్ర నిభ భూరిభుజయుగంబును జూచి
కృతపూర్వ శుభగుణాన్వితుఁడితండు

ఆ॥వె॥ సవ్యసాచి యనెడి శంకవదిన్నాని
నిజముఁ దెలియఁ గోరి నీరజాక్షి
పదములొత్తి మృదులపదముల నాయతిఁ
గూర్చి పలికె నిటుల గోప్యగతిని. ౧౨౭

శా॥ స్వామీ! తీర్థనిషేవణంబునకునై సర్వప్రపంచంబునున్
క్షేమంబారసి కాంచినారనుచు మున్వింటిన్నదా? యెవ్వాఁడేన్
నా మేనత్త కొమారుఁడర్జునుఁడు సన్మాన్యుండు మీదృష్టికిన్
దామిత్రుండయె నేః యెఱింగిన సమస్తంబున్నివ న్గోరెదన్. ౧౨౮

కం॥ ఏభువి యా దివిజేశ త
నూభవు సాన్నిధ్య మహిమ నూతనలక్ష్మీ
వైభవమునఁ దనరాకెడి
నాభువినామాక్షరముల నడిగెదఁ దెలియన్. ౧౨౯

ఉ॥ భామిని వాక్యసారమును భావము గ్రోలగ సంతసించి యో
సామజయాన! నీపలుకుసత్యము. సర్వముఁ గాంచి యిప్పుడీ
భూమిని నీసమీపమునఁ బొందుగ సంయమివేషమూని యా
కాముని బాణకిన్నెగడి కందుచు నుండెడి వాఁడె గాన వేః ౧౩౦

కం॥ అను కృత్రిమముని పలుకులు
విని మానిని నాసపైన వ్రేలిడి నిలువన్
గని నరుఁడా సతి సందియ
మును మాన్పఁ దలంచి పలికె ముదమున నిటులన్. ౧౩౧

కం॥ యువతీ నే నర్జునుఁడను
భవితవ్యంబెఱుంగుదీవు పలుకఁగవలెనా!
భువినెల్ల గెలిచి నేనొక
పువ్వువిలుకానికిని జిక్కి పోడిమి చెడితిన్. ౧౩౨

కం॥ వనితామణి యామాటలు
వినినంతనవచ్చి కలసె క్రీడయనెడి నా
తనసఖి యెచ్చటనుండియొ
చనె నాచెలిఁగూడి యపుడె చాన బిరానన్. ౧౩౩

కం॥ చెల్లెలకును గుశలంబును
దల్లికిఁ దండ్రికిని నొప్పఁదగినదియును నై
చెల్లందగు కార్యంబును
నల్లన హరిసలుపఁదలఁచె హలియెఱుఁగనటుల్. ౧౩౪

కం॥ గిరిశోత్సవ దర్శనమిష
పురజనులును హలియుబంధువులు తనుగూడన్
హరిచనియె నొక్కద్వీపాం
తరపర్వతమునకు నచటఁదడసె నొకింతన్. ౧౩౫

కం॥ నరుఁడింద్రుఁ దలఁచె శౌరిన్
దరుణీమణితలఁచె నపుడె తదుభయులును వ
చ్చిరి ద్వారక చేరఁగ నా
హరి పరిణయ వస్తువులను నమరిచె వేగన్. ౧౩౬

కం॥ శచివచ్చె వరునియానతి
శుచులౌ మునివరులు వచ్చి శుభలగ్నము గూ
రిచి రా రాత్రిని మేలన
బచరించిరి మంత్రములను భద్రాశయులై. ౧౩౭

గీ॥ అర్జునునకు భూషలమరేంద్రుఁ డమరిచె
శచి సుభద్రకుఁ గూర్చె సకలవిధము
లైన యాభరణమ్ము లన్నియు నంతట
మునివశిష్ఠుండగ్ని మ్రోలవారిఁ

గలిపెఁ దా నొకమేయి గాంధర్వ విధిఁబూని
యందఱు శుభమని యాడుచుండ
నప్సరోగణమెల్ల హారతులెత్తఁగ
నాశీర్వదించెను హరియు నంతఁ

తే॥గీ॥ దమతమ పురంబులను గూర్చి తరలిరెల్ల
వారు హరియునుఁ జేరె ద్వీపంబు వేగ
రక్తిమీఱ సుభద్ర సారథ్యమూని
నరుఁడు వేడుక నటిగె నా నగరునుండి. ౧౩౮

సీ॥ కన్యాపహారంబుఁ గావించి నిశిఁబురి
వెడలెడు వానిని నడరి దాఁకు
పురరక్షకులనెల్లఁ బరిమార్చి నరుఁడంత
హతశేషులందఱు హలికిఁదెలుప
రోషమంతయు నొక్క రూపమైనట్టులఁ
గాషాయితాక్షుఁడై కడలిబలెను
వెడలు సేననుగూడి కడకమై నరునిపైఁ
గడువేగమునఁ బోవు కార్యమెఱిఁగి

తే॥గీ॥ హరి నివారించెఁ గాదని హలిని, నంత
నరుఁడు చేరెను ధర్మజుపురిని వేడ్క
పౌరులెల్లరు సంతోష పరులు నగుచు
వారిఁ జూచిరి నేత్రోత్సవంబుగాను. ౧౩౯

కం॥ బలరాముఁడు హరియునుఁ జె
ల్లెలినిన్ గనవచ్చి యా నిలింపసుతునిచే
సలుపంబడు పూజలఁగొని
హలి మరలెను ధర్మసూను ననుమతిఁ బురికిన్. ౧౪౦

కం॥ సుభటాభినందనీయుని
నభిమన్యు సుభద్ర కాంచె నన్వయకరునిన్
శుభవిక్రమ సంపదచే
ప్రభవించిన విజయమటులఁ, బార్థునివలనన్. ౧౪౧.

ఉ॥ కాంచిరి ముజ్జగంబులకుఁ గాంతినొసంగెడు బంచపాండవుల్
పంచశిలీముఖుం డెపుడు పట్టెడు పంచశిలీముఖంబులో
యంచన నొప్పునట్టి విమలాంగులఁ బుత్రులఁ గృష్ణచేతఁ, బ్రా
పంచికమంది నైంద్రియికవర్గము వైషయికాళిఁ గాంచెనాన్ ౧౪౨.

తే॥గీ॥ సంధిముఖ కర్మషట్కంబు సంగ్రహించి
పరసుసాధనకర్మలఁ బండితులగు
వారటంచని బాలుర వాసవియును
వాసవుండును గాంచిరి వాసిగాను. ౧౪౩.

చం॥ ననవిలుకాని వైభవము నంతయుఁ బ్రాభవమొప్పఁ జేయుచున్
వనరెడి జీవరాశికిని వాసియొనర్చి కులప్రవర్గమం
దునఁ బ్రథమంబునై వెలసెనో యభిమన్యు భవంబుమాడ్కి యం
చనఁదగు నావసంతఋతు వాసమయంబునఁ దోఁచె ధారణిన్. ౧౪౪.

తే॥గీ॥ పరుషమగు నాతపంబునఁ బరితపించు
చుండు నిజరథవాజులఁ జూచి సూర్యుఁ
డశ్వముల తాపసాంతికై హిమాల
యంబునకుఁ బోయెనన నుత్తరాశఁ జేరె. ౧౪౫.

కం॥ అరుణుఁడను భిల్లుఁ డురుతర
కరభల్లములూని పొడువఁ గలఁగి చలువకున్
హరిణమ్ములు ధారామం
దిరములలోఁ డాఁగు గ్రీష్మ దినములు పొడమెన్. ౧౪౬.

మ॥ ధర గ్రీష్మర్తు దినాభివృద్ధిఁ గన నింద్రప్రస్థ మొప్పెన్ నిరం
తరధారాగృహ వారిసిక్తమగు రథ్యంబై సదానర్తనం
బరుదారన్గను వీజనాళికలదై హారావళీముక్తకం
ధరశోభాకర కామినీనికరమై దారేషణత్యక్తమై. ౧౪౭.

ఉ॥ చారుతరంబుగా సరసచందనపంకవిచర్చితంబులై
సారమృణాళహారములు సారెకుఁ బై పయిఁగప్ప శీతలా
ధారములైన పయ్యెదలదండ వసించె వియోగఖిన్నుఁడై
మారుఁడు దర్పహీనతను మాధవచిహ్నయె నా ధరిత్రిలోన్. ౧౪౮.

చ॥ సకియల మోముచందురుల జాఱెడి స్వేదలవంబు లెక్కుఁడై
మకరికలన్ జెడంగనుచు మానక బాధలు పెట్ట, వీనులన్
వికసిలు పాటలంబులను వెల్వడి బంభరజాల మా పత
త్రక నవవీజనంబులను రాజిల వీచుచు నార్చె స్వేదమున్ ౧౪౯.

మం॥ మృదుమార్ద్వీక రసాదరుల్ యువులు మేల్మేలంచు నత్యాశతో
మదిరాపానసువాసితాననల నమ్మ న్వద్దకుం బిల్చి యా
మదిరాక్షీజనతాధరస్థ రుచిరమ్యంబైన పానీయమున్
మదికిన్ మోదమెలర్పఁ గ్రోలిరి సుధామాధుర్యమం చత్తఱిన్ ౧౫౦.

తే॥గీ॥ దినవిరామంబు దాకను దీర్ఘికలను
మధురమజ్జనకేళిని మగలఁ గూడి
నిమ్ననాభులు నిలువఁగ నీరుద్రావి
జనెనో నాభులనన్ లోఁతు చనియె జలము. ౧౫౧.

కం॥ ఎండకు నరహరు లోపక
యండజయానలనుగూడి యరిగిరి వేగన్
దండను హిమగర్భజలం
బుండెడి యమునకును నుచిత పరివారముతోన్. ౧౫౨.

సీ॥ సఖులతోనచ్చట సుఖులుగా వారుండ
జాతవేదుఁడు ద్విజజాతివేష
మూనుచు స్వశిఖోపమానమై భాసిల్లు
వీక్షణములును, నవీనమగ్ధ
మాహుతులను గొని యుండెనా విమలత
నన నుపవీతములను ధరించి
నవహావిరామోదమవుచును దపనీయ
కమలావమానంబు గలుగఁజేయు
ముఖమొప్పఁగను ధూమముఖ వసనంబుతో
వచ్చె నచ్చటికిని వనిత లెల్ల
జడిమ నతని కడారి తేజము పిశంగ
దృష్టియునుఁజూచి మారము తెరలిరంత
నరహరులు భక్తినతనికి నతులొనర్చ
ద్విజుఁడు హర్షించి వారిదీవించి పలికె.

కం॥ క్షుధితుఁడను భోజ్య మిండని
వదనము దీనతనుదోఁప వచియించిన యా
ముదసలికి నన్నమిడ నా
యదుపతియుఁ గ్రీడి యొప్పి రంత ద్విజుండున్ ౧౪౩.

సీ॥ మహనీయులార నే దహనుఁడ ద్విజవేష
మూనివచ్చినవాఁడ నుదరమునకు
మీరిచ్చు నశనంబు మితిమీఱ భుజియించి
యందెదఁ దృప్తిని ననుచుఁ బలికి
ఖాండవ మురుతరుషండ భీకరసత్త్వ
మండితంబగుచు నీదండనుండు
నిరపాయమని నిశాచరసర్పగణమందు
నివసించుఁ దక్షకనిలయ మచట

తే॥గీ॥ నున్న కారణమునఁ బురహూతు చేత
రక్షితంబయి వెలయు నరణ్యమద్ది
దానిభక్షింపఁబోయిన తఱి ఓడొంజుఁ
డతులఘున మిష నన్నుఁ దా నావరించు. ౧౫౪.

కం॥ కావున మీ సాయము నా
కావహిలన్నేను శతసహస్రాక్షులనుఁ
బోవం దోలుచు నాపనిఁ
గావించెద ననుచు నగ్ని కడక న్బలికెన్. ౧౫౫.

చం॥ యదుపతిబోధచే దహనుఁడక్షయ బాణనిషంగ మాజిస
మ్మదమునునిచ్చి గాండివ మమోఘశతాంగము శ్వేతవాహముల్
త్రిదశవరేణ్యసూనునకు దివ్యములివ్వి యటంచు నివ్వఁగా
మదినిఁ బ్రమోద మంది కొనె మానితసత్త్వుఁడు వాని నత్తఱిన్. ౧౫౬.

ఉ॥ పాండవపాణిసంఘటితబాణతటిత్సముదాయ భీష్మమై
గాండివ మేఘసంజనిత గర్జనమెల్లెడ పిచ్చలించుచున్
ఖాండవ మాక్రమింప నది కాంచి మహాప్రళయాంతకారిగా
నుండెడి గండమంచు భయమొందెను సత్త్వములెల్ల నచ్చటన్ ౧౫౭.

తే॥గీ॥ అట్టి సాహాయ్యతను గని యాశ్రయాశుఁ
డధిక భీకరమైన నిజాకృతిఁగొని
కాననంబెల్ల వ్యాపించి కాల్చఁదొడఁగె
ఫలము సుసహాయమూలమై వెలయుఁగాదె. ౧౫౮.

తే॥గీ॥ లలిత కలవింకజాలసీలంబు నగుచు
రహి కపోతకయూథ ధూమ్రంబు నగుచు
పక్షినివహంబు ధూమంబు భంగి నెగిరె
ననలుఁ డడవినిఁ గాల్చెడు నవసరమున. ౧౫౯.

కం॥ అనలుని దాడికి వెఱచుట
చినకాననలక్ష్మి చెన్నుచెడి యూర్ధ్వగతిన్
జనుతఱిని గ్రిరి చెదరుచు
గనఁబడునన ధూమమొప్పె ఘనమార్గమునన్. ౧౬౦.

చ॥ పటుతరనూనిరుంజములఁ బాయక సూర్యనిరశ్మి సోఁకకా
యటవిని నున్న యున్నత గజాళివరాహసమూహముల్ తమః
పటలము లాగు వెల్వడెను బావకుఁడుజ్వలుఁడై యరణ్య మ
క్కటికమునూని యుగ్రముగఁగాల్చెడి కాలమునం దుదగ్రమై. ౧౬౧.

తే॥గీ॥ విపిన విటపాగ్రములనెక్కి విపులపవన
చలిత కీలాకలాపముల్ వెలయఁజేసి
ఫణిశతంబు గ్రసించుచుఁ బర్వతస్థ
శిఖరముల రాజిలెనుగదా శిఖివిభవము. ౧౬౩.

చం॥ చమరకులంబు వ్యాకులతఁ జయ్యనఁబాఱుచు వెన్క వాలభా
రముగన మానసంబున దురంతవిచారకృశాను వేర్పఁగా
శ్రమపడుచుండె నట్టితఱి జ్వాలలు దేహమునంటిరాఁగ ద
గ్ధమునగు చర్మము న్వడిగఁ గంఠముఁద్రిప్పుచు నాకె నెవ్వగన్. ౧౬౪.

మ॥ ప్రకటస్ఫోటరవాట్టహాసముల ఘోరంబైన జ్వాళావళుల్
సకలాకాశతలంబుఁ జుట్టికొనిగా సంతోషమున్ జెంది పా
వకుఁడీర్ష్యన్ శతమన్యుపట్టణము నేర్పంగన్ విజృంభించి వ్యా
పకుఁడయ్యెన్ గడునిక్కి భూరితరగర్వ స్ఫూర్తిచేఁ జొక్కుచున్ ౧౬౫

సీ॥ బలరిపు ననుజాత్మజులచే నలాతముల్
రీతిని గిరగిరఁద్రిప్పఁ బడుచు
వేగమ పాఱెడి విపినసత్త్వములందుఁ
గనిమె నామిష మాశుగంబులెందు.

శరశరతతి నర్ధశిరవిహీనోరగ
ఫణగతమణిగణ ప్రభలు వెలసె
విస్ఫులింగములటు వినువీధి నంతట
దహను బాఱికిఁదప్పి తరలఁ జూచు

యాతుధానులు హరిచక్రహతులు నగుచు
నర్జునాశుగతతికి నాహార మగుచు
ధరణిఁ బడ వారినెల్లర దగ్ధులుగను
జేసె వైశ్వానరుండతి శీఘ్రముగను. ౧౬౬

ఉ॥ తక్షకరక్షణమ్మను హితమ్ము మదిన్ బెరరేప నాసహ
స్రాక్షుఁడు రోషమాకృతిని నందినరీతిని నత్యుదగ్రరూ
క్షేక్షణుఁడై ఘనమ్ముల ననేకములన్ గుమిఁగూర్చి సేన క
ద్యక్షుఁడు తానయై నడచె నభ్ర పథంబున వేడ్క మీఱఁగన్ ౧౬౭

తే॥గీ॥ కనఁదటిన్మయతర్జనీకాంతి వెలయ
జగములెల్లను గలఁచు గర్జనలు మీఱ
దావదహనుని మాడ్కినిఁ దర్జనముల
నాకసముఁజేరె నా బలాహకుఁడు వడిని. ౧౬౮

తే॥ అనలమునఁబుట్టు మిడుగురు లంతరాళ
మునను ధూమముతోఁగూడి ముసరికొనఁగ
స్తనితముల మించుదీగెల వనదరూప
నిశ్చయజ్ఞాన మలవడె నిర్జరులకు. ౧౬౯

కం॥ అనలునిపైఁ గనఁబడు నా
వనధారల దైర్ఘ్య మమరవారణ హస్తం
బును మించి భువనమంటప
మున స్ఫటికస్తంభమనెడి బుద్ధినిఁగలిపెన్. ౧౭౦

ఆ॥వె॥ జలపధారవలన జ్వాలనుఁడుచిక్కి న
రోషపావకమున రోఁజుచుండు
నరుఁడు బాణకోటి నురుదృఢముగ వియ
న్మార్గ మెల్లఁగప్పి మహితుఁడయ్యె. ౧౬౧.

సీ॥ శుచికి వితానత శోభిల్లు శరకూట
తల జలదాసారజలము వెగిరి
దిగఁబడ జాఱుచుఁబొగచూరి యాఁలయ
చిత్రభిత్తికలయి చెలువు మీఱె

నత్తఱిఁ దక్షుకు మత్తకాసిని తన
తనయునితోఁగూడి దహను దాడి
తప్పించికొని పోవుదారిని నరశర
మున గతశిరయయి వనరుచుండఁ

తే॥గీ॥ పాకశాసనుఁ డుల్బణవర్షధార
నిజసుతు మనంబుఁగలఁచి యానెయ్యుతనయు
నశ్వసేనుని మాతృపృచ్ఛాగ్రయుతుని
గాచి కీర్తిధనంబును గాంచె నపుడు. ౧౬౨.

తే॥గీ॥ శీర్షమాత్రము శేషించి ఛిన్నదేహుఁ
డశ్వసేనుఁడు శరణని యర్యమాత్మ
జుని సరసఁజేరె. సురపతి వనవినాశ
మునకు సుహృదుని వనితచావునకుఁగనలి ౧౬౩

కం॥ కుపితుఁడయి కులశముంగొని
సువర్వపతి యనికివెడలఁ జూచి వెసణ ఓ
కృతులతనిఁ గలయ యాదవ
పతినిణ ఫల్గునుని దాఁకెఁ ప్రతికృతిరతుఁడై. ౧౬౪.